
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

16-7-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 166, పేజీలు : 10+4 వెల : 8.00


దేశంలోని 50 శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

ఆస్ట్రేలియాలో భారతీయ విద్యార్థిపై దాడి

5లో



శనివారం పోలవరం ప్రాజెక్టువద్ద భారీగా చేరిన గోదావరి వరద

## పోలవరం వద్ద పెరిగిన గోదారి వరద

**పోలవరం 15 ప్రభాతవార్త:** ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి నది క్రమేపి పెరుగుతూ ఆప్రోచ్ చానెల్ గుండా పోలవరం ప్రాజెక్టు స్పిల్ వే వద్ద 27.850 మీటర్లు చేరుకుంది. ఈ సీజన్ లో గోదావరి వరద పెరగడం దృష్య ఇరిగేషన్ అధికారులు ఇప్పటికే ప్రాజెక్టువద్ద రక్షణ చర్యలు చేపట్టారు. గోదావరి వరద పెరిగినప్పిటికి ఎగువ, దిగువ కాపర్ డ్యాం పూర్తి చేయడం వల్ల ప్రాజెక్టు పనులకు ఎటువంటి ఇబ్బందులు ఉండవని ఇరిగేషన్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ప్రాజెక్టులో స్పిల్ వే 48 గేట్లు ద్వారా 1లక్షా 50 క్యూసెక్కుల వరదనీరు గిగువకు విడుదల చేయడం జరుగుతుందన్నారు. స్పిల్‌వే దిగువన శనివారం సాయంత్రానికి గోదావరి నీటి మట్టం 17.91 చేరుకుందన్నారు. గోదావరి వరద పెద్ద ఎత్తున వరద వచ్చినప్పటికి రాక్ ఫిల్డ్ డ్యాం, బండ్ 2 వద్దజరిగే పనులకు ఆటంకాలు ఉండవని అధికారులు చెబుతున్నారు.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

- ఈ కార్యక్రమంపై ప్రజలలో మరింత అవగాహన పెంచాలి
- రాష్ట్ర వ్యాప్తంగా 1.02 కోట్ల గృహాల సర్వే పూర్తి
- గ్రామ, వార్డు శిబిరాల్లో పారదర్శకత ఉండాలి: సిఎం జగన్



**విజయవాడ, జులై15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అనుకున్న లక్ష్యాలకు తగినట్లు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందని సిఎం జగన్ వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలన్నారు. వ్యక్తిగత ప్రజా వినతులను సైతం సంతృప్త స్థాయిలో పరిష్కరించడమే లక్ష్యంగా అన్ని గ్రామ/వార్డు సచివాలయాల వద్ద మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణ ఖర్చుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.25కోట్లు విడుదల చేసిందన్నారు. జగనన్న చెబుదాం కార్యక్రమానికి అనుసరణగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజల దగ్గరగా తీసుకుని వెళ్లడంలో క్షేత్రస్థాయి నుంచి అధికారులు సిబ్బంది చూపిస్తున్న శ్రద్ధకు, కృషికి అభినందనలు అన్నారు. జగనన్న సురక్షపై అధికారులకు కీలకాదేశాలు జారీ చేసిన సిఎం జగన్ ఇప్పటి వరకు ఈ సర్వేలో రాష్ట్ర వ్యాప్తంగా 1,02,13,622 గృహాలు పూర్తి కావడం హార్షణీయంశంగా పేర్కొన్నారు.
సర్వే ద్వారా తెలుసుకున్న సమాచారాన్ని అనుసరించి సచివాలయాల దగ్గర నిర్వహించిన ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తోందన్నారు. ఈ శిబిరాలు ధ్రువపత్రాలను పంపిణీ చేయడానికి, పౌరుల సమస్యలను సమర్ధవంతంగా పరిష్కరించడానికి ఒక వేదిక పనిచేస్తున్నాయన్నారు. 41,83,436 మంది ప్రజలు ఈ కార్యక్రమం వలన ప్రయోజనం పొందారన్నారు. సర్వేను అనుసరించి ప్రజలకు పలు అంశాలను సంబంధించి దృవీకరణ పత్రాలు అందించామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 15,000 శిబిరాలను నిర్వహించాలనే లక్ష్యంలో భాగంగా ఇప్పటికే 8,577 క్యాంపులను విజయవంతంగా నిర్వహించడంతో ప్రభుత్వం గణనీయమైన ప్రగతిని సాధిస్తోందన్నారు. పథకాలకు, ధ్రువీకరణ పత్రాలు సంబంధించిన ఏవైనా సమస్యలను వెనువెంటనే పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో సీఎం జగన్ అధికారుల నివేదికలను అనుసరించి తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వివిధ రకాల వ్యక్తిగత ధ్రువీకరణ పత్రాలు వినతులను కూడా సేకరిస్తారు. క్యాంపుల నిర్వహణ సమయంలో వినతుల స్వీకరణ, పరిష్కారంకోసం రిజిస్ట్రేషన్, వెరిఫికేషన్, సర్వీసు రిక్వెస్ట్ డెస్క్‌లను వేర్వేరుగా ఏర్పాటు చేయాలని ఉత్తర్వుల్లో జారీ చేసామన్నారు. ఆ దిశలోనే ఆయా డెస్క్‌ల్లో మండల స్థాయి అధికారులు, సచివాలయాల సిబ్బంది నిర్వహించాలని బాధ్యతలను కుడా పొందుపరిచినట్లు తెలిపారు. జగనన్న సురక్ష శిబిరాల్లో సర్వీసు చార్జీలు లేకుండా ఇంటిగ్రేటేడ్ సర్టిఫికెట్లు (కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు), ఆదాయ ధ్రువీకరణ పత్రం, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఆన్‌లైన్‌లో భూవివరాలు నమోదులో మార్పులు, చేర్పుల్లో భాగంగా మ్యుటేషన్ ఫర్ ట్రాన్సాక్షన్ (భూకొనుగోలు అనం తరం ఆన్‌లైన్‌లో నమోదు), ≫2



గుజరాత్ హైకోర్టు తీర్పుపై

## 'సుప్రీం'కు రాహుల్

**న్యూఢిల్లీ, జులై 15:** క్రిమినల్‌పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష పడిన ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ గుజరాత్ హైకోర్టు ఉత్తర్వులపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు పడిన జైలుశిక్ష తీర్పుపై స్టే ఉత్తర్వులు జారీచేసేందుకు గుజరాత్ హైకోర్టు తిరస్కరించడంతో రాహుల్ ఇపుడు సుప్రీం తలుపులు తట్టారు. అలాగే ఈ పిటిషన్‌ను సత్వరమే విచారణచేయాలని రాహుల్ తరపు న్యాయవాదులు అభ్యర్థించారు. 2019 ఎన్నికల సందర్భంగా మోడీ ఇంటిపేరుపై చేసిన వ్యాఖ్యలపై గుజరాత్ ఎమ్మెల్యే దాఖలుచేసిన క్రిమినల్ పరువునష్టం కేసులో రాహుల్‌గాంధీకి దిగువ కోర్టు రెండేళ్ల జైలుశిక్ష విధిస్తూ 30 రోజులు బెయిల్ మంజూరుచేసింది. జిల్లాకోర్టు ఆపై హైకోర్టులను ఆశ్రయించిన రాహుల్‌కు స్టే ఉత్తర్వులు మంజూరు కాకపోవ ≫2

# ప్రకృతిని కాపాడుకుందాం..



శనివారం న్యూయార్క్‌లో జరిగిన ఐక్యరాజ్యసమితి సదస్సులో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి

- పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం
- ఐక్య రాజ్యసమితి వేదికగా ప్రపంచ దేశాలకు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పిలుపు
- 'మిషన్ లైఫ్' వంటి కార్యక్రమాలతో ప్రభుత్వం ముందుకు

**హైదరాబాద్, జులై 15 ప్రభాతవార్త:** ప్రకృతిని కాపాడుకుంటూ పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ పరస్పర సమన్వయంతో ముందకెళ్లినప్పుడు, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను నిర్దేశించుకున్న సమయానికే చేరుకోవచ్చునని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఇందుకోసం ప్రపంచదేశాలన్ని ఏకతాటిపైకి వచ్చి పనిచేద్దామని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పర్యాటక రంగంలో ఆర్థిక ప్రగతి, సామాజిక, పర్యావరణ సుస్థిరత అంశంపై న్యూయార్స్‌లోకి ఐక్యరాజ్య సమితి ప్రపంచ పర్యాటక సంస్థ ఆధ్వర్యంలో ఐక్యరాజ్యసమితి హైలెవల్ పొలిటికల్ ఫోరం వేదికగా జరిగిన సదస్సులో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ప్రసంగించారు. ఈ సమావేశంలో భారతదేశం తరుపున పాల్గొనడం గర్వంగా ఉందని, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకునే క్రమంలో గత దశాబ్ద కాలంగా ఆర్థిక, సామాజిక, పర్యావరణ స్థిరత్వమే ప్రధాన ఎజెండాగా చేపట్టిన పాలసీలు, ప్రాధాన్యతలను భారతదేశం సాధిస్తున్న ప్రగతిని వివరించారు. గత పదేళ్లుగా పర్యావరణ సుస్థిరత కోసం మోడి సర్కారు చేస్తున్న కృషి కారణంగా నేడు టూరిజం వర్కింగ్‌గ్రూప్ సమావేశాలకు ఏజెండానిర్దేశించడంతోపాటు ముందుండి విజయవంతంగా నడిపామన్నారు.

జి-20 ప్రెసిడెన్సీ ద్వారా పర్యాటక వర్కింగ్ గ్రూపు సమావేశాల నిర్వహణతో పాటు గోవాలో గత నెలలో జరిగిన జి 20 సభ్యదేశాలు, ఆతిథ్య దేశాల పర్యాటక మంత్రుల సమావేశంలో ఏకగ్రీవంగా గోవా రోడ్ మ్యాప్‌కు ఆమోదం తెలిపిన విషయాన్ని కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. ఈ గోవా రోడ్ మ్యాప్‌లో గ్రీన్ టూరిజం, డిజిటలైజేషన్, స్కిల్స్, టూరిజం ఎంఎస్ఎఈ, డిస్టినేషన్ మేనేజ్ మెంట్ అనే ఐదు కీలకమైన అంశాలపై ఏకగ్రీవంగా ఆమోదించిన విషయాన్ని కేంద్ర మంత్రి గుర్తుచేశారు.
గోవారోడ్ మ్యాప్ ద్వారా ప్రత్యక్షంగా, సానుకూలంగా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా అడుగుల పడ్డాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆలోచనల మేరకు ఘనమైన భారతదేశ చరిత్ర, సంస్కృతి, వారసత్వ కేంద్రంగా పర్యాటకాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు ప్రపంచస్థాయి మౌలికవసతుల కల్పనతో ముందకెళ్తున్నట్లు కిషన్‌రెడ్డి తెలిపారు. పర్యాటకాన్ని ప్రోత్సాహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు వివిధ వేశాలతో కలిసి థీమ్ బేస్ట్, బుద్దిస్ట్ సర్క్యూట్, రామయణసర్క్యూట్, హిమాలయన్ సర్క్యూట్, హెరిటేజ్ సర్క్యూట్ మొదలైన వాటిని అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు. భారత ప్రభుత్వం రూపొందించిన నూతన జాతీయ పర్యాటక విధానం ముసాయిదాలో ఇలాంటి వాటికి సరైన ప్రాధాన్యత కల్పించామన్నారు. ఈ విధానం అమల్లోకి వచ్చిన తరువాత భారత్‌తో పాటు ప్రపంచ పర్యాటకానికి ఎంతో సానుకూల ఫలితాలను అందిస్తుందన్నారు. పర్యాటక రంగ సుస్థిరత, సమగ్రత ≫2



శనివారం అబుదాబిలో ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్‌తో ప్రధాని మోడీ భేటీ

## ఎమిరేట్స్‌తో భారత్ కీలక ఒప్పందాలు

- మైత్రీబంధం మరింత పటిష్టం
- ఢిల్లీ జి-20 సదస్సుకు యుఎఇ అధ్యక్షునికి ప్రధాని మోడీ ఆహ్వానం

**అబూదాబి, జులై 15:** ఫ్రాన్స్‌లో రెండురోజుల పర్యటన అనంతరం ప్రధాని నరేంద్రమోడీ గల్ఫ్‌దేశం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌కు చేరుకున్నారు. అబూదాబి విమానాశ్రయంలో ప్రధాని మోడీని ఎమిరేట్స్ అధ్యక్షుడు షేక్‌మహ్మద్ బిన్ జాయేద్ అల్ నహ్యాన్ ప్రధాని మోడీకి స్వాగతం పలికి తోడ్కొనివెళ్లారు. అనంతరం ఇరువురు అధిప ≫2



ఢిల్లీలోని ఎర్రకోటవద్ద ఇంకా వరద నీరు ప్రవహిస్తున్న దృశ్యం

## ఇంకా వరద ముంపులోనే ఢిల్లీ

యమునకు తగ్గిన ఉధృతి

**న్యూఢిల్లీ, జులై15:** దేశ రాజధాని నగరం ఢిల్లీ కాస్త ఊపిరిపీల్చుకుంటోంది. ప్రమాదకరస్థాయి దాటి ప్రవహిస్తోన్న యమునా నది నీటి మట్టం క్రమంగా తగ్గుముఖం పడుతుండటమే అందుకు కారణం. అయితే నగరవాసులుమాత్రం పూర్తిగా జలదిగ్బంధం నుంచి బయటపడలేదు. ఐటిఒ శాంతివాన్ ఏరియా, ఇన్‌కంటాక్స్ ఆఫీస్ సమీపంలో ఇంకా పలు కీలక ప్రాంతాల్లో మోకాళ్ల లోతు వరకు నీళ్లు నిలిచే ఉన్నాయి. శనివారం యమునా నది నీటి మట్టం 207 మీటర్ల సమీపంలో ఉంది. ఇప్పటికీ ప్రమాదస్థాయి కంటే రెండు మీటర్ల ఎగువే ఉన్నప్పటికీ, నీటి ప్రవాహం తగ్గుముఖం పట్టడం కాస్త ఊరటనిస్తోంది. అయితే ఇంకా వరద నుంచి బయటపడని ఢిల్లీ నగరానికి శనివారం వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ ≫2



శనివారం గంజాయి లభ్యతపై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తున్న లోకేష్

## గంజాయి ఏరివేతలో ప్రభుత్వం విఫలం

గట్టి చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరిన లోకేష్

**విజయవాడ, జులై15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో విచ్చలవిడిగా గంజాయి లభ్యతపై మాజీ మంత్రి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు చేసారు. ఈ అంశంపై ప్రభుత్వం తగిన రీతిలో స్పందించడం లేదని అభియోగించారు. ఆ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఫిర్యాదు పత్రం అందజేసారు. ఈ ఫిర్యాదు పత్రంతో పాటు పోలీసు వ్యవస్థ ఈవిషయంలో అలసత్వంతో వ్యవహరిస్తోందన్నారు. డ్రగ్స్ సరఫరాలో ఎపి అగ్రస్థానంలో ఉందని చెబుతున్న డీఆర్ఐ నివేదికను ఆధారాలుగా అందజేసారు. దేశంలో ఎక్కడ గంజాయి దొరికినా వాటి మూలాలు ఎపికి ముడిపడి ఉంటున్నాయని వివరించారు.
హవాలా లావదేవిలే రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ప్రతికూల ప్రభావం చూపుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నారా లోకేష్ కోరారు. గవర్నర్ లోకేష్ మాట్లాడుతూ వైఎస్సార్సీ నేతలు రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరా జరుగుతోందని ఆరోపించారు. డ్రగ్స్ ఉత్పత్తి, స్మగ్లింగ్‌లలో పట్టుబడిన వారిలో కాంగ్రెస్ ≫2

## పంట పొలంలో గ్యాస్ మంటలు

**అమలాపురం, జూలై 15, (ప్రభాతవార్త) :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో శనివారం కలకలం రేగింది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక సిబ్బంది ఎగిసి పడుతున్న మంటలను ఆర్పేందుకు కృషి చేశారు. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం.. రాజోలు మండలం శివకోటిలోని ఓ రైతు ఆక్వా చెరువు కోసం తన పొలంలో బోరుబావిని తవ్వించారు. దాదాపు 350 మీటర్లున్న ఆ బోరుబావి లోంచి శనివారం ఉదయం నుంచి మంటలు, గ్యాస్ ఎగిసిపడటం ప్రారంభం అయ్యాయి. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఓఎన్జీసీ, అగ్నిమాపక, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. రైతు పొలం నుంచే ఓఎన్జీసీ పైపులైన్ వెళ్తుండటంతో బోరుబావి తవ్వే క్రమంలో గ్యాస్ పైప్‌లైన్ లీకైందని స్థానికులు ఆందోళన చెందారు. అందువల్లే ఈ మంటలు ఎగిసి పడుతున్నాయని వాదన వ్యక్తం చేశారు.
ఇదిలా ఉంటే 20 సంవత్సరాల క్రితం గ్యాస్ నిక్షేపాలు వెలికితీసే క్రమంలో సిస్మిక్ సర్వేల్లో భాగంగా ఇదే ప్రాంతంలో బోరు వేశారని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం అదే ప్రదేశంలో మరింత లోతుకు బోర్ వేయటంతో గ్యాస్ బయటకు వచ్చి, మంటలు వస్తున్నాయని వారు వెల్లడించారు. భూపొరల నుంచే గ్యాస్ మంటలు వ్యాపించినట్లు వారు అంచనా వేశారు. ఈ పరిస్థితుల్లో మధ్యాహ్నానికి మంటలు అదుపులోకి వచ్చాయి. అధికారులు, స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. అయితే ఈ మంటలు పంటకు దగ్గరగా వెళ్తున్న పైప్‌లైన్ నుంచి వెలువడుతున్నాయా? లేక భూమి పొరల నుంచే వస్తున్నాయా! అన్న విషయం అంతు చిక్కడం లేదని వారు వెల్లడించారు. పైప్‌లైన్ నుంచి వచ్చే మంటలు అయితే అదుపు చేయగలమని.. భూమి పొరల్లోని నిక్షేపాల నుంచి గ్యాస్ లీకైతే మాత్రం మంటలు ఆర్పివేయటం కష్టమవుతుందని అధికారులు తేల్చి చెప్పారు. ఈ మంటలను అదుపు చేసేందుకు ప్రత్యేక నిపుణులు నరసాపురం నుంచి రానున్నట్లు సమాచారం. సంఘటన స్థలంకు చేరుకున్న రాజోలు తహసీల్దార్ బి.మురళీ ముక్తేశ్వరరావు, సిఐ శేఖర్‌బాబు గ్యాస్ లీకేజీను పరిశీలించి ప్రజలు భయాందోళన చెందవద్దని సూచించారు.



బోరుబావి నుంచి గ్యాస్ మంటలు ఎగిసి పడుతున్న దృశ్యం



## ప్రజలను వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

మాజీ మంత్రి ఆనంద్ బాబు

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ నేతల అండతో ప్రజలను వేధించి, హింసించి దారుణాలకు పాల్పడుతున్న వలంటీర్లను తప్పుపడుతున్నామని, వ్యవస్థకు చెడ్డపేరు వచ్చేలా హద్దులుమీరి ప్రవర్తించే వలంటీర్లు, వారికి అండగా నిలుస్తున్న వైఎస్సార్సీ నేతలు, మంత్రులపై సిఎం జగన్ ఎందుకు చర్యలు తీసుకోరని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం ఇక్కడి టిడిపి జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. వాలంటీర్ల వ్యవస్థ పని తీరు, దానిలో లోటు పాట్లపై మాట్లాడే వారిపై ≫2



సిమ్లాలోని ధరమ్‌పూర్ సమీపంలో భారీ వర్షాలకు దెబ్బతిన్న జాతీయ రహదారి

# ముంపులోనే ఢిల్లీ

≫చేయడం కాస్త ఆందోళన కలిగిస్తోంది. రానున్న 3,4 రోజులు ఢిల్లీ వ్యాప్తంగా మోసర్తు వర్షాలు ఉంటాయని అంచనావేసింది. ఇక ప్రస్తుత పరిస్థితులు బిజెపి, ఆమ్ ఆద్మీ పార్టీల మధ్య రాజకీయ విమర్శలకు దారితీశాయి. వరద వచ్చినప్పుడు ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, హర్యానా వైపు సమానస్థాయిలో హత్నికుండ్ నుంచి నీటిని విడుదల చేయాలి. కానీ జులై 9 నుంచి 13న ఢిల్లీ వైపు మాత్రమే నీటిని విడుదల చేశారు. సమానస్థాయిలో నీటిని విడుదల చేసి ఉంటే యమున సమీప ప్రాంతాలు సురక్షితంగా ఉండేవి. దేశంలోని అయిదు రాష్ట్రాలు ఈ వర్షాకాలంలో ప్రభావితమయ్యాయి. హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్, ఉత్తరప్రదేశ్, ఢిల్లీ ఈ జాబితాలో ఉన్నాయి. కానీ ఢిల్లీలో వర్షాలు లేవు. అయినా సరే ఎందుకు యమునలో నీటిమట్టం పెరిగి, నగరంలోని ప్రాంతాలను ముంచెత్తింది. ఇదంతా ఉద్దేశపూర్వకంగా జరుగుతోంది అని ఆప్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దీనిపై డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్ ట్విటర్ వేదికగా స్పందించింది. కేంద్ర జల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని పశ్చిమ యమున, తూర్పు యమున కాలువల్లోకి మాత్రమే వదల్లేమని తెలిపింది. అలా వదిలితే బ్యారేజ్ నిర్మాణం దెబ్బతినే అవకాశముందని వెల్లడించింది. ఆ కాలువల్లోకి నీటిని విడుదల చేయకపోవడం వల్లే ఢిల్లీలో వరదలు సంభవించాయని విమర్శలు చేస్తున్నారు. ఇక్కడ మార్గదర్శకాల ప్రకారమే అంతా జరిగింది. తమ అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి ఢిల్లీ ప్రభుత్వం అనవసర రాద్ధాంతం చేస్తోంది అని ట్విటర్ వేదికగా విమర్శలను తోసిపుచ్చింది.

# ప్రభుత్వం విఫలం

≫పార్టీ నేతలే ఉన్నారన్నారు. గత నాలుగేళ్లలో యువత మత్తులో దాడి చేసిన ఘటనలు అనేక ఉన్నాయన్నారు. హత్యలకు పాల్పడిన సందర్భాలు వెలుగు చూసాయన్నారు. ఏ ఘటనపైన ఫిర్యాదు చేసినా పోలీసు స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం పరిపాలనా విధానాల కారణంగా గంజాయి, మత్తు పదార్థాలు రవాణా, విక్రయం జరుగుతుందన్నారు. ఈ విషయంలో పోలీసు వ్యవస్థ కీలకాదేశాలు ఇవ్వాలన్నారు. రాష్ట్రంలో గంజాయి విద్యార్థులపైన ఈ మహమ్మారి తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతల పరిస్థితి సరిగ్గా లేదన్నారు. ప్రశ్నిస్తే తప్పన్నట్లు పోలీసులు వ్యవహరిస్తునారన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని తెలిపారు, లోకేష్‌తో పాటు గవర్నర్ వద్దకు వెళ్లిన వారిలో టిడిపి నేతలు షరీఫ్, మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, కొల్లు రవీంద్ర ఉన్నారు. డ్రగ్స్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన అనంతరం లోకేష్ యువగళం పాదయాత్రకు బయలుదేరి వెళ్లారు.

# 'సురక్ష'కు అపూర్వ ఆదరణ

≫ మ్యుటేషన్ ఫర్ కరక్షన్స్, వివాహ ధృవీకరణపత్రాలు, ఫ్యామిలీ మెంబరు సర్టిఫికెట్లు, ఆధార్ కార్డ్‌లో మొబైల్ నంబర్ అప్‌డేట్, కౌలు గుర్తింపు కార్డులు(సిసిఆర్‌సి), కొత్త రేషన్ కార్డు/ రేషన్ కార్డు విభజన, ప్రభుత్వడేటాకు సంబంధించి కుటుంబ వివరాల్లోకి కొంత మంది సభ్యుల పేర్లు తొలగింపు సేవలు అందిస్తారు. సచివాలయాల స్థాయిలోనే సమస్యలను పరిష్కరించి, ప్రతి పౌరుడి ముఖంలో చిరునవ్వు చూడడమే ప్రభుత్వ లక్ష్యమని సిఎం జగన్ పునరుద్ఘాటించారు.. ఈ క్యాంపుల ద్వారా ప్రతి పౌరుడి సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ప్రతి కుటుంబం పరిధిలో పథకాలు, పత్రాల సమస్యలను పరిస్కరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశంగా ఉందన్నారు. వాలంటీర్లు, గృహసారథులు ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న సురక్షా గురించి అవగాహన కల్పిస్తారన్నారుసచివాలయాల వద్ద క్యాంపుల నిర్వహణకు గ్రామ సచివాలయానికి రూ.15వనేల చొప్పున పట్టణ ప్రాంతాల్లో క్యాంపులు జరిగేవార్డు చచివాలయానికి రూ.25వేల చొప్పున కలెక్టర్లు విడుదల చేసారు. ఈ నిధులను గ్రామ, వార్డు సచివాలయాల శాఖ సచివాలయాల బ్యాంకు ఖాతాల్లో జమచేసిందన్నారు. అర్హులైన ప్రతి లబ్దిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలనే సదుద్దేశంతోనే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మనం అమలులోకి తీసుకుని వచ్చిన విషయాన్ని క్షేత్రస్థాయి నుంచి అన్ని స్థాయిల ఉద్యోగులు దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్కడా లంచాలకు తావు లేకుండా పారదర్శకంగా సేవలు అందాలన్నారు. ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ సేవలుకు అర్హులందరికి ఉండాలన్నారు. వివిధ కారణాలతో మిగిలిన లబ్దిదారులకు మంచి చేయడమూ జగనన్న సురక్ష తీసుకొచ్చామన్నారు. అర్హత ఉండి కుడా, చిన్నచిన్న కారణాల వల్ల మిగిలిపోయిన వాళ్ళకు లబ్ది చేకూరుస్తామన్నారు. జగనన్న సురక్ష ద్వారా అది జరగాల్సి వుందన్నారు. పేదవాడికి మంచి జరగాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. పేదలపట్ల ప్రేమ చూపిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదేనన్నారు. లంచాలకు తావులేకుండా 600 రకాల పౌర సేవలు అందిస్తున్నామన్నారు. అవినీతి రహిత పాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు సిఎం జగన్ స్పష్టంచేసారు. గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా సంక్షేమ కార్యక్రమాలను నేరుగా లబ్దిదారులకు ఇంటికి చేరుస్తున్నామన్నారు. ప్రతి సచివాలయంలో ఒక రోజు క్యాంపు నిర్వహిస్తారు. 100శాతం అర్హులను ప్రభుత్వ పథకాల్లో చేర్చడం, పత్రాల సమస్యలకు సత్వర పరిష్కారం చూపడమూ ఈ కార్యక్రమం లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా 5.3 కోట్ల మంది పౌరులకు చేరువగా వెళ్లి సమస్యలు పరిష్కరిస్తారు. ఈ కార్యక్రమంలో 1.5లక్షల మందికి పైగా సచివాలయ ఉద్యోగులు, మూడు వేలకుపైగా మండల అధికారులు, 26 మంది ప్రత్యేక అధికారులు పాల్గొంటారు. వారంతా ఇంటింటిని సందర్శించనున్నారు. 2.6లక్షలకుపైగా వాలంటీర్లు, 7.5 లక్షలకు పైగా గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు, 1.6 కోట్లు కుటుంబాలను కలువనున్నారు. మొత్తం 10 రౌండ్లుగా శిబిరాలు ఏర్పాటు చేస్తారు. ప్రతి రోజు 1360 క్యాంపులు ఏర్పాటు చేస్తారు. 75లక్షల మంది ప్రజలు సమస్యలు పరిష్కరించనున్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు ఎంఎల్‌ఏలు వాటిని సందర్శిస్తారన్నారు. అన్ని క్యాంపుల్లో కుడా జరిగే సేవలపై జిల్లా కలెక్టర్లు రోజువారి సమీక్షలు చేస్తారన్నారు. వారానికి ఒక రోజు సీఎంవో, చీఫ్ సెక్రటరీల మానిటరింగ్ చేస్తారు. సచివాలయాల్లో క్యాంపులో నిర్వహించేటప్పుడు సదుపాయల విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్యాంపులు జరుగుతున్నప్పుడు కచ్చితంగా ఎమ్మెల్యేలు సందర్శించాలన్నారు. జగనన్నకు చెబుదాం ద్వారా వచ్చిన సమస్యలను ఇదే కార్యక్రమంలో మిళితం చేసి పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు పూర్తిగా సంతృప్తి చెందేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు అన్ని పథకాలు అందుతున్నది లేని జగనన్న సురక్ష ద్వారా వెల్లడవుతుందన్నారు. ఆ వెంటనే వారికి సంబంధిత లబ్ది అందుతుందన్నారు.

# స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో మళ్లీ తెలంగాణ టాప్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** స్వచ్ఛ్ సర్వేక్షణ నెలవారి నివేదికలలో తెలంగాణ మరోసారి తన సత్తా చాటింది. గ్రామీణ భారతంలో తనకు ఎదురు లేదని తేల్చింది. కేంద్ర ప్రభుత్వ ప్రకటించిన నాలుగింటిలో రెండు కేటగిరిలలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. అచీవర్స్‌లో రెండు, హై అచీవర్స్‌లో రెండు స్థానాలు కలిపి మొత్తం నాలుగు స్థానాలకు తెలంగాణాకు దక్కాయి. హై అచీవర్స్ కేటగిరిలో హనుమకొండ, కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలు, అచీవర్స్ కేటగిరిలలో జనగాం, కామారెడ్డిలు నిలిచాయి. నాలుగు స్థానాల్లో ఈ సారి రెండు ఉమ్మడి వరంగల్ జిల్లాకు దక్కాయి. ఈమేరకు జూన్ -2023 నివేదికను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. సిఎం కెసిఆర్ మానసపుత్రిక పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి వల్లే ఈ ఫలితాలు వస్తున్నాయని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. స్వచ్ఛ్ సర్వేక్షణ్‌లో సత్ఫలితాలు సాధించిన జిల్లాలకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, ఉద్యోగులు, సిబ్బంది, ప్రజలకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అభినందనలు తెలిపారు.



'సావన్ శివరాత్రి' సందర్భంగా పవిత్ర గంగాజలాల సేకరణకోసం శనివారం హరిద్వార్‌కు వేల సంఖ్యలో వచ్చిన శివభక్తులు

# వేధిస్తున్న వలంటీర్లపైనే మా విమర్శ

≫ సిఎం, ఆయన మీడియా విషప్రచారానికి తెరలేపారని అన్నారు.. ఏ వ్యవస్థకు టిడిపి ఏనాడూ వ్యతిరేకం కాదని అన్నారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేసేలా వ్యవస్థలు సక్రమంగా చట్టబద్ధంఅ పనిచేయాలన్నదే టిడిపి అభిమతమని అన్నారు.. వాలంటీర్లుగా చేస్తున్నవారిలో దళితులు, బడుగు బలహీనవర్గాల యువతీ, యువకులే అధికంగా ఉన్నారని చెప్పారు. వారిని తనస్వార్థానికి వినియోగిస్తున్న సిఎం వారు సేకరించిన సమాచారాన్ని తన కుయుక్తులు, కుట్రలకు వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. కొంతమంది వాలంటీర్లను జగన్, అతని ప్రభుత్వం బానిసలుగా మార్చుకుని మొత్తం వ్యవస్థనే భ్రష్టుపట్టించే పనిలో నిమగ్నమయ్యారని అన్నారు. దాన్నే మేం తప్పుపడుతున్నామని ఆనంద్‌బాబు తెలిపారు. వలంటీర్ వ్యవస్థను రద్దుచేస్తామని మేముగానీ, మా పార్టీగానీ ఎక్కడా చెప్పలేదని, వలంటీర్, సచివాలయ వ్యవస్థను కొనసాగిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కూడ యువగళం పాదయాత్ర ప్రారంభంలో చెప్పారన్నారు. సాక్షాస్తూ వైకాపా ఎంపి విజయసాయిరెడ్డి వాలంటీర్లలో 95శాతం మంది వైకాపా కార్యకర్తలే అని 2021 ఆగస్టు 26న బహిరంగంగానే చెప్పారన్నారు. వాలంటీర్లు అందరూ మనవాళ్లే, మనమే వారిని నియమించాని, మనం చెప్పిందే చేయాలని 2022 జూలై22న మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారని ఆనంద్‌బాబు గుర్తుచేశారు.. వాలంటీర్లతో వైఎస్సార్సీ సభలకు ప్రజలను తరలించటం, సభలకు రాకపోతే పథకాలు నిలిపివేస్తామని వలాంటీర్లు బెదిరింపులకు దిగటం వంటి పనులు ఎంత మాత్రం సరైనవి కాదన్నదే మా అభిప్రాయం అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొందరు వాలంటీర్లు అసాంఘిక శక్తులుగా మారిపోయి, ప్రజల్ని భయపెట్టి తాము ఏది అనుకుంటే అది జరగాలంటున్నారని, స్థానిక వైకాపా ఎమ్మెల్యేలు, క్రిందిస్థాయి నేతల అండతో చెలరేగిపోతున్నారని విమర్శించారు.

మహిళల్ని వేధించటం, ఇళ్లలోకి చొరబడి వారిని హింసించటం, సామాజిక పింఛన్లు ఇవ్వకుండా, తమ అవసరాలకు వాడుకోవటం, రైతులకు తెలియకుండా వారి భూములను ఇతరుల పేర్లతో మార్చివేయటం.. వాటిపై రుణాలుతీసు కోవటం లాంటి ఘటనలు అనేకం ప్రసార మాధ్యమాల్లో చూశామన్నారు.. ఇలాంటి చర్యలకు పాల్పడే వారివల్ల మొత్తం వాలంటీర్ల వ్యవస్థే తలదించుకునే పరిస్థితి వచ్చిందన్నారు. తెదేపా ప్రభుత్వం వచ్చిన వెంటనే అస్తవ్యస్థమైన వాలంటీర్ల వ్యవస్థను సరైన దారిలో పెట్టి, ప్రజలకు జవాబు దారీగా మార్చి, సక్రమంగా ప్రజలకు సేవలు అందించేలా దాన్ని తీర్చిదిద్దుతుందని అన్నారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:15/07/23

DAY - SINGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 178439
2nd Prize Rs.7000/- 73306
3rd Prize Rs.3500/-
00327 02617 11783 25754 60387
64200 66621 69332 87998 97014
4th Prize Rs.200/-
2080 2963 4889 5582 6627 6660 8799
9022 9377 9625
5th Prize Rs.100/-
0650 1491 4685 5133 7337 7563 8434
9176 9335 9992
6th Prize Rs.50/-
0095 1231 2558 4287 5978 7122 9112
0180 1234 2563 4296 6041 7348 9162
0257 1274 2614 4320 6054 7424 9194
0264 1285 2868 4396 6055 7713 9199
0385 1296 2977 4473 6158 7744 9267
0471 1425 3042 4545 6214 8004 9303
0519 1573 3054 4575 6245 8149 9409
0521 1576 3055 4917 6409 8251 9450
0529 1716 3148 5171 6435 8258 9881
0538 1745 3188 5204 6574 8484 9939
0580 1889 3297 5281 6608 8659
0600 2046 3337 5334 6832 8763
0889 2149 3354 5389 7016 8831
1103 2468 3488 5490 7039 8972
1201 2492 3746 5681 7068 9069

DAY - KUIL SERIES Dr No:195
1st Prize Rs.100000/- 434523
2nd Prize Rs.7000/- 37228
3rd Prize Rs.3500/-
10795 13914 15504 36682 44321
46198 59607 66051 94749 98879
4th Prize Rs.200/-
0702 1082 2010 2299 2443 3351 4430
6062 6302 9438
5th Prize Rs.100/-
2349 2684 2958 4166 4218 5443 6055
6287 7406 9453
6th Prize Rs.50/-
0151 2862 4288 5199 6799 7773 8981
0230 3075 4366 5236 6883 7786 9043
0865 3088 4461 5359 6920 7861 9061
0882 3244 4475 5625 6936 8002 9235
0975 3348 4492 5675 6944 8050 9326
1556 3465 4506 5923 7000 8098 9360
2003 3476 4577 6015 7055 8205 9548
2009 3560 4590 6276 7234 8267 9801
2031 3711 4628 6310 7315 8565 9827
2052 3762 4719 6351 7439 8630 9952
2082 3814 4769 6455 7440 8740
2098 3876 4823 6459 7601 8767
2520 4121 4837 6590 7674 8779
2559 4202 4859 6599 7686 8780
2707 4227 4939 6744 7722 8957

ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:15/07/23

DAY - ROSA SERIES Dr No:195
1st Prize Rs.100000/- 556784
2nd Prize Rs.7000/- 68342
3rd Prize Rs.3500/-
41060 44176 52513 57509 67890
72502 73626 82167 84227 97565
4th Prize Rs.200/-
1101 2579 2999 4702 5273 5492 6048
6315 6498 8330
5th Prize Rs.100/-
1072 2752 3003 3211 3775 3885 4716
7577 8355 9435
6th Prize Rs.50/-
0056 1310 3358 4870 5694 7818 8953
0071 1398 3397 4880 5708 7839 9112
0145 1492 3500 4937 5714 7845 9199
0157 1541 3512 5123 5807 7893 9218
0163 1793 3815 5177 6128 8024 9408
0247 1876 3850 5178 6266 8268 9451
0433 2022 3933 5201 6287 8318 9734
0437 2075 3964 5210 6496 8338 9776
0500 2442 3977 5227 6504 8362 9853
0960 2547 4074 5330 6707 8383 9864
1079 2735 4317 5361 6836 8399
1086 2868 4454 5435 7131 8414
1112 2883 4461 5446 7255 8555
1198 3097 4654 5591 7277 8642
1283 3185 4733 5667 7286 8945

DAY - DEAR SERIES Dr No:195
1st Prize Rs.100000/- 926158
2nd Prize Rs.7000/- 17750
3rd Prize Rs.3500/-
00518 16421 18539 30969 47682
49141 54483 64649 71383 93709
4th Prize Rs.200/-
0371 1894 2507 2634 2655 3978 5338
5646 6393 9355
5th Prize Rs.100/-
1854 4038 4729 5907 6012 6801 7288
8532 9041 9706
6th Prize Rs.50/-
0014 1819 3561 4868 5871 7178 8564
0080 1828 3567 4964 5903 7240 8749
0089 1829 3626 5209 5950 7252 8834
0148 1907 3754 5212 6024 7296 8840
0245 2038 3761 5242 6169 7594 8892
0564 2059 3767 5343 6182 7608 9334
0694 2205 3870 5586 6230 7610 9415
0745 2562 3956 5616 6271 7730 9721
0962 2635 4238 5689 6293 7879 9887
0974 2879 4356 5691 6396 7892 9929
1151 3022 4374 5703 6661 7966
1226 3097 4534 5711 6761 8148
1407 3158 4795 5810 6804 8380
1491 3230 4800 5837 6979 8405
1788 3332 4804 5867 7157 8411

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - THANGAM SERIES Dr No:195
1st Prize Rs.100000/- 423142
2nd Prize Rs.7000/- 28238
3rd Prize Rs.3500/-
02967 08976 14384 17662 22689
32966 37348 39685 63450 90593
4th Prize Rs.200/-
0014 0462 0985 3383 6055 6068 6162
9444 9570 9846
5th Prize Rs.100/-
0598 0895 1064 1201 2860 5389 6051
7783 8533 9740
6th Prize Rs.50/-
0117 1406 3372 5046 6351 7363 8788
0158 1413 3687 5161 6461 7395 8822
0159 1641 3700 5298 6503 7499 8892
0392 1723 3780 5309 6709 7630 8988
0421 2150 3861 5399 6831 7739 9135
0456 2309 4022 5648 6983 7762 9268
0483 2355 4209 5844 7027 7767 9487
0519 2885 4210 5885 7071 7770 9857
0541 2902 4270 6062 7092 7812 9903
0552 2976 4548 6079 7116 8101 9939
0657 3060 4707 6100 7212 8277
1091 3169 4787 6118 7308 8299
1204 3225 4856 6145 7341 8308
1316 3238 5025 6182 7342 8540
1333 3255 5028 6303 7360 8628

DAY - VAIRAM SERIES Dr No:54
1st Prize Rs.50000/- 459971
2nd Prize Rs.7000/- 43527
3rd Prize Rs.3500/-
01101 17243 39538 47976 63069
69843 75947 76159 95295 98740
4th Prize Rs.200/-
0584 1112 2421 3992 4838 5468 6655
6664 6934 9054
5th Prize Rs.100/-
1113 1659 2079 2845 5048 5300 5601
5825 6244 9107
6th Prize Rs.50/-
0164 1514 2902 4434 5883 7398 8450
0322 1839 2981 4889 6024 7519 8610
0357 2050 3035 4895 6088 7582 8691
0514 2100 3171 4974 6161 7589 8749
0604 2123 3351 4983 6307 7631 9081
0761 2191 3359 5021 6331 7787 9260
0771 2348 3447 5094 6347 7853 9261
0779 2352 3465 5125 6425 7896 9413
0782 2401 3490 5183 6636 7986 9869
1073 2409 3587 5213 6720 8049 9950
1118 2526 3649 5442 6747 8065
1175 2621 3830 5489 6874 8148
1206 2642 3852 5559 7185 8173
1371 2677 4197 5598 7307 8196
1403 2837 4239 5678 7384 8291

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:15/07/23

DAY - NALLANERAM SERIES Dr No:195
1st Prize Rs.50000/- 354827
2nd Prize Rs.7000/- 20907
3rd Prize Rs.3500/-
27059 29319 35833 36672 42835
45426 54394 60921 63742 87131
4th Prize Rs.200/-
0893 1191 2846 3803 4985 5403 6262
7762 8301 8607
5th Prize Rs.100/-
0520 0866 0962 2185 2963 5734 5896
6035 6642 8056
6th Prize Rs.50/-
0143 1781 3168 4003 5388 7242 8924
0184 1824 3232 4051 5447 7401 8969
0234 1861 3293 4109 5638 7577 9080
0328 1890 3338 4237 5785 7805 9182
0348 1950 3350 4298 5864 7819 9297
0443 1964 3398 4318 5962 7837 9371
0727 2318 3639 4607 6031 7877 9474
0979 2368 3687 4671 6122 8444 9533
0998 2543 3839 4760 6152 8469 9742
1195 2594 3869 4764 6447 8539 9815
1302 2727 3907 4992 6480 8551
1531 2853 3936 5187 6602 8617
1535 3057 3952 5287 6830 8645
1643 3105 3994 5288 6883 8870
1726 3106 3999 5291 6963 8918

DAY - MANI SERIES Dr No:54
1st Prize Rs.50000/- 783949
2nd Prize Rs.7000/- 68681
3rd Prize Rs.3500/-
05375 09539 14061 28402 33311
61732 63168 73133 76086 90718
4th Prize Rs.200/-
0028 1110 1446 3238 4152 5352 6249
7017 7435 7745
5th Prize Rs.100/-
0296 1326 2422 3089 3499 3595 4922
7632 7931 9339
6th Prize Rs.50/-
0233 1610 2750 4341 6295 7656 8550
0291 1651 2794 4442 6330 7692 8561
0439 1767 2842 4584 6380 7742 8697
0510 1784 2882 4813 6448 7829 8699
0568 1986 2894 5385 6630 7933 8753
0675 2070 2936 5399 6673 7941 8841
0690 2076 3066 5451 6714 8033 8940
1010 2119 3228 5522 6819 8054 9224
1230 2122 3253 5868 7000 8094 9313
1304 2231 3676 5909 7094 8107 9940
1345 2280 3716 5965 7106 8138
1382 2281 3959 6102 7193 8162
1465 2446 4222 6113 7354 8243
1557 2620 4240 6197 7455 8367
1584 2628 4284 6287 7563 8438

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:15/07/23


DAY - KUMARAN SERIES Dr No:195
1st Prize Rs.50000/- 125812
2nd Prize Rs.7000/- 69739
3rd Prize Rs.3500/-
34902 49886 51126 53607 66813
73020 77559 79368 80900 91991
4th Prize Rs.200/-
1372 1592 2152 3143 5385 5637 6281
7280 7617 7878
5th Prize Rs.100/-
0202 1060 2034 2494 2753 2810 5218
6657 6969 9353
6th Prize Rs.50/-
0008 1143 2818 4528 6237 7885 8803
0022 1313 3148 4604 6317 7960 8890
0066 1414 3253 4645 6410 8019 8964
0236 1585 3341 4906 6432 8043 9038
0440 1591 3430 4936 6496 8112 9127
0464 1614 3466 4938 6499 8179 9476
0520 1639 3568 4948 6612 8191 9537
0541 1659 3885 5041 7378 8230 9588
0561 1775 3941 5075 7506 8305 9661
0624 1849 4086 5182 7558 8338 9893
0826 1915 4160 5207 7593 8365
0877 2158 4161 5285 7668 8386
1013 2380 4180 5383 7712 8415
1070 2642 4480 5622 7817 8423
1083 2797 4518 5715 7880 8696

DAY - VISHNU SERIES Dr No:195
1st Prize Rs.50000/- 836632
2nd Prize Rs.7000/- 84551
3rd Prize Rs.3500/-
32456 36797 40023 50323 52481
53795 55578 66271 87162 87210
4th Prize Rs.200/-
2913 3169 3946 5368 5859 6851 7888
7922 9142 9535
5th Prize Rs.100/-
0952 1254 2740 2858 5458 6191 6688
6872 7518 8522
6th Prize Rs.50/-
0183 1430 2985 4511 5712 7063 8891
0277 1507 2989 4764 5813 7094 8911
0339 1593 3078 4821 5874 7527 9201
0388 1668 3231 4893 5886 7579 9231
0422 1750 3244 4921 6108 7646 9249
0557 1920 3504 4964 6167 7663 9348
0694 2014 3734 5126 6262 7714 9564
0786 2233 3770 5169 6324 7917 9592
0881 2286 3824 5177 6479 8036 9665
0945 2379 3861 5297 6522 8231 9806
1077 2518 3927 5402 6535 8606
1091 2623 3938 5434 6638 8622
1107 2824 4049 5479 6679 8630
1186 2828 4219 5618 6865 8676
1370 2895 4259 5619 6985 8784

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:15/07/23

SWARNALAXMI SERIES Dr No:195
1st Prize Rs.50000/- 436939
2nd Prize Rs.7000/- 71614
3rd Prize Rs.3500/-
14716 25225 25937 36347 47228
58308 69609 71323 82434 93503
4th Prize Rs.200/-
2039 2866 3033 4099 5900 8086 8192
8414 8631 9654
5th Prize Rs.100/-
0359 1542 2463 2692 2823 3889 4036
7486 8821 8835
6th Prize Rs.50/-
0057 1522 3584 5199 6183 7382 8684
0117 1528 3950 5239 6206 7429 8845
0273 1623 4194 5253 6277 7465 8883
0337 1663 4247 5263 6380 7504 8931
0491 1988 4292 5444 6402 7506 8939
0607 2044 4305 5455 6415 7590 8958
0775 2103 4452 5480 6494 7965 9281
0912 2357 4546 5508 6535 8152 9374
0960 2555 4577 5524 6700 8188 9409
1050 2804 4612 5526 6846 8189 9419
1085 3015 4660 5545 7053 8245
1132 3061 4839 5694 7054 8362
1273 3182 4901 5760 7107 8530
1340 3348 5066 5780 7130 8570
1357 3388 5104 6006 7157 8601

DAY - LION SERIES Dr No:54
1st Prize Rs.50000/- 681973
2nd Prize Rs.7000/- 35991
3rd Prize Rs.3500/-
13337 24383 35494 46472 46953
57157 68613 79458 81430 92589
4th Prize Rs.200/-
1494 1582 2312 3190 3397 3591 4672
6329 7537 9596
5th Prize Rs.100/-
0927 2019 5064 6100 6558 6811 7943
8216 8364 9500
6th Prize Rs.50/-
0200 1931 2731 4124 5640 7048 8939
0590 1933 2944 4251 5711 7205 9058
0594 1947 3172 4325 5721 7612 9074
0716 2017 3173 4603 5798 7638 9238
0817 2112 3202 4630 5996 7721 9283
0860 2199 3483 4676 6001 7894 9315
0954 2267 3539 4769 6054 7945 9348
1211 2278 3598 4864 6116 8080 9364
1346 2342 3611 4894 6119 8378 9533
1437 2445 3711 4971 6142 8560 9593
1451 2472 3723 4986 6440 8562
1535 2535 3771 5146 6555 8576
1667 2643 3935 5238 6698 8578
1708 2661 3961 5497 6850 8588
1913 2711 4063 5557 6894 8896




# చంద్రయాన్ -3 రైజింగ్ ఆపరేషన్ సక్సెస్

**తడ (శ్రీహరికోట), జులై 15, ప్రభాతవార్త:** శ్రీహరికోట నుండి శుక్రవారం ప్రయోగించిన చంద్రయాన్ 3 ఉపగ్రహం క్షేమంగా ఉన్నట్ల ఇస్రో శనివారం రాత్రి ప్రకటించింది. మొదటి ఆర్బిట్ రైజింగ్ ఆపరేషన్ విజయవంతంగా పూర్తిచేశామని శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. బెంగళూరులోని ఇస్రో విభాగం ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఈ కక్ష్య పెంపు కార్యక్రమం చేపట్టారు. ప్రస్తుతం చంద్రయాన్-3 భూమికి దగ్గర దూరం 173 కిలోమీటర్లు, భూమికి ఎక్కువ దూరం 41,762 కిలోమీటర్లు అంతరిక్ష కక్ష్యలో పరిభ్రమిస్తున్నట్లు ఇస్రో ప్రకటించింది.

# 'సుప్రీం'కు రాహుల్

≫దంతో ఇపుడు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గుజరాత్ హైకోర్టు తీర్పుకారణంగా వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేసే అర్హతను కోల్పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా ఆరేళ్లపాటు ఆయన ఎన్నికలకుదూరంగా ఉండాల్సి ఉంటుంది. ఆయన అప్పీలును విచారించిన హైకోర్టు రాహుల్‌పై ఇచ్చిన తీర్పురాహుల్‌కు విధించిన శిక్ష సహేతుకమేనని సరైనదేనని సమర్థించింది. పార్టీ నాయకుడు సీనియర్ న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వి మాట్లాడుతూ భావప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని పేర్కొన్నారు. అధికారంలోని బిజెపి కార్యకర్తలు ఈ పిటిషన్‌ను కుట్రపూరితంగా దాఖలుచేసారని, పైగా పరువునష్టం చట్టాలు దుర్వినియోగం అయ్యాయని అన్నారు. పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే మాట్లాడుతూ రాహుల్ వాస్తవాలకోసమే పోరాటంచేస్తున్నారని, ఆయన పోరాటం కొనసాగుతుందన్నారు. కోర్టు తీర్పు వెలువడిన వెంటనే ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న వాయనాడు ఎంపి పదవిపై అనర్హత వేటువేసారు.

# కీలక ఒప్పందాలు

≫ తులమధ్య కీలక చర్చలుజరిగాయి. ఇంధనం, ఆహారభద్రత, రక్షణరంగాల్లో ఇరుదేశాల మధ్య పరస్పర సహకారం కొనసాగించేందుకు చర్చలుజరిపారు. అలాగే సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కింద రెండుదేశాలమధ్య కొవిడ్ కాలంలో జరిగిన ఒప్పందాలు మరింతగా ముందుకు కొనసాగించేందుకు ఆమోదం లభించింది. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధనం, ఆహారభద్రత, సైన్స్ టెక్నాలజీ, విద్య, ఫిన్‌టెక్, రక్షణరంగం, భద్రత, ఇరుదేశాలప్రజలమధ్య పరస్పర మైత్రీ బంధం వంటి వాటిపైనే చర్చలుజరిగాయి. అలాగే యుఎఇ సెంట్రల్ బ్యాంకు, భారతీయ రిజర్వుబ్యాంకులు రెండూ కూడా సమిష్టిగా ఇరుదేశాల కరెన్సీలను స్థానిక కరెన్సీలుగా అమలుచేసేందుకు అవగాహనకు వచ్చాయి. వచ్చే సెప్టెంబరులో ఢిల్లీలో జరిగే జి20 సదస్సుకు యుఎఇ అధ్యక్షుడికి ఆహ్వానం పలికారు. రెండుదేశాలమధ్య ద్వైపాక్షిక వాణిజ్యం గతఏడాది 85 బిలియన్ డాలర్లుగాఉందని, భారత్‌కు యుఎఇ మూడోఅతిపెద్ద వాణిజ్యభాగస్వామి కాగా, ఎమిరేట్స్‌కు భారత్ రెండో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని రెండుదేశాలుప్రకటించాయి. కాప్28 సదస్సుకు యుఎఇ అధ్యక్షత వహించగా ఇపుడు జి20 సదస్సుకు భారత్ అధ్యక్షత వహిస్తున్నదని, వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సదస్సు వాణిని వినిపించేందుకు భారత్‌చేస్తున్న కృషిని యుఎఇ అధ్యక్షుడు అభినందించారు. విదేశీ లావాదేవీలపరిధిలో యుఎఇ దిర్హమ్, భారతీయ కరెన్సీ రూపీని స్థానిక కరెన్సీగా చెలామణి చేసేందుకు రెండు సెంట్రల్ బ్యాంకులు ఒప్పందానికి వచ్చాయి. సెంట్రల్ బ్యాంకుల గవర్నర్లు యుపిఐ చెల్లింపుల వ్యవస్థను ఇంటర్‌లింకింగ్‌చేసేందుకు సైతం అవగాహనకు వచ్చారు. అబూదాబిలో ఐఐటి ఢిల్లీ క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పందం జరిగింది. గుజరాత్ గిఫ్ట్‌సిటీలో అబూదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ కేంద్రం ఏర్పాటుకు ముందుకువచ్చింది. రెండుదేశాలు సమిష్టిగా సముద్రజలాల భద్రతను కొనసాగిస్తాయని, అలాగే ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు సిద్ధమేనని దేశీయంగాను, అంతర్జాతీయంగా కూడా ఉగ్రవాదంపై రాజీలేని పోరాటానికి ఎమిరేట్స్, భారత్‌లు సిద్ధమేనని మోడీ, ఎమిరేట్స్ అధ్యక్షుడు జాయేద్ అల్ నహ్యాన్‌లు ప్రకటించారు. అధ్యక్షభవనం ఖ్వాసిర్ ఆల్ వతన్‌లో యుఎఇ అధ్యక్షుడు స్వాగతం పలికి ప్రధాని గౌరవార్థం విందు ఇచ్చారు. స్థానికంగా సేంద్రీయ పద్ధతిలో పండించిన కూరగాయాలతో తయారుచేసిన విందును ప్రధానికి వడ్డించారు. గోధుమలు, ఖర్జూర సలాడ్‌లతోపాటు మసాలా సాస్, కాల్చిన కూరగాయలను స్టార్టర్‌లుగా అందించారు. విందుకువిచ్చేసిన ప్రముఖులకు కాలీఫ్లవర్, క్యారెట్ తందూరి, నల్లపప్పు, హారీస్‌లను ప్రధానంగా వడ్డించారు. వీటితోపాటు స్థానికంగా పండించిన పండ్లు కూడా విందులోభాగం అయ్యాయి. ఈ వంటకాల్లో వాడిన నూనె కూడా కూరగాయలతో తయారుచేసిందే. ఈ విందులో పాలు, గుడ్డుతో చేసిన పదార్థాలు లేవని అబూదాబి అధ్యక్ష కార్యాలయం ప్రకటించింది.

# కాపాడుకుందాం..

≫ లక్ష్యాల ప్రాధాన్యతతో భారత ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు మీరంతా భారత్‌కు రావాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో ఐక్య రాజ్య సమితి జనరల్ అసెంబ్లీ అధ్యక్షులు సాబా కోరోశీతోపాటు వివిధదేశాల పర్యటక మంత్రులు, ప్రపంచ పర్యాటకరంగప్రముఖులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

16-7-2023 ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
చతుర్దశి రా.08-59; ఆరుద్ర రా.02-21
వర్జ్యం ఉ.09-42 ల 11-24
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**వృషభం:** చోర భయం పొంచి వుంది కనుక అప్రమత్తంగా ఉండటం మంచిది.

**మిథునం:** తీర్థ యాత్రలు చేస్తారు. ఆర్థికాభివృద్ధి బాగుంటుంది.

**కర్కాటకం:** ఉద్యోగులకు పనివత్తిడి అధికం. రుణాలు తీర్చడంలో ఇబ్బందులు.

**సింహం:** ఆదాయానికి తగిన ఖర్చులు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**కన్య:** ఉద్యోగులకు పై అధికారుల వత్తిడి ఉంటుంది. అదనపు ఆదాయం లభిస్తుంది.

**తుల:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. ఉద్యోగులకు స్థాన చలన సూచనలున్నాయి.

**వృశ్చికం:** గృహ లాభం. ఆర్థికంగా అంతంత మాత్రంగా ఉంటుంది.

**ధనుస్సు:** కుటుంబంలో మనస్పర్థలు. వృథా ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మకరం:** క్రయ-విక్రయాలు బాగుంటాయి. కుటుంబంలో ఐకమత్యం లభిస్తుంది.

**కుంభం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వాహన యోగం. పనులు పూర్తవుతాయి.

**మీనం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది వ్యాపారులకు సమస్యలు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నిర్ణీత వ్యవధిలో తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ

## చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు: జనరల్ మేనేజర్ ఎకె జైన్



తిరుపతి రైల్వే స్టేషన్‌లో చురుకుగా జరుగుతున్న అభివృద్ధి పనులు

**గుంతకల్లు రైల్వే, జులై 15 ప్రభాతవార్త:** ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు నిర్ణీత కాలవ్యవధిలోగా పూర్తి చేసేందుకు సమన్వయంతో అహర్నిశలు కృషి చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు. రైల్వే మంత్రిత్వ శాఖ రూపొందించిన రైల్వే స్టేషన్‌లో ప్రధాన నవీకరణ, ఆధునీకరణ ప్రాజెక్టులలో గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలోని తిరుపతి రైల్వే స్టేషన్‌కు కూడా స్థానం దక్కడం శుభపరిణామం. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుపతి తిరుమలలోని శ్రీవేంకటేశ్వర స్వాముల వారిని దర్శించుకునేందుకు సందర్శించే యాత్రికులకై రైల్వే స్టేషన్‌లో పనుల నిర్వహణలో మరింత అప్రమత్తంగా, జాగ్రత్తలు తీసుకుంటూ పనులు పూర్తి చయాలని, బాలాజీ మహారాజు వారిని సందర్శించేందుకు విచ్చేసే యాత్రికులు, ప్రయాణికులను ఆకిర్షించేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో సౌందర్యపరంగా ఇంటీరియర్‌లతో రూపొందించిన ముఖద్వారం చూపరులను విశేషంగా ఆకట్టుకునేలా విశేషంగా మౌలిక సదుపాయాలను కల్పించాలని ఆయన ఆదే శించారు.

**ప్రాజెక్టు తాజా పరిస్థితి :**

2022, మే మాసంలో ప్రారంభించిన ఈ పనులు 2025, ఫిబ్రవరి నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో పనులు చేస్తున్నామన్నారు. అప్పటికే స్టేషన్ భవనానికి దక్షిణం వైపు కొత్త స్టేషన్ భవనం రానుండగా, దీని కోసం బేస్ మెంట్ ఫ్లోర్‌ను వందశాతం బేస్‌మెంట్ ఫ్లోర్ రూఫ్ స్లాబ్ కాస్టింగ్ 4, 5, 6 ప్లాట్ ఫారంలపై ఉన్న ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌ల కాస్టింగ్ పని పూర్తి కాగా, మొదటి అంతస్తు స్థాయి రెండు వందల నిలువు వరుసల వరకు, రెండో అంతస్తు స్థాయి మరో వంద నిలువు వరుసల వరకు పెంచారు. వాహనాల నిలుపుదలకై గ్రౌండ్ ఫ్లోర్‌లో రాకపోకలకై ప్రత్యేక ప్రాంగణం, బుకింగ్ కౌంటర్, వెయిటింగ్ లాంజ్‌లు నిర్మిస్తుండగా, మొదటి, రెండో అంతస్తుల్లో కామన్ వెయిటింగ్ హాళ్ళు, మహిళా ప్రయాణికులకై వేచియుండు ప్రాంతాలు, టాయిలెట్లు, క్లాక్ రూములు, ఫుడ్ కోర్టులను ఏర్పాటు చేస్తున్నారు. 29లక్షల లీటర్ల సామర్థ్యంతో భూ గర్భ ట్యాంకు పునాదులు పనులుకూడా పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగు నీటి శుద్ధి చేసే ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, నీటిని అవసరాలకై వినియోగించుకునేందుకు వాటర్ రీ సైక్లింగ్, మురుగునీటి శుద్ధి ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నారు. వీటితో బోగీల బాహ్య క్లీనింగ్, గార్డెనింగ్ మొదలైన వాటికి ఉపయోగిస్తారు. ప్రస్తుతం 24 లక్షలతో మురుగు నీటి శుద్ధి ప్లాంట్ నిర్మాణానికి పునాదుల తవ్వకంపని కాంక్రీటు నిర్మాణాలు 70 శాతం మేర పూర్తికాగా, ప్లాట్‌ఫారమ్ 4, 5, 6లలో 90 శాతం ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్ కాస్టింగ్ పనులు పూర్తయ్యాయి. వీటికి సంబంధించి ప్లాట్ ఫారం 01లో చేపట్టిన పనులు వేగంగా జరుగుతున్నాయి. బేస్మెంట్‌ఫ్లోర్ యొక్క నిలువు వరుసలు, ట్యాంక్ ఎయిర్ కోర్సులలో సుమారు 14,100 క్యూబిక్ మీటర్ల కాంక్రీటును వినియోగించగా, ఇప్పటి వరకు 2,800ల మెట్రిక్ టన్నుల రిన్ ఫోర్స్ ంటు స్టీల్‌ను పునాదులు, రిటైనింగ్ గోడలు, బేస్ మెంట్ రూఫ్‌స్లాబ్, భూగర్భ ట్యాంక్ మురుగు నీటి ప్లాంట్, ఎయిర్ కన్కోర్స్ ఫౌండేషన్‌లలో వినియోగించారు.



## పూర్ణాహుతితో కోదండరాముని

# పవిత్రోత్సవాలు ముగింపు

**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న కోదండరామ స్వామి ఆలయంలో పవిత్రోత్సవాలు శనివారం పూర్ణాహుతితో ముగిశాయి. అంతకుముందు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సీతాలక్ష్మణసమేత కోదండరామస్వామి ఉత్సవమూర్తులకు పాలు,పెరుగు,తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో విశేషంగా స్నపనతిరుమంజనం అభిషేకించారు. సాయంత్రం సీతారామ లక్ష్మణులు బంగారు తిరుచ్చిపై ఆలయమాడవీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిచ్చారు. రాత్రి యాగశాలలోవైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, ఉత్సవమూర్తులను, ప్రధాన కుంభాన్ని విమాన ప్రదక్షిణంగా సన్నిధికి చేర్చడం,కుంభా ఆవాహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నాగరత్న, ఎఇఒ పార్థసారధి, వైఖానస ఆగమ సలహాదారుడు మోహనరంగాచార్యులు, కంకణభట్టార్ ఆనంద కుమార దీక్షితులు, సూపరింటెండెంట్ రమేష్, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, సురేష్ పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల

# సంక్షేమానికి ప్రాధాన్యత

### టిటిడి విశ్రాంత ఉద్యోగుల నూతనకార్యవర్గం ఎన్నిక



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం శనివారం ఎన్నికైంది.సంఘం అధ్యక్షుడు ప్రభాకరరెడ్డితోపాటు ఎన్నుకోబడిన నూతన కార్యవర్గం నాయకులు ప్రమాణాస్వీకారం చేశారు. టిటిడి జనరల్ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు (నోకేస్ట్ నోకేడర్) మునివెంకటరెడ్డి, సెక్రటరీ ఆఫ్ జనరల్ రామకృష్ణ, టిటిడి ఉద్యోగుల బ్యాంకు యూనియన్ అధ్యక్షుడు చీర్లకిరణ్, ఉపాధ్యక్షురాలు హేమలత, కోశాధికారి ఎల్ఎన్‌వి రవికుమార్, సంఘనాయకులు, సభ్యులు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిటిడి జనరల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ వైస్‌ప్రెసిడెంట్ హేమ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎంఎస్ రాయుడు, యువరాజ్, విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఎపిలో ఇల్లులేని పవన్ మంత్రులను తూలనాడడమా?

## ఘాటుగా ప్రశ్నించిన మంత్రి రోజా



**పగిడ్యాల, జులై 15, ప్రభాతవార్త:** ఎపిలో ఇల్లుకూడా లేని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ ఎంఎల్ఎలను, మంత్రులను సిఎంను సహితం ఎవడనీ మాట్లాడుతున్నాడనీ ఏమైనా సంస్కారంవుందా అనీ పర్యటక, సాంస్కృతిక, యువజనాభివృద్ధిశాఖ మంత్రి అర్‌కె రోజా అన్నారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఎపి శాప్ చైర్మెన్ బైరెడ్డి స్వగృహంలో శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి రోజా మాట్లాడుతూ ఏపిలో ఇల్లుకూడా లేనివాడు ఏమి మాట్లాడుతున్నాడనీ, 175 నియోజకవర్గాలో జనసేనకు అభ్యర్థులుకూడా లేరనీ, 2024రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీ అభ్యర్థులు 175 నియోజవార్గలో విజయకేతనం ఎగురవేయడం తధ్యమన్నారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడాబివృద్ధికోసం నిధులను కేటాయించడంతో పాటు ఇండోర్ స్టేడియంలను ఏర్పాటు చేశామనీ, అందుకు నిదర్శనం నందికొట్కూరు, పగిడ్యాలలో రెండు ఇండోర్‌స్టేడియంలు రూ.2.38కోట్లతో నిర్మాణంచేసి ప్రారంభించడం జరిగిందన్నారు. అంతేకాకుండా మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి వారి సిఎం ప్రైజ్‌మనీ ఇవ్వడం జరిగిం దన్నారు. రాష్ట్రస్థాయిలో క్రీడాపోటీలు నిర్వహించి సిఎం కప్ ప్రైజ్‌మని తిరుపతిలో క్రీడాకారులకు అందజేయడం జరిగిందన్నారు. క్రీడాకారులలో క్రీడా స్ఫూర్తితో రాష్ట్రవ్యాప్తంగా క్రీడా సంబరాలు నిర్వహించామన్నారు.

బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువకుడు ఏదైనా మంచి పనులు చేయాలనీ తపనకల్గిన యువకుడనీ కితాబు ఇచ్చారు. తనకు క్రీడలంటే ఎంతో ఇష్టమనీ, ఉభయుల సమన్వయంతో శక్తివంచనలేకుండా క్రీడాభివృద్ధికోసం కృషిచేస్తున్నామనీ మంత్రి రోజా అన్నారు. శాప్ చైర్మెన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సహంతో స్థానిక సంస్థలు, జెడ్పీటిసి, సర్పంచ్ ఎన్నికల్లో అభ్యర్థులను గెలిపించడం జరిగిందన్నారు. వందలాదిమందికి ఇళ్లపట్టాలు, ఇండోర్ స్టేడియం నిర్మాణానికి, అదేవిధంగా నియోజకవర్గంలోఅభివృద్ధి కోసం నిదులు మంజూరు చేసినందుకు సిఎంకు మంత్రి రోజాకు ధన్యవాదాలన్నారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీ నాయకులు డాక్టర్ బైరెడ్డి మల్లికార్జున రెడ్డి, జెడ్పీటీసి పుల్యాల దివ్య, మాజీ జెడ్పీటీసి పుల్యాల నాగిరెడ్డి, బంగా జెడ్పీటిసి జగదీశ్వరరెడ్డి, ఎంపిపి మండ్ల మల్లేశ్వరి, మండల ఉపాధ్యక్షురాలు పల్లె అరుణమ్మ, సర్పంచ్ పెరుమాల శేషన్న, మాజీ మార్కెట్ యార్డు చైర్మెన్ రామకృష్ణారెడ్డి,కాటంరామేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ మద్దిలేటి, నియోజకవర్గంలోని వైఎస్సార్సీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు, ముఖ్యంగా పెద్ద ఎత్తున మహిళలు పాల్గొనడం విశేషం.

# సిఐ తీరుపై మానవహక్కుల కమిషన్ సీరియస్



**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి అర్బన్ సిఐ అంజూ యాదవ్ వ్యవహారం, వ్యవహరించిన తీరు ప్రభుత్వాన్ని, పాలకులను ఇరకాటంలో పెట్టింది. ముందునుంచి కొన్ని వివాదాస్పద అంశాల్లో సిఐ అంజూ యాదవ్ కీలకంగా మారుతున్నారు. ముఖ్యంగా ఆమె 'చేయి చేసుకోవటం' ఇది మొదటి సారి కాదు. గతంలో ఓ హోటల్ వద్ద మహిళా యజమానిపై చేయి చేసుకోవటం ఆమె కాళ్లా వేళ్లా పడుతున్నా లాక్కుని రావటం సంచలనం సృష్టించగా బుధవారం ప్రశాంతంగా జనసేన నాయకులు ఆందోళనకు దిగగా వారిని అడ్డుకోవటం పోలీసు స్టేషన్‌కు తీసుకెళ్లటం జరిగింది. అయితే పోలీసు స్టేషన్ ఆవరణలోకి పార్టీ నాయకులు ప్రవేశించి మౌనంగా నిల్చుని ఉండగా స్టేషన్‌నుంచి సిఐ పరుగెత్తుకుంటూ వచ్చి కొట్టే సాయి అనే యువకుని చెంపలపై రెండు చేతులతో కొట్టడం చూపరులను కలచి వేసింది. ఓ పోలీస్ అధికారి ఇలా చేయటం సమంజసమా? అని నిర్ఘాంతపోయారు. అయితే ఈ సంఘటనపై పార్టీ నాయకులు పవన్ కల్యాణ్ స్పందించారు. తానే శ్రీకాళహస్తి వచ్చి పోలీసులతో తేల్చుకుంటానని ప్రకటించారు. అంతేకాక సోమవారం ఆయన తిరుపతి వచ్చి ఎస్‌పితో చర్చించుటకు ఖరారుచేసారు.

**స్పందించిన మానవ హక్కుల కమిషన్:**

శ్రీకాళహస్తిలో ప్రశాంతంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఆందోళన చేస్తున్న జనసేన పార్టీ నాయకులపై సిఐ అంజూయాదవ్ వ్యవహరించిన తీరు రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసు వ్యవస్థనే విమర్శల పాల్జేసింది.ఈ నేపథ్యంలో గతంలో కూడా వివాదాస్పదమైన సిఐ అంజూ యాదవ్‌కు సంబంధించి మానవ హక్కుల కమిషన్ సూమోటోగా తీసుకుంది. ఈ అంశంపై సిఐ నుంచి డివైయస్‌పి, ఎస్‌పి, రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులకు నోటీసులు జారి చేస్తూ సంజాయిషి ఇవ్వాలని ఆదేశించారు. మరి వివాదాస్పద పోలీసు అధికారి తీరుపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

# రేపు 'ఆణివార ఆస్థానం '

### నేడు విఐపి బ్రేక్‌సిఫార్సులేఖలు తీసుకోరు

**తిరుమల, జులై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల ఆలయంలో సోమవారం 'సాలకట్ల ఆణివార ఆస్థానం' నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో జరిగే కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జితబ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకారసేవలు రద్దుచేశారు. ఇదే సమయంలో విఐపి బ్రేక్ దర్శనాలను రద్దుచేసిన టిటిడి ఆదివారం ఎటువంటి సిఫార్సులేఖలు స్వీకరించబోమని తెలిపింది. భక్తులు ఈ విషయాన్ని గమనించి టిటిడికి సహకరించాలని కోరారు.

# పర్యవేక్షణ లోపం: భక్తులే హారతిచ్చే పరిస్థితి!

## వివాదస్పదమైన సాయిధరమ్‌తేజ్ హారతి



చెంగల్వరాయస్వామి ఆలయం వద్ద హారతులిస్తున్న సాయిధరమ్‌తేజ

**శ్రీకాళహస్తి, జులై 15 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయ పరిపాలనలో అడుగడుగునా నిర్లక్ష్యం, బాధ్యతా రాహిత్యం కళ్లకు కట్టినట్లు కనబడుతుంది. ఆలయంలో పర్యవేక్షణ లోపం సంప్రదాయాలు, ఆచారాలకు విఘాతంగా మారింది. ఓ భక్తుడు ఆలయంలో చెంగల్వరాయస్వామికి హారతి ఇచ్చాడంటే ఇక్కడ పని చేస్తున్న పూజారి ఏమైనట్లు అనేది చర్చనీయాంశంగా మారింది. ఆలయాధికారులు 'రాహుకేతుదోష నివారణ పూజల్లో ఆదాయాలనులెక్కించుకుంటున్నారు'తప్ప ఆలయంలో సంప్రదాయాలు ఆచారాలు సంస్కృతి ఏమౌతుందనే అంశం పట్టించుకోవటం లేదు.

శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి వారి గర్భాలయంలో స్వామి మూలవిరాట్టుకు అభిషేకాలను తాకి చేయరు. అంతేకాక ఇక్కడ కేవలం భరద్వాజ గోత్రీ కులే అభిషేకాలు నిర్వహిస్తారు. అభిషేకాలు దీక్షా గురుకుల్స్ ఉంటారు.వారే అభిషేకాలు జరుపుతారు. ఇక ఆలయంలోని ప్రతి పరివార దేవత వద్ద ఒక్కొక్క పూజారి ఉంటారు. వారే హారతులిస్తారు. అయితే శుక్రవారం సాయి ధరమ్‌తేజ శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చారు. ఆయన ఆకాశ వినాయకుని ఆలయం వద్దనుంచి చెంగల్వరాయ స్వామి ఆలయం వద్దకు వచ్చారు. అక్కడ స్వామి ఆలయం గడప వద్ద హారతి పళ్లెం ఉంది. దాంతో సినీనటుడు అత్యూత్సాహంతో హారతి పళ్లెంతో స్వామికి హారతి ఇచ్చారు. ఈ సమయంలో ధర్మకర్తల మండలి చైర్మెన్ కూడా ఉన్నారు.

## రామాయణ పారాయణంతో ధర్మం పెంపొందుతుంది

### పూర్ణాహుతితో ముగిసిన షోడశదినసుందరకాండ



**తిరుమల, జులై 15 ప్రభాతవార్తప్రతినిధి:** వాల్మీకి మహర్షి రచించిన రామాయణ మహాకాండను పారాయణం చేయడం వల్ల ధర్మం పెంపొందుతుందని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పేర్కొన్నారు. శనివారం ఉదయం వసంత మండపంలో జరిగిన షోడశదినసుందరకాండ పారాయణం ముగింపు సందర్భంగా పూర్ణాహుతితో రామాయణ పారాయణ యజ్ఞం ముగిసింది. అనంతరం ఇఒ ధర్మారెడ్డి మాట్లాడుతూ మూడు సంవత్సరాల క్రిందట ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి నుంచి ప్రపంచంలోని సర్వమానవాళిని, జీవరాశులను కాపాడాలని, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకుంటూ తిరుమలక్షేత్రంలో సుందరాకాండ, బాలాకాండ, అయోధ్యకాండ, యుద్ధకాండ, అరణ్యకాండ, కిష్కిందకాండ వంటి పారాయణ యజ్ఞాలను కోవిడ్ సమయంలో ప్రారంభించామని తెలిపారు. వాల్మీకి మహర్షి రచించిన ప్రతి శ్లోకాన్ని క్షుణ్ణంగా పద్యతాత్పర్యాలతో నాదానీరజనం వేదికగా పండితులతో కలసి వివరిస్తున్నామని, భక్తులందరూపారాయణ రికార్డింగ్స్‌ని, శ్లోకాలను వాటి తాత్పర్యాలను, పూజా విధానాన్ని ఎస్వీబీసీ వెబ్‌సైట్స్‌నుంచి డౌన్‌లోడ్ చేసుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఇఒ ధర్మారెడ్డి దంపతులుతో వేదపండితులు పూర్ణాహుతి వేదోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబిసి సిఇఒ షణ్ముఖ కుమార్, వేదవిద్యాపీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని, విజిఒ బాలిరెడ్డి, వేద పరిశోధక విద్యార్థులు,భక్తులు పాల్గొన్నారు.

# వరదలపై ముందస్తు చర్యలు తీసుకుంటాం

### గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుంటాం

### ప్రజా ప్రతినిధుల ద్వారా తెరపైకి అనేక సమస్యలు

### ఎయస్ఆర్ జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్



వరద సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జెసి జె శ్రీనివాస్

**చింతూరు జులై15 ప్రభాతవార్త:** గోదావరి-శబరి నదులకు వరదలు సంభవిస్తె ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ జె.శ్రీనివాస్ అన్నారు.చింతూరు ఐటిడిఎలో శనివారం నిర్వహించిన వరద సమీక్షా సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరైనారు.నాలుగు మండలాల నుంచి వరద సమీక్షా సమావేశానికి హాజరైన ప్రజా ప్రతినిధులు గత ఏడాది తమ తమ ప్రాంతాల్లో వరదల సమయంలో జరిగిన నష్టం,ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు,సర్వం వరద మయం కావటంతో కనీసం త్రాగటానికి కూడా మంచినీళ్ల తొరకని పరిస్థితి గురించి, అటువంటి పరిస్థితులు మళ్లి వరదల్లో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. అనేక చోట్ల పడవలు అందుబాటులో లేకపోవటం,ఒక వేళ అందుబాటులో ఉన్న డిజీల్ లేకపోవటం వంటి అనేక సమస్యలు ప్రజలను పట్టి పీడించాయని, చదవలవాడ పంచాయితీలో సకాలంలో వైద్యం అందక ఒక గర్భిణి ప్రాణాలు కోల్పోయిన ఘటనను చింతూరు జెడ్‌పిటిసి గుర్తు చేశారు.1986 తరువాత ఈ స్థాయిలో వరదలు రావటం గతఏడాది జరగటంతో అనేక గ్రామాలు నీటమునిగిపోయి, ఫ్లడ్ స్టాక్ పాయింట్లు నీటమునగటం, బఫర్ స్టాక్స్ మునిగిపోవటం వంటి ఘటనలు జరిగి ప్రజలు గుక్కెడు నీళ్లకోసం,పిరికెడు మెతుకుల కోసం అనేక మంది అవస్థలు పడ్డారని,వరద నీళ్లను తప్పని పరిస్థితుల్లో త్రాగి వ్యాధులభారిన పడ్డారని,మలేరియా వంటి వ్యాధులు సంభవిస్తె ఒక దశలో పారాసెట్‌మాల్ మాత్ర కూడా కొన్నిచోట్ల దొరకలేదని,అటువంటి పరిస్థితులు నేర్పిన అనుభవాలను దృష్టిలో పెట్టుకోని వరద ముప్పులేని ప్రాంతాల్లో బఫర్ స్టాక్స్ పెట్టుకోవటం,రహదారి సౌకర్యం కోల్పోయే ప్రాంతాల్లో ఉన్న పిహెచ్‌సిల్లో మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవటం, వరదల సమయంలలో పాముకాటుకు గురయ్యే అవకాశాలు ఉండడటంతో ఆ మందులు కూడా ఆసుపత్రుల్లో అందుబాటులో ఉంచుకోవాలని, ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి కంట్రిబోట్స్,లాంచీలు అందుబాటులో ఉండేలా చూడాలని ప్రజా ప్రతినిధులు తమకు ఎదురైన అనుభవాలను వరద సమీక్షా సమావేశంలో అధికారుల దృష్టికి తీసుకోని వెళ్ళారు.

దాంతో స్పందించిన అధికారులు తమకు అందిన సమాచారాన్ని భేరిజు వేసుకోని సమస్యలను ఉన్నతాధికారులకు ,ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి ముందస్తు చర్యలు తీసుకుంటామని హామి ఇచ్చారు. ముంపు ప్రాంతాల్లో నివశించేవారికి రెండు నెలల అడ్వాన్స్ రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు తెలిపారు.నాలుగు మండలాల పరిధిలోని మండల స్థాయి అధికారులు మండల స్థాయిలో వరద సమీక్షా సమావేశాన్ని ఏర్పాటుచేసుకోని వరదలు సంభవిస్తె ఎగువ ప్రాంతాలకు ప్రజలను తరలించి వారికి సౌకర్యాలు ఏర్పాటు చేయటం, వరదల సమాచారాన్ని ఎప్పటికప్పుడు తెలుకోని ప్రజలను అప్రమత్తం చేయటం,కమిటిలు ఏర్పాటు వంటివి ఏర్పాటు చేసుకోని ప్రజలకు ఇబ్బంది కలగకుండా, ప్రాణా,ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకునేలా అధికారులకు సూచనలు జారిచేశామని, మండల స్థాయిలోని రేషన్ డీలర్లు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడి, బోటు యజమాన్లు, ట్రాక్టర్ యజమానులతో సమావేశం ఏర్పాటుచేసుకోని ప్రజలకు అసౌకర్యం కలగకుండా చూడాలని ఆదేశించినట్టు ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరె,ఎయస్‌పి రోహిత్, డియఫ్‌వో పుష్ప సౌజన్యలతో పాటు నాలుగు మండలాల తాశీల్దార్లుల, యంపిడివోలు,జిసిసి అధికారులు, ఐసిడియస్, పంచాయితీ కార్యదర్శులు, వైద్యఆరోగ్యశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు హాజరైనారు.

# సినీ ఫక్కీలో ఉపాధ్యాయుడి హత్య

### నిందితుడి కోసం గాలిస్తున్న పోలీసులు

**విజయనగరం, జులై 15 ప్రభాతవార్త :** రాజాం మండల పరిధిలోని ఒమ్మి,కొత్తపేట జంక్షన్ వద్ద శనివారం ఉదయం ద్విచక్ర వాహనంపై రాజాం వస్తున్న తెర్లాం మండలం ఉద్దవోలు గ్రామానికి చెందిన వేగిరెడ్డి కృష్ణమూర్తి అనే వ్యక్తిని బొలెరో వాహనంతో ఢీ కొట్టాడు. అదే వాహనంతో ఈడ్చుకుని వెళ్లి కొన ఊపరితో కొట్టుమిట్టాడుతున్న కృష్ణమూర్తిని బొలెరో వాహన చోదకుడు కొట్టి హత్య చేసి పారిపోయాడంటూ ఆటో డ్రైవర్ రాము చూసి చెబుతున్నాడు. ఈయన గతంలో సర్పంచ్ పదవి చేపట్టి, ప్రస్తుతం ఉపాధ్యాయుడిగా కొనసాగుతున్నాడు. గ్రామంలో మంచికి మారుపేరుగా నిలిచాడని గ్రామస్తులు తెలిపారు. ఈయన ప్రస్తుతం రాజాం పట్టణ కేంద్రం గాంధీ నగర్‌లో నివాసం ఉంటున్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు హుటాహుటీన సంఘటన స్థలానికి చేరుకుని హత్య చేసిన బొలెరో వాహన డ్రైవర్‌ను పట్టుకుని అరెస్టు చేయాలంటూ రహదారులపై బైఠాయించారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ఈ విషయం తెలుసు కున్న పోలీసులు రంగ ప్రవేశం చేయడంతో ఈ విషయం సద్దుమణిగింది.

## ప్రభుత్వ వైద్యశాలల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల

# భర్తీకి నోటిఫికేషన్ జారీ

**విజయవాడ,జులై15,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని కీలక ప్రభుత్వ వైద్యశాలల్లో 41 స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ 590 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ఎపి మెడికల్ సర్వీసెస్ సర్వీసెస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్ర వైద్యశాఖలోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ) పరిధిలోకి ఈ పోస్టులు వస్తాయి. ఈ నెల 17 నుంచి వెబ్‌సైట్ ఆన్‌లైన్ అప్లికేషన్‌లు అందుబాటులో ఉంచుతారు.ఈ నెల 26 దరఖాస్తుకు చివరి గడువు,.ఇక ఓసీ అభ్యర్థులు రూ.1000, ఎస్సీ,ఎస్టీ,బిసి, ఇడబ్ల్యుఎస్, దివ్యాంగుల అభ్యర్థులు రూ.500లు చొప్పున దరఖాస్తు రుసుం చెల్లించాల్సి ఉంటుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఐదు కొత్త వైద్య కళాశాలలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీంతో పాటు కొత్తగా ఏర్పాటు చేసిన కడప మానసిక ఆరోగ్యవైద్యశాల, పలాస కిడ్నీ రీసెర్చ్ సెంటర్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల్లో వైద్య పోస్టుల భర్తీకి అనుమతులు వచ్చాయి.ఈ పోస్టులు భర్తీలో భాగంగా తాజా నోటిఫికేషన్ విడుదల చేసారు. ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టు కూడా ఖాళీగా ఉండకుండా చర్యలు తీసుకోవాలన్న సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా ఇప్పటికే వైద్య ఆరోగ్య శాఖ 50వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. అంతేకాకుండా ఇప్పటికి ఆయా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఖాళీలుగా ఉన్న పోస్టులను గుర్తించి వెంటవెంటనే భర్తీచేసే దిశలో వైద్యఆరోగ్యశాఖ చర్యలు తీసుకుంటుంది. ల్యాబ్‌లు, రేడియాలజీ విభాగాల్లో సాంకేతిక సిబ్బంది విషయంలో ఖాళీలను వెనువెంటనే భర్తీ చేయాలని నిర్ణయించింది.

# ప్రయోగం ముగిసింది.. ప్రయాణం మిగిలింది

భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్రకక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగి స్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైన ప్పటికీ దీన్ని 'భలేమంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రోకు ఈ మార్గాన్నే దగ్గరదారిగాభావించక తప్పదు. చంద్రయాన్-3 ఉప గ్రహంలోని ల్యాండర్, రోవర్‌లనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23లేదా 24తేదీలలో చంద్రుని దక్షిణధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తివిజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది.





**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి**

చంద్రయాన్-3 ఉపగ్రహ ప్రయోగం దిగ్విజయంగా ముగిసింది. ఇక దాని ప్రయాణం మిగిలి ఉంది. సుమారు మూడు లక్షల 84 వేల కిలోమీటర్ల దూరం చంద్రయానం జరగాల్సి ఉంది. 41 రోజుల తర్వాత జాబిలిపై పరిశోధనలకు సాఫ్ట్ ల్యాండింగ్ జరిగితే అంతర్జాతీయంగా మన ఇస్రోకు పెద్దపేరు వస్తుంది. గత వారంరోజులుగా భారత దేశంలోని అన్ని భాషల పత్రికలు, మీడియా, సోషల్ మీడియా అనే తేడాలేకుండా చంద్రయాన్-3 మీద ఎన్నో ఆసక్తికర కథనాలు ప్రచురించడం, చూపించడం, వినిపించడం జరిగింది. మన బాహుబలి రాకెట్ శుక్రవారం చంద్రయాన్-3ని కేవలం 16 నిమిషాల 6 సెకన్ల వ్యవధిలో పరిధిలోని అంతరిక్షంలోకి మోసుకెళ్లింది. భూమికి 170 కిలోమీటర్ల తక్కువ దూరం, 36,500 కిలోమీటర్ల ఎక్కువ దూరంలో నిర్దేశిత దీర్ఘ వృత్తాకార కక్ష్యలో ప్రవేశపెట్టింది. శ్రీహరికోట నుంచి ఉపగ్రహాలను మోసుకెళ్లిన రాకెట్లలో ఇది 89వది. ఎల్‌వీఎం3-ఎం4 పేరుతో ఈ బలశాలి అయిన రాకెట్‌ను ఇస్రోశాస్త్రవేత్తలు రూపొందించారు. అంతకుముందు జీఎస్‌ఎల్‌వీ మార్క్3 పేరుతో ఇదే తరహా రాకెట్లను మూడింటిని నిర్మించి ఉన్నారు. అయితే జీఎస్‌ఎల్‌వీ మార్క్2 పేరుతో కూడా నాలుగు దశలతో నిర్మించే ఇంకో తరహా రాకెట్ ఉన్న కారణంగా ఇస్రో జీఎస్‌ఎల్‌వీ మార్క్3 పేరును ఎల్‌వీఎం3-ఎం4గా మార్చింది. కొత్త సిరీస్‌లో నాలుగు బాహుబలి రాకెట్లు రూపొందించారు. ఇవన్నీ విజయవంతం అయ్యాయి. నాలుగు వేల టన్నుల బరువైన ఉపగ్రహాలను అంతరిక్షంలోకి అలవోకగా తీసుకెళ్లే సామర్థ్యం ఈ బాహుబలి రాకెట్లకుంది. చంద్రయాన్-3 ఉపగ్రహం కూడా దాదాపు అంతే బరువు కలిగి ఉంది. ఒక్క ఏడాది కాలంలోనే ఈ తరహా అతి బరువైన రాకెట్లను మూడింటిని విజయవంతంగా ప్రయోగించి ఇస్రో హ్యాట్రిక్ కొట్టింది. 642 టన్నుల బరువు కలిగిన ఈ రాకెట్లు పదేపదే నిర్మించడం అంత ఆషామాషీ కాదు. ఇందుకు 400 టన్నుల ఘన ఇంధనం, 110 టన్నుల ద్రవ ఇంధనం, 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం సమకూర్చుకోవాల్సి ఉంది. ఇందులో అతిశీతల క్రయోజనిక ఇంధనాన్ని అతిభద్రంగా శ్రీహరికోట రాకెట్ ప్రయోగ కేంద్రానికి తీసుకొచ్చి భద్రపరచాల్సి ఉంది. పైగా శాటిలైట్లలో అదనపు ఇంధనం తప్పనిసరి. చంద్రయాన్-3 ఉపగ్రహంలో అయితే దాని ప్రయాణం సుదీర్ఘకాలం జరగాల్సిన కారణంగా ఎక్కువ ఇంధనం ఏర్పాటు చేయక తప్పలేదు. భూమి నుంచి అంత రిక్షంలోకి కేవలం 16 నిమిషాల వ్యవధిలోనే వెళ్లిన ఉపగ్రహం భూభ్రమణం 24 రోజులు చేయాల్సి ఉంది. ఆ తర్వాత చంద్ర కక్ష్యలో 17రోజులు పరిభ్రమించాల్సి ఉంది. అనంతరం అసలు సిసలైన జాబిలి దక్షిణ ధ్రువంపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాల్సి ఉంది. ఇదంతా 41 రోజుల పరిశోధనలతో ముగిస్తారు. ఇస్రో శాస్త్రవేత్తలు ఇప్పటి నుంచే ఉపగ్రహాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకొని భూకేంద్రాల నుంచి దాని గమనాన్ని నిర్దేశిస్తున్నారు. ఇంత దూరం ఎంతో భారమైనప్పటికీ దీన్ని 'భలే మంచి చౌకబేరంగా' కొందరు శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు. ఇతర దేశాలు ఇంకా తక్కువ కాలంలోనే తమ ఉపగ్రహాలను చంద్రునిపైకి పంపుతున్నాయని కొందరు లెక్కలు తేలుస్తున్నప్పటికీ భారత్‌కు ఉన్న వనరులను బట్టి గ్రహాలపై పరిశోధనల్లో ఇప్పుడిప్పుడే వడివడిగా అడుగులు వేస్తున్న మన ఇస్రో ఈ మార్గాన్నే దగ్గర దారిగా భావించక తప్పదు.

చంద్రయాన్-3 ఉపగ్రహంలోని ల్యాండర్, రోవర్ అనే శక్తివంతమైన పరికరాలు ఆగస్టు 23 లేదా 24 తేదీలలో చంద్రుని దక్షిణ ధ్రువంపై క్షేమంగా దిగి 14రోజుల పాటు పరిశోధనలు జరపాల్సి ఉంది. వాస్తవానికి అది జరిగినప్పుడే మన ప్రయోగంలో పూర్తి విజయం సాధించినట్లు లెక్క వేయాల్సి ఉంది. అయితే ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యకు చేర్చిన క్షణాల్లోనే దేశ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఇస్రో శాస్త్రవేత్తల్లో ఉత్సాహం ఇనుమడించింది. ఈసారి గతంలోలాగా కాకుండా జాబిలిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని దేశ ప్రజల్లో గట్టి నమ్మకం ఏర్పడింది. శాస్త్రవేత్తలు కూడా ధీమాగా కనిపిస్తున్నారు. ఈ రాకెట్ ప్రయోగంతోనే తాము పూర్తి విజయం సాధించలేదని అటు శాస్త్రవేత్తలకు తెలుసు. ఇటు దేశ ప్రజలకూ తెలుసు. అయినప్పటికీ భారతదేశ ప్రజలు తొలిదశ చంద్రయానాన్ని అంటే మన బాహుబలి రాకెట్ ఘన విజయాన్ని చాలా గొప్పగా చెప్పుకున్నారు. అసలు ఈ ప్రయోగం వీక్షించడానికే పోటీలు పడ్డారు. షార్ వారు వీక్షకులను ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానిస్తే కేవలం గంటన్నర వ్యవధిలో 9వేల మందికి పైగా దరఖాస్తులు చేసుకున్నారు. దీనితో ఎన్నో వేలమంది ఔత్సాహికులు నిరాశ చెందక తప్పలేదు. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి దాకా దేశంలోని విభిన్న ప్రాంతాల ప్రజలు చంద్రయాన్‌ను వీక్షించడానికి దరఖాస్తులు చేసుకుంటే అంతేమంది శుక్రవారం తెల్లవారుజాము నుంచి షార్ మార్గంలో బారులు తీరారు. తెలుగు రాష్ట్రాల్లోనూ అటు శ్రీకాకుళం నుంచి అదిలాబాద్ దాకా ఉత్సాహంగా తరలివచ్చారు. ప్రయోగం సమయాన ఈలలు వేశారు. చప్పట్లు చరిచారు. కేరింతలు కొట్టారు. విజయవంతం కాగానే షార్ కేంద్రం ప్రధానగేటు వద్దకు వెళ్లి అక్కడున్న నమూనా రాకెట్ల చుట్టూ చేరి ఫొటోలు తీసుకున్నారు. సెల్ఫీలు దిగారు. అభివృద్ధి చెందిన పెద్దపెద్ద నగరాల నుంచి అత్యంత ఖరీదైన కార్లు తిరుపతి జిల్లా సూళ్లూరుపేట-శ్రీహరికోట మార్గంలో లెక్కకు మించి కనిపించాయి. చీమల బారుల్లా కార్లు నిండిపోయాయి. వచ్చిన వారంతా సాహో ఇస్రో.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో హోరెత్తించారు. గ్రహాల పరిశోధనలో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ అగ్ర రాజ్యాలకు ఏమాత్రం తీసిపోమని చంద్రయాన్ ద్వారా మరోసారి చాటి చెప్పాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ పరిశోధనలకు ఇప్పుడు బీజం పడలేదు. గతం లో ఇస్రో ఛైర్మన్లుగా పనిచేసిన ఎంతోమంది జాబిలి పరిశోధనలపై ఉత్సాహం చూపించారు. చంద్రయాన్-1ను ప్రయోగించినప్పుడు ఛైర్మన్‌గా మాధవన్ నాయర్ ఉన్నారు. చంద్రయాన్-2 ప్రయోగించినప్పుడు ఇస్రోఛైర్మన్‌కె. శివన్, ప్రస్తుతం చంద్రయాన్-3 ప్రయోగ సమయంలో ఎస్.సోమనాథ్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్నారు. వీరితో పాటు అంతరిక్ష పితామహుడు, దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ అంతరిక్ష పరిశోధనల్లో తన సహచర శాస్త్రవేత్తలను ఉత్సాహపరచడం కాకుండా సుదూరంగా ఉన్న గ్రహాలను కూడా శోధించాలని పిలుపునిచ్చారు. శ్రీహరికోట కేంద్రాన్ని అంతరిక్ష ప్రయోగ కేంద్రంగా గుర్తించిన విక్రమ్ సారాభాయ్, మొదట్లో ఈ ప్రాంత వాసులతో కలిసి తిరిగిన ఇస్రో ఛైర్మన్ ప్రొఫెసర్ సతీష్‌ధవన్ యుఆర్ రావు, డాక్టర్ కస్తూరి రంగన్, కె.రాధాకృష్ణన్, ఎఎస్ కిరణ్‌కుమార్ తదితరులు కూడా ఎప్పటికప్పుడు అంతరిక్షంలో మన అభివృద్ధిని ప్రపంచానికి చాటినవారే. శుక్రవారం ఈ రాకెట్ ప్రయోగ విజయం తర్వాత కేంద్రమంత్రి జితేంద్రసింగ్ శాస్త్రవేత్తలను అభినందించి కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష ప్రయోగాలపై చూపిస్తున్న శ్రద్ధాసక్తుల గురించి ప్రముఖంగా మాట్లాడారు. ఆగస్టు 23న ఈ సంబరాలు ద్విగుణీకృతం కావాలని ఆశిద్దాం. ●

# హింసావాదం!

పశ్చిమబెంగాల్

**ఎ.వి.వి ప్రసాద్**

భవిష్యత్తులో ఎన్నికల దృశ్యాలుఎంత భయంకరంగా ఉంటాయో చెప్పడానికి తాజా ఉదాహరణ పశ్చిమ బెంగాల్.అక్కడ జరిగినవి లోక్‌సభకో, అసెంబ్లీకో జరిగిన ఎన్నికలు కావు. గ్రామస్థాయిలోని పంచాయతి ఎన్నికలు. అంటే పార్టీల కంటె వ్యక్తుల పలుకుబడికే ప్రజలు ప్రాధాన్యమిస్తారు. కానీ పరిస్థితులు మారిపోయి, జాతీయ ఎన్నికలను తలపించేవిధంగా అవాంఛనీయ దృశ్యాలకు ఆలవాలం అవుతున్నాయి. ముఖ్యంగా హింసాకాండ అవధుల్లేకుండా పెరిగిపోతోంది.గతవారం కేవలం మూడురోజుల్లో దాదాపు 45 మంది వివిధ పార్టీల కార్యకర్తలు హింసాకాండలో మరణించారంటే, పరిస్థితులు ఎంతగా దిగజారాయో తెలుస్తుంది.తుపాకి పేలుళ్ల,బాంబుల మోతలు, పేలుడు పదార్థాల విస్ఫోటాలతో పోలింగ్ కేంద్రాలు దద్దరిల్లాయి. కొన్నిచోట్ల బ్యాలట్ బాక్స్‌లు ఎత్తుకుపోయారు. మరికొన్ని చోట్ల బ్యాలట్ పత్రాలను దగ్ధం చేశారు. గత శనివారం(8,జులై) పోలింగ్ సందర్భంగా ముర్షిదాబాద్, నాడియా, కూచ్‌బెహార్, దక్షిణ 24 పరగణాలు, ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో పెద్దఎత్తున హింసాత్మక ఘటనలు జరిగి దేశం అంతటి దృష్టిని ఆకర్షించాయి. విషయం తెలియగానే గవర్నర్ ఆనంద్ బోస్ స్వయంగా ఆయా ప్రాంతాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. ఎవరు ఎందుకు ఆ హింసాకాండకు పాల్పడుతున్నారో ఎవరికీ తెలియదు. మరణించిన కార్యకర్తల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి) తోపాటు, కాంగ్రెస్, సిపిఎం, ఐఎస్‌ఎఫ్ వారు కూడా ఉన్నారు. కూచ్‌బెహార్ జిల్లాలో తొలుత ఘర్షణలు తలెత్తి, అవి హింసాత్మకంగా మారడంతో బిజెపికి చెందిన ఓ పోలింగ్ ఏజెంట్ మరణించాడు. అది తెలియగానే అనేక ప్రాంతాల్లో ఒక్కసారిగా జ్వాలలు రేగాయి. మూడంచెలున్న పంచాయతీల్లో 73,887 సీట్లకు ఎన్నికలు జరిగాయి. రెండు లక్షల మంది అభ్యర్థులు పోటీపడ్డారు. అసలు ఎన్నికలు జరుగుతున్నాయనే విషయమే తెలియకుండా జరగవలసిన చోట ఇంత హింసాకాండ జరిగిందంటే, అంతమంది మరణించారంటే ఆ పాపం ఎవరిదనాలి? అన్ని పార్టీలు అందుకు బాధ్యత వహించవలసిందే. కేంద్ర బలగాలు కూడా పెద్దఎత్తునే మొహరించాయి. స్థానిక ఎన్నికల కోసం కేంద్రబలగాలు వచ్చాయంటేనేదానిలో అనుమానించవలసిన అంశాలు ఏవో ఉన్నాయనిపించింది. చివరికి అదే జరిగింది. ప్రతిపక్షాలు వెంటనే రాష్ట్రపతి పాలనను డిమాండ్ చేశాయి. అయితేతప్పు అధికారపక్షానిదే అనికూడా చెప్పలేం. ఎందుకంటే ఆపార్టీ కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలోనే ప్రాణాలు కోల్పోయారు. అంటే ప్రతిపక్షాలు కూడా భారీగా హింసాకాండకు పాల్పడినట్లే కదా! పోలింగ్ కేంద్రాల వద్ద కార్యకర్తల తలలుపగిలాయంటే అది ఎంతటి దారుణమైన పరిస్థితితో అర్థమవుతుంది. జిల్లా పరిషత్‌లు, పంచాయత్‌సమితులు, గ్రామపంచాయత్‌లుమూడు అంచెలుగా ఉన్న స్థానిక సంస్థలకు చాలా ప్రశాంతంగా ఎన్నికలు జరిగిపోతుంటాయి. కానీ లోక్‌సభ ఎన్నికలు మరికొన్ని నెలల్లోనే జరుగుతుండడంతో ఈ స్థానిక ఎన్నికలను కూడా పార్టీలుప్రతిష్టాత్మకంగా తీసుకొని తాడోపేడో నిర్ణయించుకోవాలని భావించినట్లుగా కనిపిస్తుంది. 2013లో జరిగిన పంచాయత్ ఎన్నికల్లో అడ్రస్‌లేని బిజెపికి 2018 ఎన్నికలొచ్చేసరికి ఓటుబ్యాంక్ గణనీయంగానే పెరిగింది. సిపిఎంను పక్కకు నెట్టి, రెండోస్థానంలోకి వచ్చింది. అప్పటి నుంచి అధికార పార్టీకి సమఉజ్జీ కావడానికి బిజెపి ఎన్నిప్రయత్నాలు చేయాలో అన్ని చేస్తోంది.దాదాపు పన్నెండేళ్లుగా అధికారం చెలాయిస్తున్న టిఎంసి తన మొదటిస్థానం జారిపోకుండా ఉండడానికి ఎన్నితిప్పలు పడాలో అన్నీపడుతోంది.ఈఎన్నికలలో తృణమూల్ స్థానం పదిలంగానే ఉన్నా, బిజెపి మరింత ముందుకు వెళ్లింది. టిఎంసికి మూడింట రెండువంతుల పంచాయతులు లభించాయిగాని,దాదాపు 80శాతం సీట్లలో బిజెపిచాలా దగ్గరగా వచ్చింది. రాష్ట్రంలోని 42 లోక్‌సభనియోజకవర్గాలలో 12 చోట్ల బిజెపి ఆధిక్యత సాధించే స్థితికి వచ్చింది. 34 సీట్ల పరిధిలో ఆధిక్యత సాధించాలన్నది టిఎంసి లక్ష్యం. అయితే ఆ లక్ష్యానికి గండిపడేసరికి అసహనం కట్టలు తెంచుకొంది. అందుకేనేమో! ఫలితాలు వెలువడిన తర్వాత కూడా హింసాకాండ కొనసాగుతూనే ఉంది. గెలుపొందిన ఓ కాంగ్రెస్ అభ్యర్థి తన గ్రామం నుంచి మరోరాష్ట్రానికి వెళ్లిపోతూ 'ఇప్పట్లో ఇక్కడకు రాలేం, వచ్చిఉండలేం' అని వ్యాఖ్యానించాడంటే ఎంతటిదుర్భరమైన వాతావరణాన్ని ఈ పంచాయత్ ఎన్నికలు సృష్టించాయో అర్థమవుతుంది. పార్టీలు రానున్న లోక్‌సభ ఎన్నికలకు ఈ ఎన్నికలను ఒక 'పరీక్ష'గా భావించడం వల్లనే ఇంతటి దారుణమైన పరిస్థితులు నెలకొన్నట్లు కనిపిస్తుంది. 2021అసెంబ్లీ ఎన్నికలకు ప్రధాని మోడీ విస్తృతంగా ప్రచారం చేసినా, టిఎంసి అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. అప్పటి నుంచి ఆ రెండు పార్టీల మధ్యఘర్షణ వాతావరణం మరింత పెరిగింది. రాష్ట్రప్రభుత్వ అవినీతిపై ఆరోపణలు ఎక్కువయ్యాయి. ఎఫ్‌ఎస్‌సి, బొగ్గుస్మగ్లింగ్ కేసుల్లో పలువురు టిఎంసి నేతలు అరెస్టయ్యారు కూడా. ముఖ్యమంత్రి మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై సిబిఐ గురి పెట్టింది. ఈ ఘర్షణవాతావరణం మధ్యపంచాయత్ ఎన్నికలు రావ డంతో వాటిలో కూడా అదే హింస ప్రజ్వరిల్లింది.పోలింగ్ రోజునేకాదు, తర్వాత కౌంటింగ్ కేంద్రాల వద్ద కూడా పేలుళ్లు సంభవించా యి.ఈ ఎన్నికలలో గెలుపు, ఓటములు జాతీయ ఎన్నికలపై ప్రభావం చూపినా, చూపకపోయినా ఇవి వినిపించిన హింసాత్మక సందేశాన్ని మాత్రం అన్నిపార్టీలు,ప్రజలు ఖండించవలసిందే. అవి పంచాయతి ఎన్నికలైనా, జాతీయ ఎన్నికలైనా ఎన్నికలెప్పుడూ హింసాత్మకం కాకూడదు. ప్రజాస్వామ్యాన్ని బూడిద కానివ్వకూడదు. అన్ని పార్టీల నేతలు 'హింసకు పాల్పడం' అని ప్రతిజ్ఞ చేస్తేనే ఓటు ప్రాణంతో నిలబడుతుంది. ●



హింసాకాండ

# మాజీ ప్రధానికి 'రోబోడెట్' అప్రతిష్ట!

ఆస్ట్రేలియా

**గన్ని మోహన్**

ప్రపంచంలోని ఏదేశంలో చూసినా సంక్షేమ పథకాలను భారీగా అమలు చేసి ప్రజల ఆదరణను పెంచుకోవాలని తద్వారా భవిష్యత్తు ఎన్నికల్లో సైతం భారీఎత్తున లబ్ధిపొందాలని అధికారంలో ఉన్నపార్టీలు, ప్రభుత్వాలు కృషి చేస్తుంటాయి. కొన్ని అయితే లెక్కకు మించిన సంక్షేమపథకాలు అమలు చేస్తాయి. మరికొన్ని భారీ మొత్తంలో అనుచిత లబ్ధిని చేకూర్చేందుకుసైతం వెనుకాడవు. ప్రపంచంలో ఏఒక్క అగ్రరాజ్యంచూసినా ఇలాంటి అనుచిత లబ్ధిని చేకూర్చడంలో ముందుకుపోతున్నాయి. కేవలం ఓటుబ్యాంకుకోసమే ఈ రాజకీయ పథకాలన్నీ వెలుగులోకి వస్తుంటే ఒక్క ఆస్ట్రేలియాలో మాత్రం విచిత్రమైన కార్యాచరణ అమలు చేసింది. సంక్షేమపథకాలు పొందిన లబ్ధిదారులు ప్రభుత్వానికి తిరిగి సొమ్ములు చెల్లించేయాల్సిందేనంటూ డిమాండ్ నోటీసులు పంపించి అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఆస్ట్రేలియాలో భారీ ఎత్తున కొనసాగిన ఈ నోటీసుల వ్యవహారాన్ని రోబోడెట్‌గా పిలుస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో లబ్ధిదారులు అనుచిత ప్రయోజనాలు పొందారనికాబట్టి ఆ సొమ్ము అంతా కూడా తిరిగి చెల్లించాలని నోటీసులు జారీ అయ్యాయి. అనుచిత లబ్ధిని పొందినట్లు నిర్ధారించిన మొత్తం చెల్లించాలని నోటీసుఇస్తే పర్వాలేదని అయితే ఏకంగా సంక్షేమ పథకం కింద ఇచ్చిన సొమ్మును మొత్తం చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడంతో ప్రజలు బెంబేలెత్తిపోయారు. కొందరు ఆత్మహత్యల పాలయ్యారు. మరికొందరు దేశం వీడి పారిపోయే పరిస్థితులు తలెత్తాయి. ఆస్ట్రేలియాలో సుమారు ఐదు లక్షలమందికిపైగా ఈరోబోడెట్ నోటీసులు అందుకున్న వారిలో ఉన్నారు.ఆల్గోరిథమ్ వ్యవస్థలో లోపాల కారణంగా ప్రజలకు ఈ నోటీసులు అందాయని, వేల డాలర్లను ఆసీస్‌ప్రభుత్వానికి చెల్లించాలని వాటిలో ఉంది. 2016 నుంచే ఈ పథకాన్ని అమలుచేస్తున్నారు. సుమారు ఐదులక్షలమంది ఇపుడు 11.6 మిలియన్ డాలర్ల మేర పొందినప్రయోజనాలను వెనక్కు చెల్లించాలన్న నోటీసులు చూస్తే లబ్ధిదారులు బెంబేలెత్తిపోయారు. చట్టవ్యతిరేకమైన రోబోడెట్ స్కీం ద్వారా అనుచిత లబ్ధిని పొందారని రాయల్‌కమిషన్‌సైతం నివేదిక ఇచ్చింది. సుమారు 990 పేజీల నివేదికలో ఆనాటిప్రధాని స్కాట్ మారిసన్ పర్యవేక్షించిన సామాజిక సంక్షేమశాఖనుంచే అమలుకావడం మాజీ ప్రధాని ఈనోటీసులను లక్ష్యపెట్టకపోవడం,స్కీంలో ఉన్న లొసుగులను పరిశీలించకపోవడంతో ఇపుడు ఐదు లక్షలమందిపై ఈ భారం పడుతోంది. అయితే తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ ఒక్క మాటగా ఖండించి స్కాట్ చేతులు దులిపేసుకున్నారు. తనశాఖలోని అధికారులు ఇచ్చిన నివేదికలు, సిఫారసుల ప్రకారమే తాను సంతకాలుచేసానని, అప్పుడే ఈస్కీం అమలు సాధ్యం కాదని చెపితే నిలిపివేసేందుకు వెనుకాడేవాడిని కాదంటూ మాజీ ప్రధాని తననుతాను సమర్థించుకునే ప్రయత్నంచేసారు. అయితే విచారణ జరిపిన రాయల్ కమిషన్ మాత్రం తననివేదికలో మాజీ ప్రధాని వైఫల్యాన్ని ఎత్తిచూపించింది. డన్‌అండ్‌బ్రాడ్‌స్ట్రీట్, నౌ ఇల్లియన్, ఆస్ట్రేలియన్ రిసీవబుల్స్,సంస్థలకు ఇందుకోసం 11.6 మిలియన్ డాలర్లు ఫెడరల్ ప్రభుత్వం చెల్లింపులు చేసిందని సమాచారం. మిలియన్లకొద్దీ డాలర్లను పన్నులరూపంలో ప్రజలు చెల్లించిన సొమ్మును దుర్వినియోగంచేసారని ప్రతిపక్షాలకు ఇపుడు రోబోడెట్ బ్రహ్మాస్త్రంగా మారింది.పైగా కొన్ని వారాలు మాత్రమే గడువు ఇచ్చి మొత్తం తిరిగి జమచేయాలన్న ఆదేశాలతో లబ్ధిపొందిన ప్రజలు ఎంతో అవమానంగా భావించారు.ఈ కుంభకోణంపై ఆస్ట్రేలియాలోని అత్యున్నత విచారణసంస్థ రాయల్‌కమిషన్ విచారణజరిపి తుదినివేదికను ఈ వారంలోనే అందచేసింది.ఈ స్కీం అత్యంత ఖరీదైన వైఫల్యంగా అభివర్ణించింది. సుమారు 11 నెలలపాటు విచారించి వందలమందినుంచి సమాచారం సేకరించి 990పేజీల నివేదికలను అందచేసింది. ఈ స్కీంకారణంగానే రోబోడెట్ లబ్ధిదారులుగా భావిస్తున్న ముగ్గురు ఆత్మహత్యలుచేసుకున్నట్లు వారి తల్లితండ్రులు కమిషన్‌కు వాంగ్మూలం కూడా ఇచ్చారు. ఒక్కొక్కరు 11 వేలఆస్ట్రేలియా డాలర్లు తిరిగి చెల్లించాలంటూ నోటీసులు అందుకున్నారు.ఈ పథకాన్ని కూడా మాజీ ప్రధాని స్కాట్‌మారిసన్ ప్రభుత్వం తీసుకువచ్చింది. పైగా ఈ స్కీం ఆమలుకు చట్టసభల ఆమోదం అవసరంలేదని ఆనాటిప్రధాని సభను తప్పుదోవపట్టించారని రాయల్‌కమిషన్ విచారణలో పేర్కొంది. ఒక సంక్షేమ విధానాన్ని రాజకీయం చేయడంవల్ల అప్పటికే సంక్షేమపథకాల లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఆత్మన్యూనత భావనను మరింత పెంచినట్లయిందని రాయల్ కమిషన్ కమిషనర్ హోమ్స్ చెప్పారు. ఇకఎలాగైనా తమకు ఎదురైన పరిస్థితిని అధిగమించాలని కొందరు 2019లో ఫెడరల్ కోర్టును ఆశ్రయించారు. కోర్టు తన విచారణలో ఇది చట్టవిరుద్ధమని తేల్చడంతో ఆనాటి స్కాట్ మారిసన్ ప్రభుత్వం ఈ కార్యాచరణకు ముగింపు పలికింది. అంతేకాదు కొందరు బాధితులకు 70 కోట్లకుపైగా ఆస్ట్రేలియా డాలర్లను పరిహారంగా అందచేసింది. ఇలా నష్టపరిహారం కోరుతూ చాలామంది బాధితులు వేసిన కేసులను పరిష్కరించి ప్రభుత్వ పెద్దలు చెల్లింపులు జరిపారు. అందుకే ఆర్థికరంగనిపుణులు, సామాజిక వేత్తలు, సమాజాన్ని ఔపోసన పట్టిన మేధావులు ఊరికే చెప్పరని, ఆచరణకు, అమలుకు సాధ్యంకాని పథకాలను నెత్తినవేసుకుని ఆపై విచారించడం, లేదా చేతులెత్తేయడం ప్రజావ్యతిరేక చర్యలకిందకే వస్తాయని అన్నారు. ఇపుడు ఆస్ట్రేలియా ప్రభుత్వం గొప్పలకుపోయి అలవికాని సంక్షేమ పథకాన్ని అమలుచేసి అనుచితలబ్ధిని పొందారని తిరిగి ప్రభుత్వానికి చెల్లించాలంటూ నోటీసులు జారీచేయడం అంటే ప్రజలను అవమానపరచడమే. అంతేకాకుండా రాజకీయంగా కూడా ఆ పాలకపార్టీ చరమాంకంలోకి చేరినట్లే భావించాలి. ఇపుడు ఆస్ట్రేలియాలో మాజీ ప్రధాని పరిస్థితి ఇదేనని ఖచ్చితంగా చెప్పవచ్చు. ●



స్కాట్‌మారిసన్

# సంక్షోభంలో గ్రామీణ పాడి రైతులు!

**బొల్లిముంత సాంబశివరావు**

ప్రపంచంలో ఏ దేశం కన్నా భారతదేశానికి పాడి పరిశ్రమ ప్రాణప్రదమైనది.పేద రైతులకు, భూమి లేని గ్రామీణ పేదలకు పాడిద్వారా వచ్చే దినసరి ఆదాయం కుటుంబానికి భరోసాగా ఉంటుంది. దేశంలోని 15 కోట్ల మంది చిన్నరైతులు, పాల సహకార సంఘాలు,చిన్న చితక పాల వ్యాపారుల సమూహాలు వీళ్లందరి కృషివల్ల భారతదేశం పాలఉత్పత్తిలో స్వయంసమృద్ధి సాధించి ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి దేశంగా ఎదిగింది. ఇంతటి ప్రసిద్ధి పొందిన పాడి పరిశ్రమ నేడు సంక్షోభంలోపడి పాడి రైతులకు నష్టదాయకంగా మారటానికి కారణమేమిటి? దాదాపు 1966 వరకు పశుపోషణ అనేది గృహ వినియోగంగా ఉండేది. వ్యవసాయ కూలీలతో సహా గ్రామీణ ప్రాంతంలో ప్రతి కుటుంబానికి కనీసం ఒక పాడి గేదె ఉండేది. పశుగ్రాస సమస్యల ఉండేదికాదు. పశువుల మేతకోసం ప్రతి రైతు కొంత భూమిని కేటాయించేవారు. రెండవ పంటగా వేసిన మినుము, పెసర చేలల్లో ఒద పచ్చిగడ్డిరూపంలో విస్తారంగా లభించేది. వ్యవసాయ కూలీలు కూడా రైతుల పొలంలో పనులు చేసి వచ్చేటప్పుడు పశువులకు పచ్చిగడ్డి తీసుకువెళ్లేవారు. పాలు అమ్మకం సరుకుగా కాక,కుటుంబ ఆహార అవసరాలకు ఉపయోగించేవారు. పెరుగు,మజ్జిగ,నెయ్యి ఆహారంలో తీసుకునేవారు. చుట్టుపక్కల వాళ్లకు కూడా మజ్జిగ ఇచ్చేవారు. పండగల సందర్భంలో పాలు కూడా ఇచ్చేవారు. ఆ విధంగా పాడి అనేది గ్రామీణ ప్రజల అవసరాలను తీర్చేది. పాలకుల ఆర్థిక విధానాల ఫలితంగా కుటుంబ ఖర్చులు పెరిగి పాలద్వారా కొంత ఆదాయం పొందేందుకు చిలికిన వెన్నను స్థానిక వ్యాపారులకు అమ్మటం ప్రారంభించారు. దాని ద్వారా వచ్చే ఆదాయం కుటుంబాలకు ఆసరాగా ఉండేది. ఈ క్రమంలో కొందరు స్థానికంగా రైతాంగం నుంచి పాలను సేకరించి పట్టణ ప్రజలకు విక్రయించేవారు. ఆ విధంగా రైతాంగం పాల అమ్మకం ప్రారంభించారు. క్రమంగా గ్రామాల్లో పాలసహకార సొసైటీలు ఏర్పడ్డాయి. బ్రిటిష్ వలస పాలనలో 1919లో మొదటిసారి పాడి పశువులు లెక్కలు జరిగాయి. 1920లో భారతదేశంలో ఆధునిక పాల ప్రాసెసింగ్, మార్కెటింగ్ సాంకేతికాలు ప్రవేశపెట్టబడ్డాయి. 1937లో వెలువరించిన ఒక నివేదిక దేశంలో పాలవినియోగం రేటును సూచించింది. దాని ప్రకారం 200 గ్రాముల తలసరి వినియోగంగా ఉంది. గ్రామస్థాయి సహకార సంఘాలు,(ప్రాథమిక ఉత్పత్తి దారులు) జిల్లాస్థాయి సహకార ఉత్పత్తి దారుల సంఘాలతో కూడిన మూడు- స్థాయి సంస్థాగత నిర్మాణం, మార్కెటింగ్ కోసం రాష్ట్ర స్థాయి సమాఖ్యలు, ఈ నమూనా గుజరాత్‌లోని ఆనంద్‌లో 1946లో ప్రారంభించబడింది. ఇది దేశవ్యాప్తంగా ఆమోదించబడింది. ఫలితంగా వ్యాపారం కోసం పాల సేకరణ ప్రారంభమైనది. అధికార మార్పిడి తర్వాత పాలరైతుల్లో గూడుకట్టుకున్న అసంతృప్తినిగమనించి దేశ పాలకులు నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు 1965లో స్థాపించబడింది. ఇది 1969-70లో ఆపరేషన్ ఫ్లడ్‌ను ప్రారంభించింది. సహకార సంఘాలను ఉపయోగించి పాడి పరిశ్రమను ఆధునీకరించడం,అభివృద్ధి చేయడం లక్ష్యంగా ప్రకటించింది. అనేక రాష్ట్రాల్లో జిల్లాస్థాయి పాల డెయిరీ సహకార సంఘాలు ఏర్పడ్డాయి. గుజరాత్‌లో అమూల్, కర్ణాటకలో నందిని, కేరళలో మిల్మా, తెలంగాణలో విజయా డెయిరీ, ఆంధ్రప్రదేశ్‌లో విశాఖ డెయిరీ, కాళహస్తి కో ఆపరేటివ్ సొసైటీవ్యవస్థీకృత డైరీలుగా పాలుసేకరించి విక్రయించాయి. ప్రతి జిల్లాలోనూ జిల్లాస్థాయి డైరీలకు లోబడి అత్యధిక గ్రామాల్లో పాలసేకరణ సొసైటీలున్నాయి.భారతదేశంలో నేడు 1,85,903 పాల సహకార సంఘాలు పనిచేస్తున్నట్లు లెక్కలు తెలుపుతున్నాయి. వీటిల్లో 32 వేల సహకార సంఘాలను మహిళలే నిర్వహిస్తున్నట్లు చెబుతున్నారు.ఇవికాక 210 సహకార పాల డెయిరీలు, 9 పెద్దపాల ఉత్పత్తిదారుల కంపెనీలున్నాయి.2019 గణన ప్రకారం భారతదేశంలో 19,20,49 వేల పశువులు ఉంటే అందులో 10,90,85వవేల గేదెలు ఉన్నాయి. పాల ఉత్పత్తిలో సగంపైనా గేదెల నుంచే జరుగుతున్నది. పాలఉత్పత్తి లెక్కలు వాస్తవ విరుద్ధంగా ఉన్నాయి. 2020-21 వార్షిక సంవత్సరంలో దేశం మొత్తం మీద 209.96 కోట్ల టన్నుల పాల ఉత్పత్తి జరిగిందని కేంద్ర ప్రభుత్వం ఎకనామిక్ సర్వే 2021-22 తెలిపింది. భారత దేశంలో రోజుకు 14 కోట్ల లీటర్లపాలు ఉత్పత్తి జరుగుతుంటే, 50 కోట్ల లీటర్ల పాలు అమ్ముతున్నట్లు సోషల్ మీడియాలో పోస్టు షేర్ అయింది. అంటే 36 కోట్ల లీటర్లపాలు కల్తీవన్నది అర్థమవుతుంది. కల్తీపాల వల్ల ప్రమాదకర జబ్బులకు ప్రజలు



లోనవుతారు. ఒకప్పుడు పాల ఉత్పత్తి రైతాంగం ఆధీనంలో ఉండేది. నేడు సంపన్నవర్గాల చేతుల్లోకి వెళ్లింది. సాంప్రదాయ గేదెల,ఆవుల స్థానంలో హైబ్రీడ్ గేదెలు,ఆవులు దిగుమతి అయ్యాయి. ఒక్కో గేదెధర 30నుంచి 40వేలకుపైగా ధర ఉంది. ఇంత ధరపెట్టి పేద, మధ్యతరగతి రైతులు గేదెలను కొనలేని పరిస్థితి ఏర్పడింది. అప్పుచేసి కొన్నా దాని పోషణ భారంగా మారింది. వ్యవసాయంలో వచ్చిన మార్పులవలన వీరికి పశుగ్రాసం సమస్యగా మారింది. విదేశాల నుంచి దిగుమతి అయిన జబ్బులతో గేదె చనిపోతే చేసిన అప్పుతీర్చడం రైతుకు గగనమై ఉన్న కొద్దిపాటి ఆస్తులు అమ్మాల్సి వస్తున్నది. ఇలాంటి పరిస్థితుల్లో పేద, మధ్య తరగతి రైతులు పశుపోషణకు దూరమవుతున్నారు. సంపన్న వర్గాలు ఒక పరిశ్రమగా గేదెలు, ఆవులు కొనుగోలు చేసి వాటి కోసం షెడ్లు నిర్మించి పాలఉత్పత్తుల ద్వారా లాభాలు గడిస్తున్నారు. దేశ పాల ఉత్పత్తిలో వీరిదే ప్రధాన భాగంగా ఉంది. ఈ విధంగా పాల ఉత్పత్తి రైతుల చేతుల నుంచి వీరి చేతుల్లోకి పోయింది. గ్రామాల్లో కూడా కొన్ని పెద్ద రైతుల కుటుంబాలు మాత్రమే గేదెల పెంపకం చేస్తున్నాయి. గ్రామీణ చిన్న రైతులకు పాల ద్వారా వచ్చే ఆదాయం గిట్టుబాటు కావడం లేదు. పశుగ్రాసం కొరతతో గేదెలకు ఇతర దాణాలు పెట్టాల్సి వస్తుంది. అందుకు అవసరమైన మొక్కజొన్న, జొన్న, బియ్యం ధరలు విపరీతంగా పెరగడంతో పశుపోషణ ఖర్చుబాగా పెరిగింది. అందుకు అనుగుణంగా పాలదిగుబడులు రాకపోవడం,పాలకేంద్రాల్లో వెన్నశాతాన్ని బట్టిపాలకు ధర నిర్ణయించడం వలన లీటరకు 50 రూపాయలకు మించి లభించకపోవడంతో రైతులకు దాణా ఖర్చులు కూడా రావడం గగనమవుతున్నది.పశుపోషణ నష్టదాయకంగా మారింది. రంగనాథన్ కమిటీ సిఫార్సులకు అనుగుణంగా పాల ద్వారా వచ్చే ఆదాయంలో రైతులకు 70 శాతం డెయిరీల నిర్వహణకు 30 శాతం కేటాయించినప్పుడే పశుపోషణ చేయగలమని రైతులు చెబుతున్నారు.పాల ఉత్పత్తుల్లో స్వయం సమృద్ధి సాధించి దేశీయ ఆదాయంలో నాలుగు శాతం భాగం పంచుకొన్ని పాడి పరిశ్రమ నేడు తీవ్రసంక్షోభంలో ఎందుకు ఉన్నది అనేదానికి సమాధానం పాలకుల విధానాలని సమాధానం వస్తుంది. ప్రజల అవసరాలకు సరిపడా దేశంలో పాల ఉత్పత్తులు పెంచేవిధానాలు అమలు జరపకుండా వాటిని పెద్దఎత్తున దిగుమతి చేసుకుంటున్నారు. అందుకోసం 2020లో మిల్క్‌పౌడర్, కొన్నిపాల వస్తువులు దిగుమతికి సంబంధించి వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖ నోటిఫికేషన్ విడుదలచేసింది. పదివేల మెట్రిక్ టన్నుల దిగుమతికి అనుమతించింది. 2014-15లో స్కిండ్ మిల్క్‌పౌడర్ నుండి పాలనుతయారు చేయడానికి అవసరమైన వెన్నకొవ్వును యూరోపియన్ యూనియన్, అమెరికాల నుంచి తక్కువ ధరకు పెద్ద ఎత్తున దిగుమతి జరిగింది. ఈ దిగుమతులు 25వేల నుంచి 7,04,167 కిలోలు పెరిగింది. ఇదే కాలంలో భారతదేశంలోని వెన్నకొవ్వు ఎగుమతి 2014లో 20లక్షల కిలోలుండగా 2016 నాటికి దాదాపు జీరోకు చేరింది. దిగుమతుల ఫలితంగా దేశంలో వెన్నకొవ్వు నిల్వలు అమ్ముడు కాకుండా పేరుకుపోయాయి. అమెరికా, యూరోపియన్ యూనియన్,న్యూజిలాండ్ దేశాలు అంతర్జాతీయ మార్కెట్లో పుష్కలంగా తక్కువ ధరకు పాలు విక్రయిస్తున్నాయి.ఈ దేశాల భాగస్వామ్యం ప్రపంచ మార్కెట్‌ను స్వాధీనం చేసుకుంటున్నాయి. ఈ దేశాల రైతులకు పెద్దఎత్తున సహకారం అందుతున్నది. భారత పాడి రైతులకు అటువంటి సహాయం అందటంలేదు. ఫలితంగా భారత పాల ఉత్పత్తులు అమ్ముడుపోక పేరుకుపోతున్నాయి. దీనికితోడు భారత పాలరంగంలోకి ప్రైవేట్ సంస్థల ప్రవేశంతో దేశపాడి రంగం తీవ్ర సంక్షోభంలో పడింది. దీనికి మోడీప్రభుత్వం మరింత ఆజ్యంపోసేలా పాల ఉత్పత్తులపై 5 నుంచి 18శాతం పెంచాలని నిర్ణయించడంతో వాటి ధరలు పెరిగి కొనుగోళ్లు తగ్గనున్నాయి. పాలకుల విధానాల ఫలితంగా దేశంలోరాష్ట్రంలో అనేక పాలసంఘాలు మూతపడ్డాయి. ఫలితంగా 60వేలపాల ఉత్పత్తిదారులు సంక్షోభంలో పడ్డారు. దేశంలోనే అతిపెద్దదైన చిత్తూరులోని మూతపడిన విజయాడెయిరీని జగన్మోహన్‌రెడ్డి సహకార డెయిరీ నుంచి కార్పొరేట్ స్థాయికి ఎదిగిన అమూల్ డెయిరీ సంస్థకు 99 సంవత్సరాల లీజుకు కట్టబెట్టాడు. వేల కోట్ల విలువగల మిషన్‌లను ఉచితంగా అమూల్‌కు అప్పగించారు. పాడిరంగం సంక్షోభం నుంచి బయటపడాలంటే అధిక దిగుబడులు ఇచ్చేవిధంగా పశుశాస్త్రవేత్తలు పశువులను అభివృద్ధి చేయాలి. విదేశాల నుండిదిగుమతులు ఆపాలి.మూతపడ్డ డెయిరీలను తిరిగిప్రభుత్వమే తెరవాలి.పాడి రైతులకు పూర్తి సహకారం అందించాలి.పాలకు న్యాయమైన ధరఇవ్వాలి. దాణాధరలను తగ్గించాలి. పశుగ్రాస కొరత నివారణ చర్యలు చేపట్టాలి. ●

# కామన్ కరెన్సీగా భారత్ రూపీ

## శ్రీలంక అధ్యక్షుడు రణిల్ విక్రమ్‌సింఘే

**కొలంబో,జులై 15:** భారత్‌కరెన్సీ రూపీని కామన్ కరెన్సీగా వినియోగించడానికి తమ దేశానికి ఎలాంటి అభ్యంతరాలు ఉండవని శ్రీలంక అధ్యక్షుడు, ఆదేశ ఆర్థిక మంత్రి రణిల్ విక్రమ్‌సింఘే పేర్కొన్నారు. అయితే అమలుచేసే విధాన వ్యవస్థపై కొంత కసరత్తులుచేయాల్సి ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో శ్రీలంక పరంగా ఇతర దేశాలకు మరింత స్నేహపూర్వకంగా మెలగాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రస్తుత ప్రపంచ అధ్యయనం ప్రకారం భారత్ శరవేగంగా అభివృద్ధిచెందుతున్నదని, ప్రత్యేకించి ప్రధాని మోడీ నాయకత్వంలో మరింత ప్రకాశిస్తోందన్నారు. భారత్‌నుంచి శ్రీలంకకకు ఎంతో మేలు జరిగిందని, చరిత్రపరంగా సాంస్కృతిక వారసత్వం పరంగాను, సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న వాణిజ్య బంధం 2500 ఏళ్లనుంచి కొనసాగుతున్నదని అన్నారు. ఆర్థికవృద్ధి మందగమనంతో ఉన్నప్పటికీ దేశం ఆర్థిక సంక్షోభంనుంచి కోలుకుంటున్నదని అన్నారు. రుణపునర్వ్యవస్థీకరణ పూర్తికాగానే సమగ్ర అభివృద్ధి అజెండావైపు వస్తామన్నారు. ఇందుకోసం మన ఆర్థికవ్యవస్థ పూర్తిగా ప్రక్షాళన కావాల్సి ఉందన్నారు. 74 ఏళ్ల రణిల్ విక్రమ్‌సింఘే గోటబయ రాజపక్ష స్థానంలోనే అధ్యక్షుడిగా ఎన్నికైన సంగతి తెలిసిందే. రుణసంక్షోభంనుంచి ఐఎంఎఫ్, ప్రపంచ బ్యాంకుల బెయిలౌట్‌ప్యాకేజిలు, భారత్ రుణ సాయం ఆర్థిక సాయం వంటి వాటితో కోలుకుంటున్న ప్రస్తుత తరుణంలో మొట్టమొదటిసారి శ్రీలంక అధ్యక్షుడు విక్రమ్‌సింఘే భారత్‌పర్యటనకు వస్తున్నారు. భారత్‌చేయూతనిచ్చిన ఎల్‌ఓసిలను ఆధారంచేసుకుని నిత్యావసరాలను దిగుమతులుచేసుకోగలిగింది.



విదేశీ కరెన్సీ ఖజానా క్షీణించడంతో భారత్ స్నేహహస్తంతోనే శ్రీలంక రికవరీ కాగలిగిందన్న అభిప్రాయాన్ని శ్రీలంక అధ్యక్షుడు వ్యక్తపరిచారు. తూర్పు ఆసియాలో జపాన్, కొరియా,చైనా దేశాలు చెప్పుకోదగిన అభివృద్ధిని సాధించాయని, ఇపుడు భారత్ వంతు వచ్చిందని, హిందూమహాసముద్రం ప్రాంతంలో శరవేగంగా అభివృద్ధిచెందుతున్న దేశంగా భారత్‌నిలిచిందన్నారు.
అధ్యక్ష హోదాలో విక్రమ్‌సింఘే వచ్చే వారం న్యూఢిల్లీపర్యటనకు వస్తున్నారు. భారతీయ కార్పొరేట్‌సిఇఒల సదస్సులో మాట్లాడిన విక్రమ్‌సింఘే భారత రూపీ కరెన్సీని కామన్ కరెన్సీగా వినియోగించేందుకు శ్రీలంకకు అభ్యంతరాలేమీ ఉండవని అన్నారు.



# టమాటా సాగుతో కోటీశ్వరుడైన పుణె రైతు

**పూణె, జులై 15:** టమోటాధరలకు రెక్కలు రావడంతో దేశంలోని అన్ని ప్రాంతాల్లోను ఇంచుమించుగా టమోటాల వినియోగం భారీగా తగ్గింది. ఇదే సమయంలో టమోటా రైతులు కోటీశ్వరులవుతున్నారు. మహారాష్ట్రలోని పూణెకు చెందిన తుకారాం భగోజి గాయకర్ అనే రైతు టమాటాను సాగుచేసాడు. తనకు ఉన్న 18 ఎకరాల భూమిలోని 12 ఎకరాల్లో తనకుమారుడు కోడలు సాయంతో టమాట పంట వేసాడు. ప్రస్తుతం టమాటా భారీ ధర పలుకుతుండటంతో నెలరోజుల్లోనే తుకారాంభాగోజీ కోటీశ్వరుడు అయ్యాడు. ఈనెలరోజుల్లో 13వేల టమోటా బాక్సులు విక్రయించి 1.5 కోట్లు సంపాదించాడు. నారాయణగంజ్‌లో ఒక్క టామాటా బాక్సు అమ్మితే 2100 వచ్చినట్లు తెలిపాడు. ఒక్కరోజులోనే 900 బాక్సుల టమోటాలను విక్రయించి 18లక్షలు వచ్చాయని అన్నాడు. తనకుమారుడు ఇష్వార్ గాయకర్,కోడలు సోనాలి సాయంతోనే 12 ఎకరాల టామాటాను సాగుచేసానని భాగోజి వెల్లడించాడు. కోడలు సకాలంలో నీరు, ఎరువులు అందించేదని, తనకుమారుడు వాటిని కోయడం అమ్మడం చూసు కున్నారని చెప్పాడు. తమ కుటుంబం మేలురకమైన టమోటాలు పండించిందన్నాడు. టమాటా పంటను చీడపీడలనుంచి రక్షించేందుకు సకాలంలో ఎరువులు పురుగుమందులు వేసామని అన్నాడు. గతనెలలో ఒక టమాటా బాక్సు అమ్మితే రకాన్ని బట్టి వెయ్యినుంచి 2400 వరకూ రాబడి వచ్చిందని, పూణె జిల్లాలోని జున్నార్ ప్రాంతంలో చాలామందిరైతులు భారీగా టమోటా పంటను పండించారని ధరలు అధికంగా ఉండటంతో వారంతా కోటీశ్వరులు అయ్యారని తుకారాం అన్నాడు. నారాయణగంజ్‌లో ఉన్న వ్యవసాయ మార్కెట్ కమిటీలో 20 కిలోల మంచిరకం టమోటాలధర 2500 ఉందని, ఒక్కో కిలో 125కి విక్రయిస్తున్నట్లు తెలిపాడు. అదే ఢిల్లీ, ఇతర ఉత్తరాది రాష్ట్రాల్లోని ప్రధాన నగరాల్లో కిలో టమోటా 250 వరకూ విక్రయిస్తున్నట్లు తెలిపాడు. ఈసీజన్‌లో టమాటాలకు మంచి డిమాండ్ వచ్చిందని అందుకే తమకు సాగుబడితో అధిక రాబడి సమకూరిందని తుకారాం బాగోజి చెప్పాడు.

# నవజాత శిశువుల ఆకలి తీర్చిన అమ్మకు గిన్నిస్ రికార్డు

**వాషింగ్టన్, జులై 15:** తల్లి పాల గొప్పతనం ఏంటో అందరికీ తెలుసు. బిడ్డ ఎదుగుదలలో అవి ఎంతో కీలకం. అయితే కొందరు పసిపిల్లలు వివిధ కారణాలతో తల్లిపాలకు దూరం అవుతుంటారు. అలాంటి ఎంతో మంది పిల్లల ఆకలి తీర్చింది మాతృమూర్తి ఆమె సహృదయానికి గిన్నిస్ రికార్డు దక్కింది. అమెరికాలోని ఒరెగాన్‌కు చెందిన పాలిసాబెత్ అండర్సన్ సియెర్రాకు ఇద్దరు సంతానం. తన బిడ్డలకు పాలు పట్టడంతో పాటు 2015 నుంచి 2018 మధ్యలో 1599.68 లీటర్ల చనుబాలను విరాళంగా అందించింది. ఈ స్థాయిలో పాలను దానం చేయడంతో ఆమె గిన్నిస్ రికార్డు సొంతం చేసుకుంది. ఈ లెక్క కేవలం పాల బ్యాంకులకు ఇచ్చినవి మాత్రమే. ఇంక ఆమె వివిధ రూపాల్లో తన పాలను అందించింది. ఎలిసాబెత్ గిన్నిస్ వరల్డ్ రికార్డుతో మాట్లాడుతూ,' ఓ సారి ప్యూర్టోరికోలో ఒక నవజాత శిశువుకు పాలుపట్టాను. ప్రసవం సమయంలోని సమస్యలతో ఆ బిడ్డ తల్లిని కోల్పోయింది. ఆ చిన్నారిని రక్షించుకోవడానికి తండ్రి ఒక మిల్క్ బ్యాంక్ నుంచి పాలుకొంటున్నారు. నా భర్తది ప్యూర్టోరికో కావడంతో ఓ సారి నేను ఆ ద్వీపానికి వెళ్లాను. అప్పుడే ఆ బిడ్డ గురించి తెలిసి పాలిచ్చాను' అని వెల్లడించారు. తర్వాత ఆ బిడ్డ తండ్రి తన బిడ్డ ఆకలి తీర్చడం సంతోషాన్ని అనిపించేదంటూ ఆనందం వ్యక్తం చేశారు. హైపర్‌లాక్టేషన్ సిండ్రోమ్ కారణంగా ఎలిసాబెత్‌కు పాలు ఎక్కువగా ఉత్పత్తి అయ్యేవట. ఇలా తనలోని లోపం ఎందరో చిన్నారుల ఆకలి తీర్చిందని ఉపయోగపడిందని, చివరకు గిన్నిస్ రికార్డును ఇప్పించిందని సంతోషం వ్యక్తంచేశారు. అలాగే తల్లిపాలు ఇవ్వడానికి ఉపయోగించే పరికరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఈ సందర్భంగా ఆమె కోరారు.



## హర్యానా నీటిని మళ్లించడం వల్లే ఢిల్లీలో వరదలు : ఆప్

**న్యూఢిల్లీ, జులై15:** ఢిల్లీతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో మూడు రోజులుగా వర్షాలే లేవు. అయినా యమునా నది నీటిమట్టం తగ్గకపోగా పెరుగుతోంది. లోతట్టు ప్రాంతాల్లోకి నీళ్లు చేరాయి. ఇందుకు కారణం హర్యానా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నీటిని మళ్లించడమే అని ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపించారు. ఆప్ అధికార ప్రతినిధి ప్రియాంక కక్కర్ కూడా ఇవే ఆరోపణలు చేశారు. ఢిల్లీ సర్కార్‌ను బదనాం చేయడానికే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం హత్నికుండ్ బ్యారేజ్ నుంచి నీటిని వదులుతోందని ఆప్ నేతలు విమర్శించారు. హత్నికుండ్ బ్యారేజ్ మూడు కెనాల్స్ ఉన్నాయని, ఒక కాలువకు నీళ్లు వదిలితే ఉత్తరప్రదేశ్‌కు వెళతాయని, మరోకాల్వలో నుంచి ఢిల్లీ, మూడో కాలువ నుంచి హర్యానాకు నీళ్లు వదలవచ్చని ఎంపి సంజయ్‌సింగ్ చెప్పారు. అయితే హర్యానాలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఢిల్లీ సర్కార్‌ను ఇరుకున పెట్టాలనే ఉద్దేశంతో మూడు కాలువలను తెరిచి నీటిని వదిలితే ఢిల్లీలో ఈ స్థాయిలో వరదలు వచ్చేవి కావని చెప్పారు. అయితే ఆప్ ఎంపి సంజయ్‌సింగ్ ఆరోపణలను హర్యానా ప్రభుత్వం ఖండించింది. ప్రభుత్వం తరఫున సమాచారశాఖ ట్విటర్‌లో జవాబిచ్చింది. ఆప్ ప్రభుత్వ ఆరోపణలు ప్రజలను తప్పుదోవపట్టించేలా ఉన్నాయని ఆరోపించింది. వరదల నివారణలో తమ అశక్తతను, ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని కప్పిపుచుకునేందుకు ఆప్ నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని హర్యానా ప్రభుత్వం విమర్శించింది. హర్యానా ముఖ్యమంత్రి సలహాదారు, రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దేవేంద్ర సింగ్ ఈ విషయంపై స్పందించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ మార్గదర్శకాల ప్రకారం హత్నికుండ్ బ్యారేజ్ నుంచి విడుదల చేసే నీటి పరిమాణాన్ని బట్టి ఏ కాలువలోకి వదలాలనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. బ్యారేజ్ ఔట్‌ఫ్లో ఒక లక్ష క్యూసెక్కుల కన్నా ఎక్కువగా ఉంటే తూర్పు, పశ్చిమకాలువలోకి నీటిని విడుదల చేయకూడదని వివరించారు. ఆ రెండు కాలువల నిర్మాణాలు, గేట్ల సామర్థ్యం ఆధారంగా సిడబ్ల్యుసి ఈ సూచనలు చేసిందని చెప్పారు. అందువల్లే ఆ రెండు కాలువలను క్లోజ్ చేసి యమునా నదిలోకి నీటిని వదులుతున్నామని దేవేంద్రసింగ్ చెప్పారు.

# చిరాగ్ పాశ్వాన్‌కు ఎన్డీయే ఆహ్వానం

**న్యూఢిల్లీ, జులై15:** లోక్‌సభ ఎన్నికలు దగ్గరపడుతున్న సమయంలో పాత మిత్రులను కలుపుకుని వెళ్లే ప్రయత్నంలో బిజెపి పావులు కదుపుతోంది. ఈ నెల 18న జరగనున్న జాతీయ ప్రజాస్వామ్య కూటమి సమావేశానికి హాజరుకావాల్సిందిగా లోక్‌జన్‌శక్తి పార్టీ చిరాగ్ పాశ్వాన్‌ను బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఆహ్వానించారు. ఈ విషయాన్ని నడ్డా ఒక ట్వీట్‌లో తెలియజేశారు. నరేంద్ర మోడీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం 9 యేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఢిల్లీలో జరిగే ఎన్‌డిఎ సమావేశానికి




ప్రధానమంత్రి నరేంద్రమోడీ అధ్యక్షత వహించనున్నారు. కాగా కేంద్రంలోని బిజెఇపతో ఎల్‌జెపికి పొత్తు ఉంది. 2021లో చీలిక తలెత్తడంతో ఎల్‌జెపికు ఎన్నికల సంఘం కొత్త గుర్తు కేటాయించింది. కేంద్ర మంత్రి పశుపతికుమార్ పరస్ నాయకత్వంలోని ప్రత్యర్థి ఎల్‌జెపి వర్గం రాష్ట్రీలయ లోక్‌జనశక్తి పార్టీగా కొనసాగుతోంది. ఎల్‌జెపికు లోక్‌సభలో ఒక సీటు ఉంది. ఎన్‌డిఎ సమావేశానికి బిజెపి ఆహ్వానంపై ఎల్‌జెపి చీఫ్ చిరాక్ స్పందించారు. ఎన్‌డిఎ సమావేశానికి హాజరుకావడం, లోక్‌సభ ఎన్నికల్లో అధికార కూటమితో పొత్తు విషయంపై పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి ఒక నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. సమయం సందర్భం వచ్చినప్పుడు వివిధ అంశాలపై తాము బిజెపికి మద్దతిచ్చిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు.

# నేనే ప్రిగోజిన్ స్థానంలో ఉంటే..

## వాగ్నర్ బాస్ గురించి బైడెన్ ఆసక్తికర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జులై 15:** వాగ్నర్ గ్రూప్ అధినేత ప్రిగోజిన్ భవితవ్యంపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తనదైన శైలిలో స్పందించారు. ఆయనపై విషప్రయోగం జరగొచ్చేమోనంటూ వ్యాఖ్యలు చేశారు. ఇటీవల ప్రిగోజిన్ చేసిన తిరుగుబాటు, ఆ తర్వాత పరిణామాలను ఉద్దేశించి బైడెన్ ఈ విధంగా స్పందించారు. 'ప్రిగోజిన్ ఎక్కడున్నారో అమెరికాకు తెలీదు. అతడి స్థానంలో నేనుంటే..నేను తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉంటాను. నా మెనూపై ఓ కన్నేసి ఉంచుతాను' అంటూ ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చేమోనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. ఇక సరదా మాటలన్నీ పక్కన పెడితే, రష్యాలో ప్రిగోజిన్ భవిష్యత్తు ఏంటో ఎవరికీ కచ్చితంగా తెలియదని నేను భావిస్తున్నాను అని కూడా అన్నారు. రష్యా సైన్యంతో కలిసి ఉక్రెయిన్ యుద్ధంలో పోరాడుతోన్న వాగ్నార్ గ్రూప్, జూన్ 24న తిరుగుబాటుకు దిగిన విషయం విదితమే. దానిలో భాగంగా రొస్తోవ్-ఆన్-డాన్ నగరంలోని రష్యా సైనిక కార్యాలయాన్ని ఆధీనంలోకి తీసుకుంది. మాస్కోలోని సైనిక నాయకత్వాన్ని కూలదోసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. బెలారస్ అధ్యక్షుడు లుకషెంకో మధ్యవర్తిత్వంతో ఈ తిరుగుబాటు ఆగిపోయింది. దీని తర్వాత రష్యా అధ్యక్షుడు పుతిన్-ప్రిగోజిన్ మధ్య చర్చలు జరిగాయి. తర్వాత పుతిన్ మాట్లాడుతూ, వాగ్నర్ పిఎంసి అనేది లేదు. మా చట్టాలు ప్రైవేట్ సైన్యాలకు అనుమతి ఇవ్వవు. వాస్తవానికి వాగ్నర్ గ్రూప్ ఉంది. కానీ చట్టం దృష్టిలో మాత్రం అటువంటి సంస్థ లేదు. దీనిని చట్టపరంచేయడం ఓ ప్రత్యేకమైన విషయం. ఆ విషయాన్ని స్టేట్ డూమా చర్చించాల్సి ఉంటుంది అని పేర్కొన్నారు. అలాగే వాగ్నర్ బాధ్యతల నుంచి ప్రిగోజిన్‌ను పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. మరోవైపు ప్రిగోజిన్‌పై విష ప్రయోగం జరగొచ్చని గతంలోనూ ఊహాగానాలు వినిపించాయి. ఈ మధ్య పుతిన్‌ను ఎదిరించిన ప్రతిపక్ష నేత అలెక్సీ నవానీ సహా కొందరిపై విషప్రయోగం జరిగినట్లు అప్పట్లో వార్తలు వచ్చాయి. ఈ క్రమంలోనే బైడెన్ దీనిపై స్పందించారు.



# వరదనష్టం కింద 2000 కోట్లు అందించండి

## కేంద్రానికి హిమాచల్ సిఎం విజ్ఞప్తి



**సిమ్లా, జులై 15:** హిమాచల్‌ప్రదేశ్‌లోకురిసిన భారీ వర్షాలు, వరదలకు నష్టపరిహారంగా రెండువేల కోట్లు మంజూరుచేయాలని హిమాచల్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్‌సింగ్ సుఖు కేంద్రానికి విజ్ఞప్తిచేసారు. తాత్కాలిక పరిహారంగా అందచేస్తే ప్రజలకు ఎంతో మేలుచేసినట్లవుతుందన్నారు. రాష్ట్రంలో వరదలనష్టం ఎనిమిదివేల కోట్లకుపైగా ఉందని చెప్పిన ముఖ్యమంత్రి పరిహారం పెంపుకోసం వరద పరిహారాల నియమావళిని సైతంసవరించనున్నట్లు తెలిపారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో మాట్లాడిన సుకుకు కేంద్రం అన్ని విధాలా సాయంగా ఉంటుందని హామీ ఇచ్చారు.తక్షణ సాయంగా 189 కోట్లు విడుదలచేస్తున్నట్లుప్రకటించారు. ప్రస్తుతం ప్రతి బాధితుడు ఐదువేల రూపాయలు సాయం పొందుతున్నాడని, ఈ మొత్తం సవరించి రెట్టింపు అందించాలనిచూస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలంతా కూడా వరద సహాయనిధికి ఒక నెల జీతం విరాళంగా ప్రకటించినట్లుముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలోని ఐఎఎస్ అధికారులు, హిమాచల్ పాలనా సేవల అధికారులసంఘాలు కూడా సిఎం నిధికి ఒకరోజు జీతం అందచేసారు. బిజెపి ఎమ్మెల్యేలు కూడా ప్రజలకోసం జీతం విరాళంగా అందించాలని కోరారు. రక్షణ, పునరావాసం, పునరుద్ధరణ అంశాలప్రకారం నడుస్తోందని, మొత్తం 75వేలమందికిపైగా చిక్కుకుపోయిన పర్యాటకులను రక్షించామని, లాహౌల్, స్పిటిలోని మంచుప్రాంతంలో నిలిచిపోయిన 250 మందిని కూడా రక్షించినట్లు సీఎం తెలిపారు. ఇప్పటివరకూ 67 వేలమంది పర్యాటకులు సురక్షితంగా బయటకువచ్చినట్లు తెలిపారు. మౌలికవనరుల పునరుద్ధరణపై ఫోకస్‌పెంచినట్లు తెలిపారు. కసోల్, తీర్థన్ వ్యాలీల్లో కొందరు పర్యాటకులు ఉన్నారని, వారందరికీ నిత్యావసరాలను అందించినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వం ప్రకృతి విపత్తుల సహాయనిధినుంచి 1100 కోట్లు విడుదలచేసిందని, ప్రజాపనులశాఖ, జలశక్తి శాఖలకు రాష్ట్ర ఉపద్రవ నివారణ సహాయ నిధి వంటివి వెచ్చిస్తున్నట్లు సుఖు వివరించారు. 180 కోట్లరూపాయలు కేంద్రంనుంచి వచ్చినట్లు తెలిపారు. కేంద్రం గతేడాదినుంచి 315 కోట్లు విడుదల చేయాల్సి ఉందని ఆమొత్తం కూడా వెంటనే విడుదల చేయాలని కోరారు. హిమాచల్‌లో ప్రకృతి విపత్తుల కారణంగా 108 మందిచనిపోయారు. ఇప్పటికీ 12 మంది ఆచూకీ గల్లంతయింది. 667 ఇళ్లు ధ్వంసం అయ్యాయి. 1264 ఇళ్లు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. విద్యుత్, మంచినీరు, రోడ్లు దారుణంగా దెబ్బతిని రాకపోకలకు అంతరాయం కలిగింది.

## ఆస్ట్రేలియాలో దారుణం

# భారతీయ విద్యార్థిపై ఇనుపరాడ్లతో దాడి

**మెల్‌బోర్న్, జులై 15:** ఖలిస్తానీ తీవ్రవాదాన్ని వ్యతిరేకించే ఓ భారతీయ విద్యార్థిపై ఆస్ట్రేలియాలో దాడి జరిగింది. అతడిని ఖలిస్తానీ మద్దతుదారులు ఇనుపరాడ్లతో కొట్టి తీవ్రంగా గాయపరిచారు. సిడ్నీ నగరంలోని మేరీలాండ్‌లో ఈ ఘటన జరిగింది. భారతీయ విద్యార్థి తన వాహనంలో బయటకు వెళ్లేందుకు సిద్ధమవుతుండగా అయిదుగురు ఖలిస్థానీ వాదులు యువకుడిని చుట్టుముట్టారు. కారులో ఉన్న అతడి దవడపై ఇనుపరాడ్డుతో పొడిచాడు. ఈ లోపు మరికొందరు వాహనం తలుపు తెరిచి విద్యార్థిని బయటకు లాగి కింద పడేసి ఇనుపరాడ్లతో ఇష్టారీతిన దాడి చేశారు. ఖలిస్థానీ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తే ఇలాగే జరుగుతుందని అతడికి వార్నింగ్ ఇచ్చారు. ఈ ఘటనను ఓ గుణపాఠంగా భావించాలని యువకుడికి సూచించిన వారు అతడి తీరు మారకపోతే ఇలాంటి గుణపాఠాలు మరిన్ని ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. యువకుడికి తల, చేతులు, కాళ్లపై తీవ్ర గాయాలు కావడంతో అతడు ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసుకున్న న్యూసౌత్ వేల్స్ పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా, మేరీలాండ్ ఎంపి ఈ ఘటనను ఖండించారు. తమ ప్రాంతంలో హింసాత్మక చర్యలకు స్థానం లేదని వ్యాఖ్యానించారు.

# అధ్యక్ష భవనానికి తెగిన వేలు పార్సిల్, ఫ్రాన్స్‌లో కలకలం



**పారిస్, జులై 15:** ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అధికారిక నివాసం ఎలిసీ ప్యాలెస్‌లో 'తెగిన వేలు'తో ఉన్న ప్యాకేజీ కలకలం సృష్టించింది. ఈ వారం ఆరంభంలో అధ్యక్ష భవనానికి వచ్చిన ఓ ప్యాకేజీలో ఈ వేలును సిబ్బంది గుర్తించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను పారిస్ ప్రాసి క్యూ టర్ అధికారి తాజాగా ధ్రువీకరించినట్లు వెల్ల డించాయి. దీనిపై అధికారులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ వేలు.. ప్యాకేజీని పంపించిన వ్యక్తిదే అయి ఉంటుందని ప్రాసిక్యూటర్ అధికారి అనుమానిస్తున్నట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. అతడి మానసిక స్థితి సరిగా లేకపోయి ఉండొచ్చని భావిస్తున్నట్లు తెలిసింది. ఈ వార్తలపై ఎలిసీ ప్యాలెస్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇటీవల ఫ్రాన్స్‌లో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న కొద్ది రోజులకే అధ్యక్ష భవనానికి ఇలా తెగిన వేలితో బెదిరింపులు రావడం విశేషం. గత నెల పోలీసుల కాల్పుల్లో ఓ 17 యేళ్ల యువకుడు మృతి చెందడటంతో పెద్ద ఎత్తున అల్లర్లు చోటు చేసుకున్న విషయం విదితమే.
వేలాది మంది ఆందోళనకారులు కొన్ని వారాల పాటు రోడ్లపై చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. పలు ప్రభుత్వ భవనాలు, వాహనాలకు ధ్వంసం చేశారు. ఈ క్రమంలో పోలీసులు, నిరసనకారుల మధ్య జరిగిన ఘర్షణల్లో పలువురు గాయపడ్డారు. దీంతో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ అత్యవసర సమావేశం ఏర్పాటు చేసి పరిస్థితులను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. ఆందోళనకారులు శాంతించాలని పిలుపునిచ్చారు.

# హిమాచల్‌కు మరో రూ.180 కోట్ల సాయం

**న్యూఢిల్లీ,జులై 15:** వరదలతో అతలాకుతలమైన హిమాచల్ ప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం మరోసారి ఆర్థిక సాయం అందించింది. రాష్ట్రం వరద ప్రభావం నుంచి కోలుకోవడానికి రెండో విడత సహాయ నిధిని ముందస్తుగా విడుదల చేసేందుకు కేంద్ర మంత్రి అమిత్ షా ఆమోదం తెలిపారు. రూ.180.40 కోట్లకు ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి కేటాయించారు. వరద బాధితులను ఆదుకోవాలనే ఉద్దేశంతో కేంద్రం హిమాచల్ ఎస్‌డిఆర్‌ఎఫ్‌కి 2023-24 సంవత్సరంలో విడుదల చేయాల్సిన సహాయ నిధిని ముందుగా విడుదల చేయనున్నట్లు అధికారిక ప్రకటనలో వెల్లడించారు. ఇప్పటికే జులై 10న మొదట విడత కింద రూ.180.40 కోట్లను విడుదల చేసింది. రెండో విడతలో మరో రూ.180.40 కోట్లను విడుదల చేసేందుకు మంత్రి ఆమోదం తెలిపారు.
హిమాచల్ ప్రదేశ్‌లో ఇటీవల భారీ వర్షాలకు భీకర వరదలు సంభవించిన విషయం విదితమే. దీంతో రాష్ట్రాన్ని ఆదుకునేందుకు కేంద్రం ముందుకొచ్చింది. ఎన్డీఆర్‌ఎఫ్ బలగాలతో పాటు బాధితులను తరలించేందుకు ఒక పారా ఎస్‌ఎఫ్‌తో పాటు 205 ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్లను అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. వీటిలో రెండు ఎంఐ-17వి5 హెలికాప్టర్‌లను బాధితులను తరలించేందుకు పనిచేస్తున్నాయి.

# నివాసయోగ్యంకాని నగరాల్లో కరాచికి ఐదో ర్యాంకు

**కరాచి, జులై 15:** ప్రపంచంలో అత్యంత దయనీయంగాను, నివసించేందుకుఅనుకూలంగాలేని అధ్వాన్న నగరంగా కరాచీ నమోదయింది. ఇపుడు ప్రపంచంలో ఎవరూ కూడా ఈనగరంలో నివసించేందుకు ఇష్టపడరనిఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ నివేదిక విడుదలచేసింది. 2023 గ్లోబల్ లివబులిటీ ఇండెక్స్ సూచీని ఈఐయు విడుదలచేసింది. ప్రపంచంలో 173 నగరాల్లో 169వ స్థానంలో కరాచీ ఉంది. కరోనా మహమ్మారి తర్వాత సాధారణ స్థితిని పునరుద్ధరించడానికి చేసిన ప్రయత్నాల ఆధారంగాచేసుకుని సుస్థిరత, ఆరోగ్యసంరక్షణ, సంస్కృతి, పర్యావరణ, విద్య,మౌలిక సదుపాయాలను పరిగణనలోనికి తీసుకని జీవన పరిస్థితులను అంచనావేస్తోంది. కరాచీలో వీటన్నింటి ఏర్పాటుల్లోను పరిస్థితులు అత్యంత దారుణంగా ఉన్నాయి. పాకిస్థాన్‌లోని కరాచీని ప్రపంచంలోని మొదటి ఐదు అత్యల్ప నివాసయోగ్యమైన పట్టణ కేంద్రాల్లో ఒకటిగా పరిగణిస్తున్నారు. లాగోస్, అల్జీర్స్, ట్రిపోలి, డమాస్కర్‌లు మాత్రమే కరాచి కింది ర్యాంక్‌లోఉన్నాయి. నివాసయోగ్యతను అంచనావేయడానికి 1-100 రేటింగ్స్‌ను నిర్ణయిస్తుంది ఇక్కడ ఒక పాయింట్ వస్తే భరించలేనిదిగాను, 100 రేటింగ్ వస్తే దానిని ఆదర్శమైనదిగాను ఎకనామిక్స్ ఇంటెలిజెన్స్‌యూనిట్‌పరిగణించింది. ఐదు అంశాల్లో కరాచీ నగరం 42.5 స్కోరును మాత్రమే సాధించింది. స్థిరత్వ సూచికలో 20 పాయింట్లు,ఆరోగ్యంసరక్షణలో 50, సంస్కృతిపర్యావరణంలో 38.7,విద్యలో 75,మౌలిక సదుపాయాల్లో 51.8 స్కోరుచేసింది. ఇది ఆదర్శం కంటే తక్కువ కావడంతో అతి తక్కువ నివాసయోగ్యమైన నగరాల్లో ఐదో ర్యాంకును దక్కించుకుంది. ఈఐయు సూచీలో కరాచి చరిత్రకూడా అంతగా లేదు.



# విద్యార్థినిని తాకింది 10 సెకన్లేనంటూ నిర్దోషిగా తేల్చిన కోర్టు!

**రోమ్, జులై 15:** విద్యార్థినిపై లైంగిక వేధింపులకు సంబంధించిన కేసులో ఇటలీలోని ఓ కోర్టు ఇచ్చిన తీర్పు అందర్నీ నివ్వెరపర్చింది. ఈ కేసులో నిందితుడు కేవలం 10 సెకన్ల కంటే తక్కువ సమయమే ఆ విద్యార్థినిని తాకడని పేర్కొంటూ అతడిని నిర్దోషిగా తేల్చింది. దీంతో ఈ తీర్పుపై పెద్ద ఎత్తున విమర్శలు వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే..రోమ్‌కు చెందిన ఓ 17 యేళ్ల విద్యార్థిని స్థానిక ప్రైవేట్ స్కూల్లో చదువుతోంది. ఈ స్కూల్లో కేర్‌టేకర్‌గా పనిచేస్తున్న 66 యేళ్ల ఆంటోనియో అవోలా తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని గతేడాది ఏప్రిల్‌లో ఫిర్యాదు చేసింది. ఆ రోజు తాను స్నేహితురాలితో కలిసి స్కూల్లో మెట్లెక్కుతుండగా, కేర్‌టేకర్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని బాధితురాలు పేర్కొంది. తన వెనుక భాగంపై చేతులతో తడిమి, తన లోదుస్తులను కిందకు లాగేందుకు అతడు ప్రయత్నించినట్లు తెలిపింది. ఆ తర్వాత తనను పైకెత్తాడని, తాను భయపడిపోవడంతో జోక్ చేశానంటూ కేర్‌టేకర్ అక్కడి నుంచి వెళ్లిపోయాడని ఫిర్యాదులో పేర్కొంది. దీంతో పోలీసులు ఆంటోనియోపై కేసు నమోదు చేశారు. దీనిపై స్థానిక కోర్టులో విచారణ జరగ్గా, ఆ విద్యార్థినిని తాను తాకడం నిజమేనని అతడు అంగీకరించాడు. అయితే తాను సరదాగానే అలా చేశానని కోర్టుకు తెలిపాడు. వాదోపవాదాలు విన్న న్యాయస్థానం తాజాగా అతడిని నిర్దోషిగా తేలుస్తూ తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా కోర్టు చేసిన వ్యాఖ్యలు వివాదానికి దారితీశాయి. 'కామ వాంఛతో తాను ఈ పనిచేయలేదని, కేవలం సరదాగా చేసినట్లు నిందితుడు చెప్పిన వాదనను మేం అంగీకరిస్తున్నాం. బాలికను అతడు కేవలం 5 నుంచి 10 సెకన్ల లోపు మాత్రమే తాకాడు. నేరంగా పరిగణించడం అనాలోచితమంది.

# దేశంలోని 50శాతం ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,జులై 15:** దేశంలో సుమారు సగం మంది ఎమ్మెల్యేలపై క్రిమినల్‌కేసులు ఉన్నాయని ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఎడిఆర్ ప్రకటించింది. 29 శాతం మంది ఎమ్మెల్యేలపై హత్య, అత్యాచారం వంటి తీవ్రమైన నేరాభియోగాలుకూడా ఉన్నాయి. సుమారు 44శాతంమందిప్రజాప్రతినిధులపై ఈక్రిమినల 'కేసులున్నట్లుఎడిఆర్ వివరించింది. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు, రెండు కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీల్లోని 4001 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఎన్నికల సమయంలో ఇచ్చిన అఫిడవిట్లను పరిశీలించి ఈ నివేదికను రూపొందించామని ఎడిఆర్ వెల్లడించింది. 1136 మంది ఎమ్మెల్యేలు తమపై అత్యంత తీవ్రమైన క్రిమినల్ కేసులున్నాయని వెల్లడించారు. హత్య, హత్యాయత్నం, కిడ్నాప్, మహిళలపైనేరాలు వంటి ఆరోపణలు వీరిపై ఉన్నాయి. అత్యధికంగా కేరళలో 70శాతంమంది మొత్తం 135 మంది ఎమ్మెల్యేల్లో 95 మంది సిట్టింగ్‌లపై క్రిమినల్‌కేసులున్నాయి. ఆ తర్వాత బీహార్‌లోని 242 మంది ఎమ్మెల్యేల్లో 161 మందిపై కేసులున్నట్లు తేలింది. అలాగే దేశరాజధాని ఢిల్లీలోని 70 మంది ఎమ్మెల్యేల్లో 44 మందిపై కేసులున్నాయి. మహారాష్ట్రలోని 284 మంది ఎమ్మెల్యేల్లో 175మందిపైనా, తెలంగాణలోని 118 మంది ఎమ్మెల్యేల్లో 72 మందిపైనా కేసులున్నట్లు ఎడిఆర్ వెల్లడించింది. తమిళనాడులోని 224 మందిలో 134 మంది క్రిమినల్‌కేసులు ఎదుర్కొంటున్నారు. ఉత్తరప్రదేశ్‌లోని 403 మంది ఎమ్మెల్యేలకుగాను 155 మందిపై తీవ్రమైన క్రిమినల్‌కేసులున్నాయి. ఢిల్లీలో 53శాతం, బీహార్‌లో 50శాతం, మహారాష్ట్రలో 40శాతం, జార్ఖండ్‌లో 39శాతం, తెలంగాఈణలో 39శాతం సిట్టింగ్ ఎమ్మెల్యేలపై తీవ్రస్థాయి నేరాలతో అభియోగాలున్నాయి. దేశవ్యాప్తంగా 114 మంది ఎమ్మెల్యేలు మహిళలపై నేరాలకు పాల్పడినట్లు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా 14 మందిపై అయితే అత్యాచారంచేసినట్లుగా కేసులున్నాయి. ఇక దేశంలోని అన్నిరాష్ట్రాల ఎమ్మెల్యేల ఆస్తులను పరిశీలిస్తే ఎమ్మెల్యేల సగటు ఆస్తి 13.63 కోట్లుగా ఉంది. అత్యధికంగాకర్ణాటకలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 64.39 కోట్లుగా ఉంటే తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో సగటున ఒక్కో ఎమ్మెల్యేకు 28.24 కోట్లు ఆస్తి ఉంది. అత్యల్పంగా త్రిపురలో ఎమ్మెల్యేల సగటు ఆస్తి 1.54కోట్లుగా ఉంది. మొత్తం 4001 మంది ఎమ్మెల్యేల్లో 88మంది బిలియనీర్లు వీరిలో ఒక్కొక్కరికి 100 కోట్లకుపైనే ఆస్తులున్నాయి. కర్ణాటకలో అత్యధికంగా 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, మహారాష్ట్ర, హిమాచల్‌ప్రదేశ్, గుజరాత్, మధ్యప్రదేశ్‌లలోనూ కొందరు ఎమ్మెల్యేల ఆస్తులు 100 కోట్లకుపైనే ఉన్నట్లు ఎడిఆర్ తన నివేదికల్లో స్పష్టంచేసింది.

**మొత్తం ఎమ్మెల్యేల్లో 88 మంది బిలియనీర్లు**
**కర్ణాటకలో 32 మంది బిలియనీర్ ఎమ్మెల్యేలు**
**ఎన్నికల అఫిడవిట్లు అధ్యయనంచేసిన ఎడిఆర్ నివేదిక**

# శ్రీకాళహస్తి సిఐ అంజూయాదవ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోండి

## - డిజిపికి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య లేఖ

**అమరావతి, జూలై 15, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఒకవర్గం పోలీసులు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని, ఇటీవల చిత్తూరు జిల్లా శ్రీకాళహస్తిలో కొట్టేసాయి అనే జనసేన నేతను సిఐ అంజూయాదవ్ నడిరోడ్డుపై చెంపలుపై కొట్టి అవమానించారని, తక్షణమై సిఐపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య రాష్ట్ర డిజిపికి ఫిర్యాదు చేస్తూ లేఖ పంపారు.. ప్రతిపక్ష నేతలను, కార్యర్తలను టార్గెట్ చేసి వారిని చిత్రహింసలకు గురిచేస్తూ దోషులను మాత్రంఫ్రీగా వదిలిపెడతున్నారని పేర్కొన్నారు. మందికొంత మంది పోలీసులు ప్రజలపై దాడులు చేస్తూ చట్టఉల్లంఘనలకు పాల్పడుతున్నారని ఫిర్యాదు చేశారు.. శ్రీకాళహస్తిలో సిఐ అంజూయాదవ్ జనసేన నేత సాయిని చెంపలుపై కొట్టి అవమానించటమే కాకుండా అతని కాలర్ పట్టుకుని పోలీసుస్టేషన్‌కు లాక్కెళ్లారని అన్నారు. అధికార పార్టీ నేతల ఆదేశాలకు అనుగుణంగా అంజూయాదవ్ గతంలోనూ దురుసుగా ప్రవర్తించిన సంఘటనలు ఉన్నాయన్నారు. 2022 సెప్టెంబర్‌లోధనలక్ష్మి అనే మహిళపై సైతం అంజూయాదవ్ తన జులుం ప్రదర్శించటం జరిగిందన్నారు. అపుడు అంజూయాదవ్ దాడిలో గాయపడిన మహిళ ధనలక్ష్మి ఆసుపత్రి పాలైందని కూడ తెలిపారు.. ఇలాంటి పోలీసులు దురుసు ప్రవర్తనతో రాష్ట్రంలో పోలీసుల ప్రతిష్ట రోజురోజుకీ దిగజారుతోందన్నారు.



అంజూయాదవ్ వంటి పోలీసుల ప్రవర్తనతో పౌరులకు రాజ్యాంగంలోప్రసాదించిన ప్రాథమిక హక్కులను భంగం కలుగుతోందని పేర్కొన్నారు. అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న సిఐ అంజూయాదవ్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, తమరు తీసుకునే సత్వరచర్యలు మాత్రమే పోలీసుల ప్రతిష్టను కాపాడుతాయని వర్ల రామయ్య లేఖలోపేర్కొన్నారు.

# దేశీయ గోజాతుల అభివృద్ధి సత్ఫలితాలు



## - సరోగసీ విధానం ద్వారా జన్మించిన దూడకు పాలు పట్టించిన ప్రభుత్వ సిఎస్ డాక్టర్ జవహర్‌రెడ్డి

**తిరుమల,జులై 15ప్రభాతవార్తప్రతినిధి:** ఉత్తరభారతదేశం నుండి తీసుకువచ్చిన మేలుజాతి దేశీయ గోజాతుల అభివృద్ధికి తిరుమల తిరుపతి దేవస్థానం చేపట్టిన చర్యలు సత్ఫలితాలనిస్తున్నట్లు రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ప్రత్యేక సాంకేతికతతో టిటిడి ఎస్వీగోశాల,ఎస్వీపశువైద్యవిశ్వవిద్యాలయం సంయుక్తంగా పిండమార్పిడి చేసి దేశీయ గోజాతులైన సాహివాల్, కాంక్రీజ్,ఘిర్ మేలుజాతి ఆవుల్లో ప్రస్తుతం జన్మించిన ఆరు దూడల్లో ఒకటిమాత్రమే మగదూడ అన్నారు. సరోగసీ విధానం ద్వారా 90శాతం ఆడదూడలే జన్మిస్తాయని చెప్పారు.ఇదే విధారం ద్వారా గర్భందాల్చిన 13 ఆవులు త్వరలో దూడలకు జన్మనివ్వబోతున్నాయన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామికి దేశీయ పాలతో కైంకర్యాలు, ప్రసాదాలు తయారుచేయడానికి కూడా చేపట్టిన ఈ ప్రయోగం స్వామివారి ఆశీస్సులతో సత్ఫలితాలనిస్తోందని డాక్టర్ జవహర్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. దేశవాళీ గోజాతుల సంరక్షణ, అభివృద్ధి కోసం శ్రీవేంకటేశ్వర పశువైద్యవిశ్వవిద్యాలయంతో కలసి టిటిడి చేపట్టిన ఈ ప్రాజెక్టు మంచి ఫలితాల దిశగా వెళుతోందని అన్నారు.శనివారం రాత్రి తిరుపతికి వచ్చిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్వీగోశాలను సందర్శించారు. ఇక్కడ ఇటీవల సరోగసీ ద్వారా సాహివాల్‌కు జన్మించిన దూడలను బిడ్డలవలే దగ్గరకు తీసుకుని నిమిరారు. స్వయంగా పాలు పట్టించారు. ఈ కార్యక్రమంలో టిటిడి జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఎస్వీ పశువైద్యవిశ్వ విద్యాలయం ఉపకులపతి డాక్టర్ పద్మనాభరెడ్డి, టిటిడి గోసంరక్షణట్రస్ట్ సభ్యుడు రామ్‌సునీల్‌రెడ్డి, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరినాథరెడ్డి, డిప్యూటీ ఇఒ గోవిందరాజన్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్‌రెడ్డి తిరుచానూరుకు చేరుకుని పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు.

# కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించిన యువగళం పాదయాత్ర

**కందుకూరువ్రలేటివారిపాలెం(నెల్లూరు) జూలై 15, ప్రభాతవార్త:** తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర శనివారం సాయంత్రం శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కందుకూరు నియోజకవర్గంలోకి ప్రవేశించింది. లింగసముద్రం మండలం రాళ్లపాడు ప్రాజెక్టు సమీపంలోని కొత్తపేట వద్ద ప్రజలు యువనాయకుడికి అపూర్వ స్వాగతం పలికారు.కందుకూరు తెదేపా ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఘనంగా స్వాగతం పలికారు. ఉమ్మడి ప్రకాశం నేతలు బారీగాస్వాగతించారు. సీనియర్‌నేతలు దివి శివరామ్,పోతుల రామారావు, ఇంటూరి రాజేష్, దామచర్ల జనార్దన్,నూకసాని బాలాజి,గొట్టిపాటి రవి, ఎం.ఎం కొండయ్య, ముత్తమల అశోక్‌రెడ్డి, బిఎన్ విజయకుమార్ తదితరులు నాయకులు లోకేష్‌ను సాదరంగా ఆహ్వానించారు.బారీగా జనం తరలి వచ్చారు. దారిపొడువునా కటౌట్లు, ప్లెక్సీలు,స్వాగత ద్వారాలు ఏర్పాటుచేశారు. బాణాసంచాలు, గజమాలలు, మంగళవాయిద్యాలు, డప్పువాయిదాృలతో ప్రజలు నీరాజనలు పలికారు.చీమలపెంట గ్రామస్తులు లోకేష్‌ను కలిసి రాళ్లపాడు ఎడమ కాలువ పొడిగించాలన్నారు. తద్వారా 10గ్రామాలకు సాగునీటి సౌకర్యం కలుగుతుందతన్నారు. అదికారంలోకి వచ్చిన వెంటనే తగిన చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో చుండి, పోలినేనిచెరువు, వలేటివారిపాలెం తదితర గ్రామాల టీడీపీ కార్యకర్తలు పలు వాహనాలలో తరలివెళ్లి పాద యాత్రకు సంఘీబావం తెలిపారు. మండలపార్టీఅధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, మండల కోశాధికారి చెరువుపల్లి సాంబయ్య, పోలినేనిచెరువు పార్టీ అధ్యక్షుడు శనివారం మాల్యాద్రిరెడ్డి,కూనిపాలెం సర్పంచ్ నవులూరి రాజారమేష్,సీనియర్ నేతలు తాటికొండ వెంకటరమణయ్య, చెంచునాయుడు తదితరుల ఆధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు తరలివెళ్లారు.

# జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ప్రహారీ ఆక్రమణ

## మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన టిడిపి కౌన్సిలర్లు

**జగ్గయ్యపేట, జూలై 15, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయ ప్రహారీగోడను కూల్చి బడ్డీకొట్టు ఏర్పాటుచేసిన సంఘటనలో మున్సిపల్ అధికారులు చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోవటంలేదని తెలుగుదేశం పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు ప్రశ్నించారు. శనివారం ఈమేరకు మున్సిపల్ కమిషనర్ సిహెచ్ మల్లేశ్వరరావుకు లిఃత పూరకంగా ఫిర్యాదు అందజేశారు. అనంతరం కౌన్సిలరుల కన్నెబోయిన రామలక్ష్మి, పేరం సైదేశ్వరరావు, నకిరికంటి వెంకట్, గొట్టె నాగరాజు, ఇర్రి నరసింహారావు మాట్లాడుతూ పాత మున్సిపల్ కార్యాలయ గోడను రెండోసారి మరికొంత కూల్చి బడ్డీకొట్టు ఏర్పాటుచేసుకున్న వారిపై టౌన్‌ప్లానింగ్ అధికారులు ఎందుకు స్పందించలేదు, ఆక్రమిత బడ్డీని తొలగించకుండా ఎందుకు తాత్సారం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్థిని ధ్వంసం చేసిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చెయ్యాలని కమిషనర్‌ను కోరారు. కాగా దాదాపు రెండు నెలల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ప్రహారీగోడ కూల్చి బడ్డీని ఏర్పాటుచేసిన సంఘటనపై మున్సిపల్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు అప్పటి ఇన్‌ఛార్జి కమిషనర్ అయిన డిఇఇ ఉలిసి శివకోటేశ్వరరావు తెలిపారు. అయితే శనివారం పట్టణ ఎస్ఐ బివి రామారావును ఈవిషయమై ప్రభాతవార్త ప్రశ్నించగా బడ్డీకొట్టును తొలగించేందుకు పోలీసు సిబ్బందిని పంపాలని కోరుతూ మాత్రమే లేఖ ఇచ్చారని, గోడ కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయలేదన్నారు. పైగా గతంలో ఇచ్చిన లేఖను అప్పుడే మున్సిపల్ అధికారులు వెనక్కుతీసుకున్నారన్నారు.



తొలిసారి గోడ కూల్చిన సంఘటనలో ఇన్‌ఛార్జి కమిషనర్ శివకోటేశ్వరరావు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదుపై తదనంతర చర్యలపై మౌనం వహించటం వలన తిరిగి మళ్ళీ బడ్డీకొట్టును ఆక్రమిత కార్యాలయ స్థలంలో ఏర్పాటుచేశారని పబ్లిక్‌గా ఈవిధంగా మున్సిపల్ కార్యాలయాన్ని ఆక్రమించినా ఎందుకు ఉపేక్షిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు ప్రశ్నిస్తుండగా అధికార వైఎస్ఆర్‌సిపి నాయకులు గాని, మున్సిపల్ పాలకపక్ష సభ్యులు గాని పెదవి విప్పలేదు. ప్రస్తుత కమిషనర్ మల్లేశ్వరరావును ప్రశ్నించగా గోడ కూలిృ బడ్డీకొట్టు పెట్టారని, బడ్డీని తొలగించేందుకు పోలీసుల సహకారం కావాలని రెండు అంశాలతో తాజాగా పోలీసులకు ఫిర్యాదుచేసినట్లు తెలిపారు. ఖాళీగావున్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమించటం సహజం కాగా మరొక అడుగు ముందుకు వేసి నేరుగా మున్సిపల్ కార్యాలయ గోడను కూల్చిమరీ ఆక్రమించటం ద్వారా అధికారపార్టీ వారి నిర్లిప్తవైఖరిపై పట్టణంలో చర్చజరుగుతోంది. తాము కూడా మున్సిపల్ కార్యాలయం ఆవరణలో బడ్డీకొట్లు పెట్టుకుంటామని తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్లు చేస్తున్న వ్యాఖ్యానాలకు అధికార వైఎస్ఆర్‌సిపి నాయకులు ఎలా స్పందిస్తారనేది చూడాల్సివుంది మరి !

# తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో రైల్వే డిఆర్ఎం నియామకం

## - గుంతకల్లు రైల్వే డిఆర్ఎంగా మనీష్ అగర్వాల్

**గుంతకల్లు రైల్వే, జులై 15 ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలతో సహా, జాతీయ స్థాయిలో దేశ వ్యాప్తంగా భారీగా డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం)లను నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం పంపిన ఫైల్‌ను రాష్ట్రపతి ద్రౌపతి ము ర్మ ఆమోద ముద్ర వేశారు. దీంతో రైల్వే బోర్డు ఎస్టాబ్లిష్‌మెంట్ ప్రత్యేక సంచాలకులు శనివారం సాయంత్రం డిఆర్ఎంలుగా నియమితులైన 35 మందికి సంబంధించిన పోస్టింగ్ ఉత్తర్వులను జారీ చేశారు. తెలుగు రాష్ట్రాలకు నియిమతులైన డిఆర్ఎంలు.. గుంతకల్లు డిఆర్ఎంగా ప్రస్తుతం గోరఖ్‌పూర్‌లోనినార్త్ ఈస్టన్ రైల్వే మెకానికల్ క్యాడర్‌లో చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజినీర్‌గా పని చేస్తున్న మనిష్ అగర్వాల్‌ను నియమించగా, విజయవాడ డిఆర్ఎంగా పశ్చిమ రైల్వేలో ఐఆర్‌టిఎస్ అధికారిగా పని చేస్తున్న నరేంద్ర ఆనందరావు పాటిల్‌ను నియమించారు. సెంట్రల్ రైల్వేలో పని చేస్తున్న మరో మెకానికల్ క్యాడర్ అధికారి సౌరభ్ ప్రసాద్‌ను విశాఖపట్నం డిఆర్ఎంగా నియమించారు. ఆగ్నేయ రైల్వేలో ఇంజినీరింగ్ క ఆ్యడర్‌కు చెందిన బర్ధేష్‌కుమార్ జైన్‌ను సికింద్రాబాద్ డిఆర్ఎంగాను, సైత్ ఈస్ట్ సెంట్రల్ రైల్వే ఐఆర్ఎస్ఈఈ అధికారిగా పనిచేస్తున్న లోకేష్ వైష్ణవ్‌ను హైదరాబాద్ డిఆర్ఎంలుగా నియమించారు. దక్షిణ మధ్య రైల్వే ఇంజినీరింగ్‌క్యాడర్‌లో పని చేస్తున్న ఈర్య భూ క్యా విశ్వనాథ్‌ను చెన్నై డిఆర్ఎంగాను వీరితోపాటు మరో 29 మందిని కలిపి మొత్తం 35 మంది డిఆర్ఎం ఆయా డివిజన్లకు నియమించారు.



గుంతకల్లు డిఆర్ఎంగా నియమితులైన మనీష్ అగర్వాల్ నేపథ్యం :

గుంతకల్లు రైల్వే డివిజన్‌కు డార్ఎంగా నియమితులైన మనీష్ అగర్వాల్, యూనియన్ పబ్లిక్ సర్వీస్ క మిషన్ జాతీయ స్థాయిలో నిర్వహించే స్పెషల్ క్లాస్ స్పెషల్ క్లాస్ రైల్వే అప్రెంటీస్ 1992వ బ్యాచ్ ద్వారా ఎంపికై, బీహార్‌లోని ఇండియన్ రైల్వే ఇని స్టిట్యూట్ ఆఫ్ మెకానికల్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో శిక్షణ పొందంఆరు. అనంతరం ఎఎంఇ, డిఎంఇలుగా దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో మౌలాలి, ఖాజీ పేటతో సహా వివిధ ప్రాంతాలలో పనిచేశారు. ప్రస్తుం గోరఖ్‌పూర్‌లోని నార్త్ ఈస్ట్రన్ రైల్వే జోన్‌లో చీఫ్ రోలింగ్ స్టాక్ ఇంజినీర్‌గా పనిచేస్తూ గుంతకల్లు డివిజన్‌కు డీఆర్ఎంగా నియిమతులైయ్యారు.

# విజయవాడ డివిజన్‌లో పలు రైళ్లు రద్దు

**విజయవాడ,జూలై 15,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ డివిజన్ పరిధిలో భద్రతా పనులు కారణంగా దక్షిణ మధ్య రైల్వే అధికారులు పలు ట్రెయిన్లను రద్దు చేసినట్లు వెల్లడించారు.ఈ నెల 17వ నుంచి 23 వరకు కాకినాడ- విశాఖ ఫ్యాసింజర్ స్పెషల్ ట్రైన్ రద్దు చేసారు. ఈ నెల 17 నుంచి 23 వరకు రాజమండ్రి- విశాఖ ప్యాసింజిరద్దు అయింది.ఈ నెల 23వరు విశాఖ-విజయవాడ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ రద్దు చేసినట్లు తెలిపారు.ఈ నెల 18,21,22న దన్‌బాద్- అలెపీ బోకారో ఎక్స్‌ప్రెస్ దారి మళ్ళించనున్నట్లు తెలిపారు.ఈ నెల 21 టాటానగర్-ఎస్ఎంవీ బెంగుళూరు ఎక్స్‌ప్రెస్ దారి మళ్ళింపు దారి మళ్ళించినట్లు తెలిపారు.మొత్తం 12రైళ్ళను రద్దు చేసారు.జ4 రైళ్ళను దారి మళ్ళించారు.మరో రెండు రైళ్ళను పాక్షికంగా దారి మళ్ళించినట్లు దక్షణి మధ్య రైల్వే అధికారులు తెలిపారు.విజయవాడ - బిట్రగుంట రైలు ఈ నెల 16 నుంచి 22 వరకు రద్దయిందివ.బిట్రగుంట- విజయవాడ మధ్య రైలు ఈ నెల 17నుంచి 23 వరకు రద్దు చేసారు.బిట్రగుంట నుంచి ఎంజీఆర్ చెన్నయి సెంట్రల్ రైల్వే ఈ నెల 17 నుంచి 23వ తేదివరకు రద్దు చేసారు.ఎంజీఆర్ చెన్నయి - బిట్రగుంట రైలు ఈ నెల 17నుంచి 23వ తేది వరకు పనిచేయదు. రాజమండ్రి-విశాఖ రైలు ఈ నెల17 నుంచి 23 వరకు రద్దు చేసారు. కాకినాడ పోర్టు నుంచి విశాఖపట్టణం రైలు ఈ నెల 17నుంచి 23వ తేది వరకు రద్దు అయింది. విజయవాడ - విశాఖ పట్టణం రైలు ఈ నెల17 నుంచి 23వతేది వరకు రద్దయింది.

# శనిత్రయోదశి సందర్భంగా శనీశ్వరునికి విశేషాభిషేకాలు

**శ్రీకాళహస్తి, జూలై 15 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది.శనిత్రయోదశి సందర్భంగా తమిళనాడు,కర్నాటకల నుంచి తండోపతండాలుగా జనం కదలి వచ్చారు. శనీశ్వరునికి పూజలు జరిపించారు. అంతేకాక ముక్కోటి దేవతలకు నిలయంగా ఉన్న శ్రీకాళహస్తీశ్వరాలయంలో స్వామి అమ్మవార్ల దర్శనానికి భక్తులు నిరీక్షించారు. ఇక్కడకు వచ్చిన భక్తులకు దర్శనాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు, మరో వైపు దర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు. సమయ పాలనను పాటిస్తూదర్శనాలు కల్పించారు. సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. ఈ నేపధ్యంలో తమిళణాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం భక్త జనంతో కిటకిట లాడింది'. శని త్రయోదశి సందర్భంగా ఆలయంలోని శనీశ్వరునికి షోడషాభిషేకాలు ముఖ్యంగా తైలాభిషేకం, నువ్వులు సమర్పించుటకు భక్తులు గంటల కొద్ది నిరీక్షించారు. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్ మాలిక్, లోకేష్‌రెడ్డి , టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్, సుదర్శనం, వెంకటముని వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహా రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు. ఈ నేపధ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు. ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది. అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తతీసుకున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తులు పెరిగితే సన్నిధివీధి అంతా సందడే సందడిగా మారుతుంది. శనివారం సన్నిధివీధిలో అడుగు తీసి అడుగువేసే పరిస్తితి లేదు.ఇక కార్ల పార్కింగ్‌లోనే దళారుల హావా సాగింది. ఆలయంలో దళారుల దందాకు రక రకాల నిబంధనలున్నా ఆచరణలో అమలు జరగటం లేదు. దాంతో దళారుల వ్యాపారం విచ్చలవిడిగా సాగింది. మరో వైపు కొందరు వ్యాపారులు తమ ప్రతిభనుచూపి భక్తులను బురిడి కొట్టించారు. ఇక్కడ ఒరెగ్యూలర్ ఇఓ లేకపోవటంతో పరిపాలన రోజు రోజుకు అస్తవ్యస్తంగా మారుతుంది. మూడు రోజులుగా అందుబాటులో ఇఓ లేరు, ఆయన 7 జిల్లాలకు అధికారి కావటంతో ఇక్కడ పరిపాలనపై పట్టు సాధించలేక పోతున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ పాలనలో చోటు చేసుకుంటున్న లోపాలను స్థానిక నాయకుడు పట్టించుకునే పరిస్థితిలో లేదు. మరి ఆ భోళాశంకరుని దయ ఎప్పుడు కల్గుతుందో ఏమో చూడాలి.



# ఒక్కచోట కూడా ఎమ్మెల్యేగా గెలవని పవన్‌కళ్యాణ్

## నీది సిఎంను విమర్శించే స్థాయి కాదు - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

**వెంకటగిరి, జులై 15, ప్రభాతవార్త:** జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ ఒక్కచోట కూడా గెలవలేని అతను సీఎం జగన్మోహన్‌రెడ్డిని విమర్శించే స్థాయి లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరికి వస్తున్న సందర్భంగా వెంకటగిరిలోని ఎస్ఎల్ఆర్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిలతో కలిసి ఆయన సమావేశం నిర్వహించారు. రాష్ట్ర ప్రజలు పవన్‌కళ్యాణ్‌ను ఛీ కొడుతున్నట్లు విమర్శించారు. 175 నియోజకవర్గాల నుండి ఆయన పోటీ చేసినా ఒక చోట కూడా గెలవలేరని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉంటే ఆయన వీరిని విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్టీఆర్ కుటుంబాన్ని నాశనం చేశాడని విమర్శించారు. మామకు వెన్నుపోటు పొడిచి సీఎం అయ్యాడు అని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో వైసీపీ విజయం సాధిస్తుందని తెలిపారు. నేదురుమల్లి కుటుంబం క్రమశిక్షణకు మారు పేరని తెలిపారు. రామ్‌కుమార్‌రెడ్డి తండ్రి సీఎంగా, తల్లి మంత్రిగా పని చేసి రాష్ట్రంలో ఎంతో మంచి పేరు తెచ్చుకున్నట్లు చెప్పారు. వారు ఉన్న పార్టీలో క్రమశిక్షణ కలిగిన నేతలుగా గుర్తింపు ఉందన్నారు. రామ్‌కుమార్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకోవాలని తెలిపారు. అందరూ వివాదాలను పక్కకు పెట్టి పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. సీఎం జగన్మోహన్‌రెడ్డి సభను అందరూ కలిసికట్టుగా విజయవంతం చేయాలని తెలిపారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వైసీపీ పార్టీ టిక్కెట్ ఇచ్చి అందరం అఖండ మెజారిటీతో ఆనం రామనారాయణరెడ్డిని గెలిపిస్తే ఆయన అందరినీ మోసం చేశారని తెలిపారు. ఈ నెల 21వ తేది సీఎం జగన్మోహన్‌రెడ్డి వెంకటగిరి వస్తున్న సందర్భంగా అందరికీ మేలు చేస్తారని తెలిపారు. 2024 సంవత్సరంలో జరగబోవు ఎన్నికల్లో వైసీపీని అఖండ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ చేయగలిగింది రామ్‌కుమార్‌రెడ్డి చెబుతారని ముక్కుసూటి మనస్తత్వం కలిగిన వ్యక్తి అని తెలిపారు.



నన్ను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో పెట్టి గెలిపించారని చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్యేలు సంజీవయ్య ఆదిమూలం, ఎమ్మెల్సీలు బల్లి కళ్యాణచక్రవర్తి, మురళీధర్, రఘురాం, చిత్తూరు జెడ్పీ చైర్మన్ వాసు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ శారద, మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్క వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ గంగాధర్, ఎంపీపీ తనూజరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాశీ యాత్రికులకు టికెట్ ధరకే ప్రత్యేక రైలు బోగీలు ఏర్పాటు చేయాలి

**విజయవాడ, జులై 15, ప్రభాతువార్త' :** తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ కాశీ యాత్రీకులకు రైల్వే టికెట్ ధరకే ప్రత్యేక భోగీలు ఏర్పాటు చేయాలని ప్రధాని నరేంద్ర మోదీని కోరుతూ శ్రీ ఆది శంకరాచార్య గోసేవా ట్రస్ట్ విజయవాడ వ్యవస్థాపక అధ్యక్షులు మరియు శ్రీ కంఠ ఋష్యాశ్రమం వ్యవస్థాపకులు శ్రీకంఠ బాబాజీ పుల్లేటికుర్తి మాధవ రామ కామేశ్వర శర్మ మీడియా సమావేశంలో తెలిపారు. గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా న వ మా వే శం లో ఆయన మాట్లాడుతూ పవిత్ర కార్తీక మాసంలో కాశీ వెళ్లే ఆంధ్రప్రదేశ్ భక్తులకు తిరుపతి, విజయవాడ, విశాఖ పట్నం నుండి ప్రత్యేక రాయి తీలతో ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని భారతీయ సనాతన హిందు ధర్మంలో తీర్థయాత్రలు ఒక బాగం' జీవితంలో ఒకసారయినా కాశీని దర్శించి 9 రోజులు కాశీవాసం చేసి మోక్షాన్ని పొందాలని తెలుగు వారికోసం రాబోయే కార్తీక మాసంలో అతి తక్కువ ధరకే రానుపోను టికెట్లతో 10 రోజులు వసతి కల్పిస్తామన్నారు. ధర్మ పరిరక్షకుడైన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కాశీని భవ్యకారి దివ్యకాశీకి కార్తీకమాసంలో 3000 మంది బ్రాహ్మలను తీసుకెళ్ళి కాశీని చూపించాలనే శ్రీ ఆదిశంకరాచార్య గోసేవా ట్రస్ట్ చేసే ప్రయత్నంలో తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం నుండి వారణాశికి టికెట్ ధరకే ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని, హిందూ భక్తులకు ఎట్టి ఆటంకాలు కలుగకుండా కాశీయాత్రలు నిర్వహించేలా చూడాలని ఆయన అభ్యర్థించారు. వీరితో ట్రస్ట్ ప్రెసిడెంట్ రమణమూర్తి, ఆంధ్రప్రదేశ్ శబరిమలై అయ్యప్ప సేవా సమాజం వైస్ ప్రెసిడెంట్ చిత్రపు శ్యామ సుదర్శన్‌రావు, కృష్ణాజిల్లా బ్రాహ్మణ సేవాం సంఘం అధ్యక్షులు ప్రయాగ కృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీకంఠ బాబాజీ

# ఫ్రాన్స్ అధ్యక్షుడి సతీమణికి పోచంపల్లి చీరను బహూకరించిన ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి**

**హైదరాబాద్,జూలై15:** తెలంగాణ ఖ్యాతి ఖండాంతరాలకు వ్యాపిస్తున్నది. భారత ప్రధాని నరేంద్రమోడీ ఫ్రాన్స్ పర్యటన సందర్భంగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఆమ్మాన్యుయేల్ మెక్రాన్‌కు చందనపు చెక్కతో చేసిన సితార సంగీత వాయిద్యాన్ని, సరస్వతి విగ్రహాలు కానుకగా అందజేశారు. అలాగే మెక్రాన్ సతీమణి బ్రిగెట్టి(ఆ దేశ ప్రథమ మహిళ)కి చందనం పెట్టెలో తెలంగాణకు చెందిన పోచంపల్లి (చేతితో నేసిన) సిల్క్ ఇకత్ చీరను బహూకరించారు. ప్రధాని నరేంద్రమోడీ రెండు రోజుల పర్యటన ముగిసింది. ఈ సందర్భంగా ఇరు దేశాభినేతలు బహుమతులు ఇచ్చిపుచ్చు కున్నారు. ఫ్రాన్స్ పర్యటనలో భాగంగా మోడీకి కూడా మెక్రాన్,ఫ్రాన్స్ ప్రధాని పలు బహుమతులను ఆందజేశారు. కాగా, శుక్రవారం పారిస్‌లో అట్టహాసంగా జరిగిన బాస్టీల్ డే పరేడ్ వేడుకలకు ప్రధాని మోడీ గౌరవ అతిథిగా హాజరైన సంగతి తెలిసిందే. ఈ పర్యటనలో ప్రధాని మోడీ అరుదైన గౌరవాన్ని అందు కున్నారు. ఫ్రాన్స్ అత్యున్నత పౌర,సైనిక పురస్కారమైన గ్రాండ్ క్రాస్ ఆఫ్ ది లీజియన్ ఆఫ్ ఆనర్‌తో మెక్రాన్ ప్రధాని మోడీని సత్కరించారు.



జగనన్న సురక్ష సభలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

# గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా జగనన్న పరిపాలన

**జగ్గయ్యపేట, జూలై 15, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ స్వరాజ్య స్థాపన దిశగా కొనసాగుతుందని ప్రభుత్వవిప్, ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని 14వ సచివాలయం (30, 31 వార్డులు), 6వ సచివాలయం (16, 17 వార్డులు), మండలంలోని బండిపాలెం గ్రామంలో శనివారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఉదయభాను ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఏరాష్ట్రంలో లేని విధంగా ప్రజలకు మేలు చేసే ఆలోచనలతో సచివాలయ వ్యవస్థను ప్రవేశపెట్టి నిరంతరం సంక్షేమం, అభివృద్ధి గురించి తపన పడుతున్న సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి జగనన్న సురక్ష వంటి బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టటం ప్రశంశనీయమన్నారు. నయాపైసా ఖర్చు లేకుండా అవసరమైన పత్రాలను ప్రజలు పొందుతున్నారన్నారు. గతంలో ధృవీకరణ పత్రాలు పొందాలంటే కార్యాలయాల చుట్టూ తిరుగవలసి వచ్చేదని, నేడు జగనన్న సురక్ష ద్వారా ఇంటి వద్దకే వాలంటీర్ వ్యవస్థ అవసరమైన ధృవపత్రాలను ఉచితంగా అందిస్తోందని వివరించారు. కార్యక్రమాల్లో కెడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్‌చైర్మన్లు తుమ్మల ప్రభాకర్, హాఫీజున్నీసా పఠాన్ ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్లు పి రోశయ్య, గింజుపల్లి వెంకట్రామయ్య, తన్నీరు నాగమణి-నాగేంద్ర, కాశీ కిషోర్, దువ్వల రామకృష్ణ, పట్టణ సచివాలయాల కన్వీనర్ తుమ్మేపల్లి నరేంద్రరావు, లాహోరి బద్దునాయక్, బాజీ, భవానీప్రసాదు, కుంచపు నారాయణ, షేక్ మునిహేర, వార్డు గృహసారధులు, తదితర వైఎస్ఆర్‌సిపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు.




నకిలీ దంత వైద్యుడి వద్ద జప్తు చేసిన వస్తువులు

# నకిలీ దంత వైద్యుడు సహా ఫోర్జరీ సర్టిఫికెట్ తయారీదారుడి అరెస్టు

**హైదరాబాద్, జూలై 15, ప్రభాతవార్త:** పాతబస్తీలో ఓ నకిలీ దంత వైద్యుడిని, అతనికి ఫోర్జరీ సర్టిఫికేట్‌ను అమ్మిన మరో నేరగాడిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఇతని వద్ద నుంచి దంత వైద్యం చేసేందుకు అవస రమయ్యే ఉపకరణాలతో పాటు నకిలీ సర్టిఫికేట్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు శనివారం మీడి యాకు వెల్లడించారు. ఫలక్‌నుమాలోని జుబైల్ కాలనికి చెందిన ఖాజా ముజమి లుద్దీన్ (29) ఇంటర్ ఫెయిల్ అయిన వ్యక్తి. 2016 నుంచి 2020 వరకు నాలుగేళ్ల పాటు మాసాబ్‌టాంక్ వద్ద గల మిస్వాక్ డెంటల్ ఆసుప త్రిలో ఓ వైద్యుడి వద్ద సహాయకుడిగా పనిచేశాడు. ఈ సందర్భంగా దంత వైద్యం గురించి కొంత అవగాహన పెంచుకున్నాడు. దీని తరువాత మలక్‌పేట్‌లోని తన మిత్రుడు సయ్యద్ అబ్దుల్ అస్లాం (23)ని కలిసి తనకు నకిలీ దంత వైద్యుడి సర్టిఫికేట్ ఇప్పించమని కోరగా అందుకు అతను అంగీకరించాడు. కర్నాటక స్టేట్ డెంటల్ కౌన్సిల్ పేరిట బిడిఎస్ ఉత్తీర్ణుడైనట్లు ఖాజా ముజమి లుద్దీన్‌కు అస్లాం నకిలీ సర్టిఫికేట్ ఇచ్చాడు. దీని తరువాత ఖాజా ముజమిలుద్దీన్ శాలిబండలో గల ఆక్సిజన్ డెంటల్ క్లినిక్‌లో దంతవైద్యుడిగా చేరి రోగులను ఏమార్చ సాగాడు.కాగా ఖాజాముజమిలుద్దీన్ వ్యవహా రరంపై పక్కా సమాచారం అందు కున్న సౌత్,ఈస్ట్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రమేష్ నాయక్ నేతృత్వంలోని పోలీసు బృందం శుక్రవారంరాత్రి ఖాజా ముజమిలుద్దీన్‌ను అరెస్టు చేసి అంతని బండారాన్ని రట్టు చేశారు. ఈ సందర్భంగా ఇతనితోపాటు అస్లాంను కూడా అరెస్టు చేసివారివద్ద నుంచి నకిలీ సర్టిఫికేట్‌తో పాటు బల్దియా నుంచి అను మతుల పత్రాలు, రెండు సెల్‌ఫోన్లను.

ఇంకొన్ని ఉపకరణాలను జప్తుచేశారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ శాలిబండ పోలీసులకు అప్పగించారు.

# ప్రజా ప్రభుత్వం రావాలి..ఫ్యూడల్ రాజ్యం పోవాలి

## బిజెపి భూస్వాముల అధ్వర్యంలో బిఆర్ఎస్ అరాచక పాలనపై అవగాహన కోసమే పాదయాత్ర

### కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క


శనివారం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతున్న భట్టి విక్రమార్క

**హైదరాబాద్,జూలై 15 ప్రభాతవార్త:** దేశంలో క్యాపిటలిస్టు వర్గల్‌జాతి సంస్థల అధ్వర్యంలో రాష్ట్రంలో భూస్వాముల అధ్వర్యంలో అరాచక పాలన నడుస్తున్నదని ప్రజలకు అవగాహన కలిపించేందుకు పాదయాత్ర చేశానని కాంగ్రెస్ శాసనసభ పక్షనేత భట్టి విక్రమార్క చెప్పారు. ఇందిరాభవన్‌లో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ బలంగా ఉందని తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం రావాలని భట్టివిక్రమార్క ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఫ్యూడల్, దేశంలో క్యాపిటలిస్టులు కలిసి తెలంగాణని ఇబ్బంది పెడుతున్నారని భట్టి మండిపడ్డారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉండే ప్రభుత్వాన్ని తీసుకొస్తామని ధీమాను వ్యక్తంచేశారు. సంపద, వనరులు స్వేచ్ఛ పాలకులకు మాత్రమే పరిమితమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ళలో ఏదో అద్భుతం జరుగుతున్నట్లు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు భ్రమ కలిపిస్తున్నారు అని విస్మయం వ్యక్తం చేశారు. తెలంగాణ వనరులు ప్రభుత్వ పెద్దలు దోచేస్తున్నారని ఆరోపించారు. ధరణి అనేది ఒక మహమ్మారిగా మారిందని విమర్శించారు.ధరణిలో మా భూములు మాకు కాకుండా చేస్తున్నారని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో యువత నిరాశలో ఉన్నారని టెబుల్ టెన్నిస్ మహిళా క్రీడాకారిణి జీవితాన్ని భట్టి వివరించారు. టెబుల్ టెన్నిస్ క్రీడాకారిణి దళిత మహిళ ఉద్యోగం దొరకక పోవడంతో సోడాలు కొట్టుకొని బ్రతుకుతున్నదని ఆయన చెప్పారు. వ్యాయామ ఉపాధ్యాయ శిక్షణ పొందిన ఆ మహిళ తొమ్మిదేళ్ళగా టీచర్ల భర్తీ నియామక ప్రక్రియ చేపట్టక పోవడంతో నిరుద్యోగిగా ఉందని ఆయన చెప్పారు. వృత్తికులాలు నిర్వీర్యం చేయడంతో బీసీలు, మధ్య తరగతి వెల్లంకపోయిందని రైతాంగ అన్యాయానికి గురవుతున్నారని ఆయన అన్నారు.చేనేత కార్మికులు జీఎస్టీ వల్ల ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. సింగరేణిని బొందపెడుతున్న బిఆర్ఎస్‌ను బొందపెట్టాలని కాంగ్రెస్ కి పట్టంకట్టాలని నిరుద్యోగులు విద్యార్థులు భావిస్తున్నారని ఆయన చెప్పారు. ఇరిగేషన్‌లో కెసిఆర్ టోటల్‌గా ఫెయిల్ అయ్యారని ఆయన చెప్పారు. కెసిఆర్ పాలనలో ఒక్క వర్గం కూడా సంతోషంగా లేరు. స్వేచ్ఛలేకుండా పోయింది. భయం భయంగా బతుకాల్సిన పరిస్థితి తెలంగాణలో వుంది.

తెలంగాణలో సామాజిక ఆర్థిక అంతరాలు కూడా పెరుగుతున్నాయి. వేల కోట్ల కాంట్రాక్టులు పొందిన కాంట్రాక్టర్లు ఒక పక్క తినడానికి తిండిలేని ప్రజలు మరోపక్క, 20మిలియన్ స్క్వేర్‌ఫీట్స్ రియల్టర్లు ఒక పక్క 20 గజాల స్థలం కూడా లేని పేదలు మరో పక్క ఉన్నారని అందుకే ఇందిరమ్మరాజ్యం రావాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అందుతున్న సాగునీరంతా కాంగ్రెస్ చలవే, కాంగ్రెస్ నిర్మించిన ప్రాజెక్టుల నుంచి నీరు అందుతుంది. కొత్తగా కట్టిన ప్రాజెక్టులనుంచి ఎకరం భూమికి కూడా నీరు అందడం లేదు. ఏ ఐ సి సి ఆదేశాల మేరకు మార్చి 16 నుంచి జూలై 2 వరకు 1364 కి.మీ మేరకు పీపుల్ మార్చ్ చేశానని ఆయన చెప్పారు. గతంలో కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ప్రాజెక్టులు సందర్శించి సెల్ఫీలు తీసుకుంటూ వాటి ప్రాముఖ్యతను నిర్మాణ వ్యయాలను ప్రజలకు వివరిస్తాం అని భట్టి విక్రమార్క అన్నారు.

# 18న రైతుల రుణమాఫీ కోసం ఆందోళన

### బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఇంచార్జ్ గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ గత ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు.2018లో కెసిఆర్ ప్రభుత్వం లక్ష రూపాయల వరకు రైతుల అన్ని రుణాలను మాఫీ చేస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చినప్పటికీ రుణమాఫీ ఇప్పటి వరకు జరుగలేదన్నారు. తక్షణమే రైతులకు ఇచ్చిన రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ తీరును నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా అధ్వర్యంలో ఈనెల 18ననిరసన ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు,రైతులకు లక్షరూపాయలలోపు ఉన్న రుణాలను వెంటనే మాఫీచేయాలని డిమాండ్‌చేస్తూ నిరసనలు చేపడతామన్నారు.

# నేటి నుంచి పాత పెన్షన్ సాధన సంకల్ప యాత్ర

### జోగులాంబ గద్వాల జిల్లా నుంచి ప్రారంభం

### సిపిఎస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** సీపీఎస్‌ను రద్దు చేసి.. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలనే ప్రధాన డిమాండ్‌తో నేటి(ఆదివారం) నుంచి సంకల్ప యాత్రను సీపీఎస్ యూనియన్ ప్రారంభించనుంది. రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల గుండా సీపీఎస్ ఉద్యోగ, ఉపాధ్యాయులను సామాజిక భద్రత కలిగించే పాత పెన్షన్ ఆవశ్యకతను ప్రభుత్వ దృష్టికి తెలియజేడానికి సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్వాల్ శ్రీకాంత్, కోశాధికారి ఈడిగ నరేష్ గౌడ్ రాష్ట్ర బృందం నేడు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లో మొదలై రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా, రెవిన్యూ కేంద్రాల్లో జులై 31 వరకు ఈ యాత్ర కొనసాగనుందని సీపీఎస్ రాష్ట్ర అధ్యక్షులు స్థితప్రజ్ఞతెలిపారు. ముగింపు యాదాద్రి జిల్లాలోని శ్రీలక్ష్మినరసింహాస్వామి క్షేత్రంలో ముగుస్తుందని తెలిపారు. టిప్పటికే రాష్ట్రంలోని టీజీవో, టీఎన్ జీవో, పీఆర్‌టీయూ టీఎస్, రెవిన్యూ, ట్రెసా, జ్యూడిషియల్, అగ్రికల్చర్, ఇరిగేషన్, వైద్య, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్, ఎస్‌టీయూ టీఎస్ ఇతర ఉపాధ్యాయ సంఘాలు సీపీఎస్ చేస్తున్న ఓపీఎస్ సాధన సంకల్ప యాత్రకు సంపూర్ణ మద్దతు తెలిపాయని చెప్పారు. ఇప్పటికే దేశంలో 5 రాష్ట్రాలు సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌స్కీమ్‌ను అమలు చేయనున్నట్టు ప్రకటించాయని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కూడా సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఫుడ్ కమిషన్ సభ్యులు, ఇంచార్జ్ చైర్మన్‌గా గోవర్ధన్‌రెడ్డి



**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులుగా, అదేవిధగా ఇంచార్జ్ చైర్మన్‌గా కొంతం గోవర్ధన్‌రెడ్డి ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. శనివారం ఈ మేరకు వినియోగదారులు, ఫుడ్ అండ్ సివిల్ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఉన్న ఈ ఖాళీ స్థానంలో గోవర్ధన్‌ను నియమిస్తున్నట్లు ఉత్తర్వులలో పేర్కొంది.

# మంత్రిహరీష్‌రావు సమక్షంలో పలువురు బిఆర్ఎస్‌లో చేరిక

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** నాటి సమైక్య పాలనలో తెలంగాణ దుర్భిక్షంగా ఉండేదని..నేడు సిఎం కెసిఆర్ నేతృత్వంలో స్వపరిపాలనలో సుభిక్షంగా అభివృద్ధి, సంక్షేమంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మెదక్, సంగారెడ్డి నియోజ వర్గాలకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అయా పార్టీలకు రాజీనామా చేసి జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే హ్యాండ్లుమ్యూ కార్పోరేషన్ చైర్మన్ చింత ప్రభాకర్‌ల అధ్వర్యంలో శనివారం మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మంత్రి హరీష్‌రావు గులాబీ కుండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. కార్యక్రమంలో జయరాములు, కృష్ణ, అంజనేయులు, లక్ష్మయ్య, శ్రీనివాస్‌గౌడ్, మన్నే మల్లేశం, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలి

### జిల్లాలకు అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలకు మంత్రి ఎర్రబెల్లి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** నూతన గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణాలు వేగంగా పూర్తిచేయాలని, హరితహారంలో లక్ష్యాలకనుగుణంగా గ్రామాల్లో మొక్కలు విరివిగా నాటాలని, దశాబ్ది సంపద వనాలు, హార్టికల్చర్ ప్లాంటేషన్ పనులలో వేగం పెంచాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అధికారులను ఆదేశించారు. శనివారం సచివాలయంలో జిల్లాల అదనపు కలెక్టర్లు, డిపిఓలు, డిఆర్‌డిఓలతో పంచాయతీరాజ్ కమిషనర్ హనుమంతరావు, స్పెషల్ కమిషనర్ ప్రసాద్‌లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నేతృత్వంలో ప్రభుత్వం అన్ని గ్రామాలను కడిగిన ముత్యంలా చేశారన్నారు. వారి ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలో 12,769 గ్రామపంచాయతీలలో 6544 గ్రామపంచాయతీ భవనాలు ఉన్నాయన్నారు. మిగిలిన 6,255 గ్రామపంచాయతీ భవనాల నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తిచేయాలని ఆదేశించారు. హరితహారంలో భాగంగా పంచాయతీరాజ్ శాఖకు 6.7కోట్ల మొక్కలు నాటే లక్ష్యం ఇవ్వగా ఇప్పటి వరకు 2.25కోట్ల మొక్కలు నాటినట్లు మంత్రి ఎర్రబెల్లి తెలిపారు. మిగిలిన మొక్కలను కూడా త్వరగా నాటాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా కొత్త వ్యవసాయ భూముల్లో దశాబ్ది సంపదవనాలు ఏర్పాటు చేయాలని, హార్టికల్చర్ ప్లాంటేషన్‌ను 50వేలచోట్ల చేయాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు, డిఆర్‌డిఓ, డిపిఓలు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని సెప్టెంబర్ 1న చలో హైదరాబాద్

### 18, 19 తేదీల్లో మండలాల్లో బైక్ ర్యాలీలు

### ఆగస్టు 12న జిల్లా కేంద్రాల్లో ర్యాలీలు, ధర్నాలు

### దశల వారీగా పోరాట కార్యక్రమాలు ప్రకటించిన యుఎస్‌పిసి

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విద్యా, ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయులు సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యుఎస్‌పీసీ) నిర్ణయించింది. అలాగే జులై18, 19 తేదిల్లో మండలాల్లో బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్టు యుఎస్‌పీసీ నేతలు తెలిపారు. భవిష్యత్ కార్యాచరణను నిర్ణయించడం కోసం యుఎస్‌పీసీ శనివారం టీఎస్ యూటీఎఫ్ కార్యాలయంలో సమావేశం నిర్వహించింది. సమావేశంలో స్టీరింగ్ కమిటీ నాయకులు చావ రవి జంగయ్య, లక్ష్మారెడ్డి, వై అశోక్ కుమార్, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, లింగారెడ్డి, పోచయ్య, సైదులు, బి.కొండయ్య,హరికృష్ణ, శ్రీను నాయక్, సయ్యద్ షౌకత్ అలీ, కొమ్ము రమేష్, విజయ్‌కుమార్, జాదవ్ వెంకట్రావ్ తది తరులు పాల్గొన్నారు.స్టీరింగ్ కమిటీలో తీసుకున్న నిర్ణయాలను సమావేశం అనంతరం నాయకులు మీడియాకు తెలిపారు. తెలంగాణ మొదటి పీఆర్‌సీ కమిటీ గడువు ముగిసినందున వెంటనే రెండవ పీఆర్‌సీని నియమించాలని తీర్మానించారు. జులై 1,2023నుంచే మధ్యంతర భృతిని ప్రకటించాలి, రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్‌విధానాన్ని అమలు చేయాలి. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతుల కోడ్‌ను రూపొందించాలి, జూనియర్ లెక్చరర్ పోస్టుల్లో స్కూల్ అసిస్టెంట్స్‌కు 40 శాతం ప్రమోషన్ కోటాను పునరుద్ధరించాలి. ఉద్యోగుల ఆరోగ్య పథకం(ఇహెచ్ఎస్) ఉద్యోగులపై భారం పడకుండా సమర్థవంతంగా అమలు చేయాలని సమావేశం తీర్మానించిందని తెలిపారు. జీవో 317 అమలు అనంతరం బ్లాక్ చేసిన 13 జిల్లాల స్పౌజ్ బదలీలను వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 22వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులను, 2015లో రేషనలైజేషన్ సందర్భంగా సర్‌ప్లస్ పేరుతో డీఈవో పూల్‌లో ఉంచిన మరొక 6వేల ఖాళీ పోస్టులను బదలీలు, పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలని సమావేశంలో తీర్మానించినట్టు తెలిపారు.

# వర్షాకాల పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీవర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలి: మందకృష్ణ మాదిగ


శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

**హైదరాబాద్ (సికింద్రాబాద్), జూలై 15 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో ఎన్నికల ప్రచారం కోసం 2013లో వచ్చిన మోడీ బీజేపీ అధికారంలోకి వస్తే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని చెప్పారని, ఇందుకు సాక్షం కూడా వెంకయ్య నాయుడు, కిషన్‌రెడ్డిలేనని మందకృష్ణ మాదిగ తెలిపారు. పార్సిగుట్టలోని జాతీయ ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిపిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణకు చట్టబద్దత కల్పిస్తామని ఇచ్చిన హామీని తప్పారని అన్నారు. ప్రధాని మోడి ఇప్పటికే మూడుసార్లు హామీ ఇచ్చారని, ఇచ్చిన ప్రతిసారి కిషన్‌రెడ్డి కూడా పక్కనే ఉన్నారని అన్నారు. రానున్న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని పెట్టాలని మందకృష్ణ మాదిగ కోరారు. ఎస్సీ వర్గీకరణ కోసం బీజేపీలో సాధారణ కార్యకర్త నుంచి అందరు అంగీకరిస్తున్నారని, పార్లమెంట్‌లో మాత్రం బిల్లు పెట్టడం లేదని తెలిపారు. ఇంకా ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థంకావడం లేదని అన్నారు. ఇంకా జాప్యం చేస్తే దక్షిణాదిలో మాదిగలు పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేసినట్లుగా బీజేపీని నిందించే పరిస్థితి వస్తుందని తెలిపారు. వర్గీకరణ సాధించుకునేందుకు కార్యచరణ సిద్దం చేసుకుంటామని తెలిపారు. ఆగస్టు రెండో వారంలో మాదిగల శక్తిని బీజేపీ చూడాల్సి వస్తుందన్నారు. విశ్వరూప మహాసభ, ఆగస్టు రెండోవారంలో హైదరాబాద్ శివారులో మీటింగ్ జరుపుకుంటున్నట్లు తెలిపారు.వర్గీకరణ విషయంలో రాష్ట్ర బీజేపీ ప్రముఖులు చొరవతీసుకోవాలని కోరారు. లేందటే వారివారి ఇళ్ళను ముట్టడిస్తామని మందకృష్ణమాదిగ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్‌పీ జాతీయ నాయకులు రాగటి సత్యం మాదిగ, మంద కుమార్ మాదిగ, తిప్పారపు లక్ష్మణ్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షుడు సోమశేఖర్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర ప్రధానకార్యాదర్శి రాగల్ల ఉపేందర్, ఎంఎస్‌పీ సికింద్రాబాద్ కోఆర్డినేటర్ డప్పు మల్లికార్జున్ మాదిగ, ఎంఆర్‌పీఎస్ జిల్లా కన్వినర్ గణేస్ మాదిగ, బిక్కి మురళి కృష్ణ, నర్సయ్య మాదిగ, రవి మాదిగ, అరుణ్ మాదిగ, శ్రీశైలం, అజిత్, మహేష్, నరసింహ్మా, రేణుక, నర్సింగ్, శాంసన్ తదితరులు పాల్గొన్నారు.

# దొరపాలనలో ఆత్మహత్యలే శరణ్యం

### వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో దొర పాలనలో జనాలకు ఆత్మహత్యలే శరణ్యమే, ఉరి తాళ్లే దిక్కు అని వైఎస్సాఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు ట్వీట్ చేశారు. ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, జీతాలు రాక ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాలాగా మరొకరికి కష్టం రాకూడదని లేఖలు రాసి మరీ ప్రాణాలు వదులుతున్నారన్నారు. చివరకు పథకాలు దక్కాల్నా గుండెలు ఆగాల్సిందేనన్నారు. నల్గొండలో మిషన్ భగీరథ కాంట్రాక్టు కార్మికులుగా పనిచేసిన, దంపతులను పొట్టపెట్టుకున్న పాపం బందిపోట్ల అధ్యక్షులు కెసిఆర్‌దే అన్నారు. గతంలో జీతాలు రావడం లేదని భర్త మహేష్ ఆత్మహత్య చేసుకుంటే భార్య పుష్పలత సైతం అదేకారణంతో ప్రాణాలు విడిచిందన్నారు. అనాథలైన ఇద్దరి బిడ్డల శాపం ఈ సర్కారుగా ఖచ్చితంగా తగులుతుందన్నారు. అభివృద్ధి అంటూ గొప్పలు చెప్పే మంత్రి హరీష్‌రావుకైనా మిషన్ భగీరథ కార్మికుల కష్టాలలు పట్టడం లేదన్నారు.మిషన్ భగీరథలో పనిచేసే 16వేలమంది కాంట్రాక్టు ఉద్యోగులకు శ్రమకు తగ్గవేతనాన్ని పెంచి, వారికి ఉద్యోగ భద్రతకల్పించాలన్నారు. ఇంకో కుటుంబంప్రాణాలు తీసుకోకముందే మొద్దునిద్ర వీడాలన్నారు.

# ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలి

### టిఎస్ఆర్‌టిసి జెఎసి చైర్మన్ అశ్వద్ధామరెడ్డి, కన్వీనర్ హానుమంతు ముదిరాజ్

**హైదరాబాద్, జూలై 15 ప్రభాతవార్త:** తమ సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికులు, ఉద్యోగులు మరో పోరాటానికి సిద్ధం కావాలని టిఎస్ఆర్‌టిసి జేఏసీ కన్వీనర్ హనుమంతు ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఆర్టీసి సమస్యల పరిష్కారంలో, ఉద్యోగులు, కార్మికుల్లో చైతన్యం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో టిఎస్ఆర్‌టిసి జేఏసీ ఆధ్వర్యంలో బస్‌డిపోలను సందర్శించి కార్మికులకు కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని జేఏసీ చైర్మన్ అశ్వద్ధామరెడ్డితో కలిసి పంపిణీచేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఎస్ఆర్‌టిసిలో కార్మికులపై అధికారు వేదింపులు తారస్థాయికి చేరడంతో కార్మికులు మృతి చెందుతున్నారని, పే స్కేల్ చేయకుండా డిఏలు ఇవ్వకుండా రావాల్సిన బకాయిలు ఇవ్వకుండా ఆర్థికంగా ఆర్టీసి కార్మికులను ఆర్టీసి కార్మికులను టిఆర్ఎస్‌ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. ఇప్పటికైనా ఆర్టీసి కార్మికులు మేల్కొని పోరాటానికి సిద్దం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కోకన్వీనర్‌లు నరేందర్, అబ్రహం, సుద్దాల సురేశ్, హరికిషన్, ఎర్రస్వామి, జేఏసీ భాగస్వామ్య మిత్రులు పాల్గొన్నారు.

# ఒయులో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల మహా ధర్నా


ఒయులో శనివారం ధర్నా నిర్వహిస్తున్న 12వర్సిటీల కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు

**హైదరాబాద్ (ఉప్పల్), జూలై 15 ప్రభాతవార్త :** కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ ఒయులో తలపెట్టిన మహా ధర్నా విజయవంతమైంది. రాష్ట్ర వ్యాప్తంగా 12 యూనివర్సిటీల నుంచి హాజరైన కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఒయు అర్ట్స్ కళాశాల ప్రధాన రహదారి పక్కన మహా ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమానికి ఒయు టీచర్స్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ ప్రొఫెసర్ జి.మల్లేష్ హాజరై మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా బోధన, పరిశోధన, పరిపాలన విధుల్లో కాంట్రాక్ట్ ప్రొఫెసర్లు పనిచేస్తున్నారని చెప్పారు. రెగ్యులరైజ్ చేయాలనే కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు డిమాండ్ చాలా న్యాయబద్దమైందని పేర్కొన్నారు. ఒయు మ్యాథమెటిక్స్ హెడ్ ప్రొఫెసర్ కిషన్ మాట్లాడుతూ కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లతోనే నేడు యూనివర్సిటీలు నడిపిస్తున్న పరిస్థితి ఉందన్నారు. రెగ్యులర్ టీచింగ్ ప్యాకల్టీలతో సమానంగా అన్ని అర్హతలతో యూనివర్సిటిలలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు పనిచేస్తు న్నారన్నారు. పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు ఎస్.నాగేశ్వర్‌రావు మాట్లా డుతూ అన్ని అర్హతలతో ఎన్నో ఏళ్లుగా యూనివర్సిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ల పట్ల శ్రమదోపిడికి పాల్పడుతుందన్నారు. ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు ఉదయ్ మాట్లాడుతూ యూనివర్సిటీల పట్ల రాష్ట్ర ప్రభుత్వంనిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. ఈకార్యక్రమంలో ఒబిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేలాద్రి, విద్యార్థి నాయకులు రామకృష్ణ, సుమంత్, జెఎసి స్టేట్ కన్వీనర్ డా.కరుణాకర్‌రావు, బైరి నిరంజన్, డా.రాజేష్, డా.పరందాములు,డా.దత్తహరి,నారాయణగుప్త,డా.చింతా శ్యాంసుందర్, డా.భూమయ్య, రవికుమార్; డా.యశ్వంత్, డా.సురేష్, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరో ప్రపంచంగా హైదరాబాద్ : మంత్రి మల్లారెడ్డి


అవగాహన ఒప్పంద పత్రాలతో మంత్రి మల్లారెడ్డి, టాస్క్, పలు సంస్థల ప్రతినిధులు

### గచ్చిబౌలిలో ఘనంగా వరల్డ్ యూత్ స్కిల్స్ డే

**హైదరాబాద్ (గచ్చిబౌలి), జూలై 15 ప్రభాతవార్త:** డిగ్రీలు, పీజీలు చేశామా అనేది ముఖ్యం కాదని, నైపుణ్యం ఉంటేనే జీవితంలో రాణిస్తారని తెలంగాణ కార్మిక, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. వరల్డ్ యూత్ స్కిల్స్ డే సందర్భంగా తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమానికి తెలంగాణ ఎక్సైజ్, యువజన సర్వీసుల శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌తో కలిసి మంత్రి మల్లారెడ్డి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి యువత చదువుతోపాటు ఉత్తమ నైపూణ్యాన్ని పెంపొందించుకోవాలని, స్కిల్‌ని అందిపుచ్చుకున్న వారే జీవితంలో ముందడుగు వేస్తారన్నారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న టాప్ ఐటి ఉద్యోగులు, ఐటి సంస్థల అధినేతలు, డాక్టర్లు, ఇంజనీర్లు భారతీయులేనని, అందులోనూ తెలుగువారు అన్ని రంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. హైదరాబాద్‌ను మరో ప్రపంచంగా తీర్చిదిద్దిన ఘనత తెలంగాణ ఐటీశాఖ మంత్రి కెటి.రామారావుకు దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ విజన్,మంత్రి కెటిఆర్ స్కిల్‌తో నేడు హైదరాబాద్ నగరం ప్రపంచ ఐటిరాజధానిగా మారుతుందన్నారు.మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ చదువుతో నిమిత్తం లేకుం డా ప్రతి ఒక్కరిలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి జీవితంలో ఉత్తమ శిఖరాలను చేరుకునే విధంగా చేస్తుంది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. బతకలేక ఇతరరాష్ట్రాలకు వెళ్లే పరిస్థితి నుంచి బతికేందుకు తెలంగాణ రావాలనే స్థితికి నేడు తెలంగాణ రాష్ట్రం చేరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు రంజిత్‌రెడ్డి, ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి రాణి కుమిదిని, ఐటి శాఖ కార్యదర్శి జయేష్ రంజన్‌లతో పాటు పలు సంస్థలు, విద్యా సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఆటంకాలు : ఎమ్మెల్యే రఘునందన్‌రావు


శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, జూలై 15, ప్రభాతవార్త :** దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధిలో కొందరు నాయకులు అడుగడుగునా అటంకాలు కల్పిస్తున్నారని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వాపోయారు. దుబ్బాక పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. 2016లో సిఎందుబ్బాకకు వచ్చినప్పుడు అగ్నిమాపక కేంద్రానికి ఎకరం భూమి రైతు ఇస్తే ఇంత వరకు ఎలాంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. సాక్షాత్తు సిఎం కెసిఆర్ మున్సిపల్ భవనానికి ఇచ్చిన హామీకి అతిగతిలేదన్నారు. గజ్వేల్,సిద్దిపేటలో అఘామేఘాల మీద భవనాలు నిర్మిస్తున్నారు కానీ దుబ్బాకలో మాత్రం నిర్మించడంలేదన్నారు. దుబ్బాకలో అభివృద్ధి పనులకు శిలాఫకా లు వేయకుండా ఎందుకు అడ్డుకుంటున్నారో బిఅర్ఎస్ నాయకులు సమా ధానం చెప్పాలన్నారు. దుబ్బాక నియోజకవర్గానికి రావాల్సి న నిదులు, పెం డింగ్ భవనాలు, అభివృద్ధి కోసం రూ.50 కోట్లు మంజూరు చేయాలని మంత్ర తులు హరీష్‌రావు, కెటిఅర్‌కు లేఖ రాసినట్లు తెలిపారు. దుబ్బాక మీద ప్రేమ ఉంటే ఉప ఎన్నికలో హరీష్‌రావు ఇచ్చిన హామీలను నెరవేర్చాలన్నారు.

# సిద్దిపేట అభివృద్ధికి నాశక్తి ధారపోస్తా: మంత్రి హరీష్‌రావు


2003 డీఎస్సీ ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** మీ ప్రేమ..అదరాభిమానం..ఉన్నంత కాలం సిద్దిపేట అభివృద్ధికి నా శక్తి ధారపోస్తానని రాష్ట్ర ఆర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం లైట్ మోటారు వెహికిల్ అసోసియేషన్, భట్రాజ్ సంఘం, మొండివారు, మొండి సంఘం, మొబైల్ అసోసియేషన్‌లకు స్థల భవనాల మంజూరు చేసిన పత్రాలను అందజేసి మాట్లాడారు.గత పాలకులు కుల సంఘాలను పట్టించుకోలేదన్నారు.కార్యక్రమంలో సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజిత వేణుగోపాల్‌రెడ్డి,వివిధ అసోసియేషన్‌ల నాయకులు వెంకట్, సునీల్,రాజిరెడ్డి, రమేష్, దయానంద్, అశోక్, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**బోనాల పండుగ ఉత్సవాలలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు:** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని క్లాక్ టవర్ సమీపంలోని దీ కొండ మైసమ్మ అలయంలో అషాడ మాసం పురస్కరించుకొని బోనాల పండుగ ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగుతున్నాయి. ఈ మేరకు శనివారం మంత్రి హరీష్‌రావు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలోని 41వ వార్డు శ్రీ సత్యసాయిబాబా తొట్టెల ఊరేగింపు కార్యక్రమాన్ని కొబ్బరికాయ కొట్టి అయన ప్రారంభించారు. అలాగే సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి గ్రామంలో నిర్వహించిన అషాడ మాసం ఉత్సవా లలో మంత్రి పాల్గొని పోచమ్మ, మహంకాలమ్మ అలయంలో అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేయాలి:** పిఅర్‌టియు అధ్వర్యంలో ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి నేతృత్వంలో శనివారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో వెయ్యి మంది ఉపాధ్యా యులు మంత్రి హరీష్‌రావును కలిసి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ సిఎం కెసిఅర్ దృష్టికి తీసుకెళ్లి 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ వర్తింపచేటట్లు చూస్తానని తెలిపారు. కార్యక్రమంలో పిఅర్‌టియు జిల్లా శాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ, ప్రధాన కార్యదర్శి పంతం వెంకటరాజం, గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, కుషాల్,మోహన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

**మంత్రిని కలిసి మీసేవ ఆపరేటర్లు**

తెలంగాణ మీ సేవ సంఘం అసోసియేషన్ అధ్వర్యంలో మీసేవ అపరేటర్లు పడుతున్న సమస్యలపై మంత్రి హరీష్‌రావుకు వినతి పత్రం అందజేశారు. మీసేవ అపరేటర్ల సమస్యలు పరిష్కరించడానికి తన వంతు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మీ సేవ అపరేటర్ల గౌరవ సలహాదారులు పాల సాయిరాం, అధ్యక్షులు గందె నాగరాజు, ఉపాధ్యక్షులు సికిందర్, ప్రధాన కార్యదర్శి అడవు మహేష్, కార్యదర్శులు తోట శ్రీకాంత్, ఫెరోజ్ హుస్సేన్, కోశాధికారి మద్దికుంట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేసి, 'ఉపా' రద్దుకై ప్రజాకలాలు-గళాల గర్జన'

**హైదరాబాద్(చిక్కడపల్లి), జూలై 15 ప్రభాతవార్త:** గాయనీ విమలక్క, మోహన్‌బైరాగి తదితర ప్రజా కళాకారులపై ఉపా' కేసులు ఎలా పెడతారని వక్తలు ప్రశ్నించారు. శనివారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఏసీఎఫ్) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీరెల్లి కుట్ర కేసు ఎత్తివేత,' ఉపా' రద్దుకై పోరాడుదామని' ప్రజా కలాలు-గళాల గర్జన' కార్యక్రమం ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. కార్యక్రమానికి ముందు ప్రజాకళారూపాల నిరసన ప్రదర్శనలను ప్రొఫెసర్ జయధీర్ తిరుమలరావు ప్రారంభించారు. అనంతరం' ఆట-పాట-మాట' కార్యక్రమాన్ని ప్రముఖ పాత్రికేయులు కె.శ్రీనివాస్ ప్రారంభించారు. రచయిత మిత్ర రచించిన, గానం చేసిన విమలక్క, రాకేశ్‌ల వీడియో గీత' పాటల గొంతున ఉపా కత్తి' అంబటి నాగయ్య ఆవిష్కరించగా,' హల్లా బోల్ దీర్ఘ కవితాగానం'ను భూపాల్ ఆవిష్కరించారు.

బైరాగి మోహన్ రచించగా రాచకొండ రమేశ్ గానం చేశారు.' ఏం జరుగుతోంది తెలంగాణ రాష్ట్రంలో' ఆడిటో పాటను సినీ డైరెక్టర్ బాబ్జీ ఆవిష్కరించగా ఆ పాటను సురేశ్ రచించి గానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తెలంగాణ విద్యావంతుల వేదిక ప్రతినిధులు ప్రొఫెసర్ హరగోపాల్, అంబటి నాగన్న, న్యాయవాది ఆచార్య కట్టా భగవం త్‌రెడ్డి, రచయిత ఎనిశెట్టి శంకర్, సనుగుల రంజిత్, రచయిత్రి దాసోజు లలిత, రాచకొండ రమేశ్, రచయిత జయరాజు, రచయిత్రి జ్వలిత, రచయిత జూపాక సుభద్ర తదితరులు మాటలు, పాటలు, కవితా గానం చేశారు.

# 'బేబి'ని సక్సెస్ చేసిన ప్రేక్షకులకు ధన్యవాదాలు

మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కెఎన్ నిర్మించిన చిత్రం బేబి.. ఈచిత్రానికి సాయిరాజేష్ దర్శకత్వం వహించారు. ఈసినిమాలో ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించారు. ఈమూవీ జూలై 14 రిలీజ్ అయ్యింది. ప్రీమియర్ షోల నుంచే పాజిటివ్ టాక్ వచ్చింది.. ఈ సినిమా మొదటి రోజు రికార్డు కలెక్షన్లు రాబట్టింది.. ఈసినిమా గ్రాండ సక్సెస్ అయ్యిం ది. దీంతో సినిమాను ఇంత పెద్ద హిట్‌చేసిన ఆడియెన్స్‌కు థాంక్స్ చెప్పేందుకు యూనిట్ థాంక్యూమీట్ నిర్వహించింది.. సాయి

## -థాంక్స్ మీట్‌లో యూనిట్

రాజేష్ మాట్లాడుతూ, నేను సాధారణంగా చకాచకా పరిగెత్తేలా స్క్రిప్టు రాస్తానని, కానీ ఈ బేబి కథ రాస్తున్నపుడు మాత్రం ఈకథను పాత్రని మెల్లిగానే చూపించాలని అనుకున్నానని అన్నారు. ఇలా స్లో నేరేషన్‌తో సినిమా తీస్తే ఆడుతుందో లేదో అని అనుకు న్నానని, కానీ ప్రేక్షకులు మాత్రం ప్రతి సీన్‌ను ఎంజాయ్ చేస్తున్నా రని అన్నారు. ఇరవై ఏళ్ల క్రితం నేను ప్రేమించాను.. ఓ ఎనిమిది నెలలు నేను నరకం అనుభవించాను.. ఆ బాధను తెలియజేయా లని ఈ కథ రాసుకున్నానని అన్నారు. నేను వైష్ణవి కోణంలో కథ రాయలేదని అన్నారు.. ఆనంద్ కోణంలోంచి కథ రాశానని తెలి



పారు.. నాతొలిప్రేమ సక్సెస్ అయ్యింది. కానీ ఆ బాధ నాకు తెలుసు అన్నారు.. ఆ బాధ ఎలా ఉంటుందో చూపించాలని అను కున్నానని అన్నారు. నిర్మాత ఎస్‌కెఎన్ మాట్లాడుతూ, ఈ సినిమా ను అందరూ అద్భుతంగా ఉందన్నారు. మంచి సినిమా తీశావం టూ అభినందిస్తున్నారని అన్నారు. నేలను మొక్కానని, ఎన్నో కష్టాలుపడి సినిమాను తీశామన్నారు. మంచి సినిమా చేశామనే సంతృప్తి ఉందన్నారు. ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, చిన్న సినిమాల్లో హయ్యస్ట్ ఓపెనింగ్స్ వచ్చిన సినిమాగా బేబి నిలిచిం దన్నారు. ఇంత పెద్ద విజయం అందించిన ప్రేక్షకులకు ధన్యవా దాలు అని అన్నారు. కార్యక్రమంలో వైష్ణవి చైతన్య, కెమెరా మెన్ బాల్‌రెడ్డి, కో ప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.

# తొలి పారితోషికాన్ని ఛారిటీకి అందించిన సితార



తొలిసారిగా వాణిజ్య ప్రకటనలో నటించినందుకు అందిన తొలిపారితోషికాన్ని చారిటీ కోసం వెచ్చించానని సూపర్‌స్టార్ మహేష్ బాబు, నమ్రత కుమార్తె సితార ఘట్టమనేని పేర్కొన్నారు. ఆమె నటించిన పిఎంజె జ్యువెల్స్ షార్ట్ స్వీట్ ఫీచర్‌ఫిల్మ్ 'ప్రిన్సెస్' ప్రివ్యూతోపాటు ఆమె తన తల్లి నమ్రతతో కలిసి బంజారా హిల్స్ లోని పార్క్ హయత్ హోటల్‌లో లుక్ బుక్ సితార కలెక్షన్‌ను ప్రారంభించారు. దేశంలో తన పేరుమీద సిగ్నేచర్ కలక్షన్స్ స్టార్ సితార ఈసం దర్భంగా కాసేసు మీడియాతో ముచ్చటించారు. తనకు సినిమా లంటే ఇష్టమని, సినిమాల్లో నటించటం అంటే ఆసక్తి అని తెలిపార. తన తల్లి నుంచి ఎంతో ఆత్మవిశ్వాసం నేర్చుకున్నట్టు తెలిపారు. న్యూయా ర్క్‌లోని టైమ్స్ స్క్వేర్‌లో పిఎంజె జ్యువెల్స్ ద్వారా సితార సిగ్నేచర్ కలెక్షన్స్ ప్రారంభిం చటం పట్ల తన త ండ్రి సూపర్‌స్టార్ మహేష్‌బాబు చాలా సంతోషంగా ఉన్నారని అన్నారు. యాడ్ చూస్తూ ఆయన చాలా ఎమోషనల్ అయ్యారని తెలిపారు..

# ప్రముఖుల సమక్షంలో 'రజాకర్' పోస్టర్ విడుదల

బాబీ సింహా, వేదిక, అనిష్క త్రిపాఠి,ప్రేమ, ఇంద్రజ, మకరంద్ దేశ్‌పాండే నటీనటులుగా సమర్ వీర్ క్రియేషన్స్ బ్యానర్‌పై యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడూరు నారాయణరెడ్డి నిర్మిస్తున్న చిత్రం రజాకర్.. ఈసినిమా పోస్టర్‌ను తాజాగా యూనిట్ విడుదల చేసింది.. ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర మాజీ గవర ్నర్ విద్యాసాగర్‌రావు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్, జితేందర్‌రెడ్డి, విశ్వేశ్వరరెడ్డి, విఠల్, కెఎల్ నారాయణ, కెఎస్ రామారావు, సుద్దాల అశోక్‌తేజ, బాబీ సింహా, వేదిక హాజరయ్యారు. సిహెచ్ విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, మనదేశానికి స్వాతంత్ర్యం




వచ్చిన 17 నెలల తర్వాత హైదరాబాద్‌కు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.. అపుడు ప్రజలంతా ఏకం కావటంతోనే స్వాతంత్ర్యం వచ్చిందని తెలిపారు. ఇస్లాం వేరు, రజాకర్లు వేరు, రజాకర్లకు వ్యతిరేకం గా పోరాడిన వారిలో ముస్లీం సోదరులు చాలా మందే ఉన్నారని అన్నారు.. మౌలానా, తురేబాజ్ ఖాన్ వంటి ఎందరో హైదరాబాద్ స్వాతంత్ర్యం కోసం పోరాటం చేశారని అన్నారు. ఇలాంటి చరిత్ర భావితరాలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు.. ఇలాంటి చరిత్రతో చేసిన రజాకర్ సినిమాను చూసి ప్రోత్సహించాలన్నారు. కార్యక్రమంలో నిర్మాత గూడూరు నారాయణరెడ్డి, చిత్ర దర్శకుడు యాలా సత్యనారాయణ, హీరోయిన్ వేదిక తదితరులు ప్రసంగించారు. రజాకర్ సినిమాను అందరూ ఆదరించాలని విజ్ఞప్తి చేశారు.

# ఎపి డిప్యూటీ సిఎంచే 'కలియుగ పట్టణంలో' టైటిల్ పోస్టర్ రిలీజ్

నాని మూవీ వర్క్స్ అండ్ రామా క్రియేషన్స్ పతాకంపై విశ్వకార్తికేయ, ఆయుషి పటేల్ హీరో హీరోయిన్లుగా రమాకాంత్‌రెడ్డిని దర్శకుడిగా పరిచయంచేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్‌రెడ్డి, జి. మహేశ్వరరెడ్డి, కాటం రమేష్ కలిసి సంయుక్తంగా ప్రొడక్షన్ నెం1గా కలియుగ పట్టణంలో సినిమాను నిర్మిస్తున్నారు.. శనివారం టైటిల్ లోగో పోస్టర్‌ను లాంచ్ చేశారు.ఎపి డిప్యూటీ సిఎం అంజాద్




బాషా చేతులమీదుగా ఈ మూవీ టైటిల్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ప్రముఖ పొలిటీషియన్ రెడ్డప్పగిరి శ్రీనివాసులరెడ్డి, ఎపి ఇండస్ట్రీస్ అడ్వైజర్ రాజోలి వీరరెడ్డి, ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగారెడ్డి, నాగార్జున స్కూల్ చైర్మన్ శివశంకరరెడ్డి, ఆర్‌ఎల్‌టీ గ్రూప్ చైర్మన్ అమీర్‌బాబు, ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి, ఏకే జెడ్ జువెల్లర్స్ చైర్మన్ అఫ్జల్‌ఖాన్, చిన్నప్పరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈచిత్రానికి అజయ్ అరసాద సంగీతం అందిస్తున్నారు. మరిన్ని వివరాలను త్వరలో ప్రకటిస్తామని మేకర్స్ తెలిపారు.

**యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరోఅశ్విన్‌బాబు హీరోగా అనీల్ కన్నెగంటి దర్శకత్వంలో శ్రీ విఘ్నేష్ కార్తీక్ సినిమాస్ పతాకంపై గంగపట్నం శ్రీధర్ నిర్మిస్తున్న చిత్రం హిడింబ.. నందితా శ్వేత హీరోయిన్‌గా నటిస్తోంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్ అనిల్ సుంకర ఈచిత్రాన్ని సమర్పిస్తున్నారు.. ఈచిత్రం ఈనెల 20న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈ నేపథ్యంలో హీరోయిన్ నందితా శ్వేత మీడియాతో మాట్లాడారు.**

**ఈ ప్రాజెక్టులోకి ఎలా వచ్చారు; ఇందులో ఆకర్షించిన అంశాలేంటి?**
దర్శకుడు అనీల్‌గారు చెప్పిన కథ ఇంట్రెస్టింగ్‌గా అన్పించింది.. ఇదివరకు నేనుకొన్ని థ్రిల్లర్స్ చేశాను. కానీ ఇది చాలా ఢిఫరెంట్.. ఇందులో పోలీసు రోల్‌లోకన్పిస్తా.. ఇది వరకే ఓ తమిళ సినిమాలో పోలీసు రోల్ చేశాను.. పోలీసు రోల్ చేయాలంటే ఫిట్నెస్ కావాలి.. మొదటిసారి యూనిఫామ్ వేసుకున్నపుడు నాకు ఎలా ఉంటుందో అనే సంకోచం, సిగ్గు ఉండేది.. అయితే హిడింబ లుక్ టెస్ట్‌చేసినపుడు ఫుల్ కాన్ఫిడెన్స్ ఉంది. హిడింబ చాలా యూనిక్ డిఫరెట్ థ్రిల్లర్.. ఇందులో నాది హీరోకి ఈక్వల్‌గా ఉండే చాలా బలమైన పాత్ర.. నాచురల్‌గా ఉండే చాలా సీరియస్‌క్యారెక్టర్.ఈచిత్రం సూపర్‌హిట్ అవుతుందనే నమ్మకం ఉంది.



## హిడింబ..కోసం స్పెషల్‌గా వర్కవుట్స్ చేశా

**ఈ పాత్ర కోసం ఎలాంటి కసరత్తులు చేశారు?**
మెంటల్‌గా, ఫిజికల్‌గా ఇది సవాల్‌తో కూడిన పాత్ర.. నిజానికి నాది స్మైలీ ఫేస్.. అందులో ఎక్కడ కూడ ఇలాంటి ఎక్స్‌పెషన్ చూడరు.. ఇందులో హీరోకి నేను సీనియర్ .నా పాత్రలో కమాండింగ్ ఉంటుంది.. ఇంత స్ట్రాంగ్ రోల్ చేసి నపుడు బాడీ లాంగ్వేజ్, డైలాగుల్లో చాలా జాగ్రత్తలు తీసు కోవాలి.. అలాగే దర్శకుడు ఐపిసి సెక్షన్‌స గురించి కొన్ని డైలాగులు రాశారు..వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని ఈ పాత్ర చేయటం ఛాలెంజింగ్‌గా అన్పించింది.. దర్శకుని సూచనలు, సలహాలతో ఈ పాత్రను చేయటం సులువైంది.. ఈ సినిమా కోసం స్పెషల్‌గా వర్కవుట్స్ చేశాను.

**ట్రైలర్‌ను చూస్తుంటే పాత్రలు, నేపథ్యం కొత్తగా ఉంది. దీని ఇంపాక్ట్ ఎలా ఉంటుంది?**
ఫిల్మ్ మేకింగ్ పరంగా చాలా క్వాలిటీగా ఉంటుంది.. చాలా డిఫరెంట్ లొకేషన్స్‌లో షూట్‌చేశాం... నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా నిర్మించారు. ఈచిత్రానికి దర్శకుడు అనిల్‌గారు చేసిన పనితీరు నన్ను ఎంతగానో ఆకట్టుకుంది.. ప్రేక్షకులు కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు.

**అశ్విన్‌తో వర్క్‌చేయటం ఎలా అన్పించింది?**
అశ్విన్ చాలా హార్డ్ వర్క్‌చేస్తారు.. ఆ కష్టం ట్రైలర్‌లోమీకు కన్పిస్తుంది.. ఇందులో మా మధ్య చాలా కాంబినేషన్ సీన్లు ఉంటాయి.. తనతో వర్క్ చేయటం మంచి అనుభవం.

**డ్రీమ్ రోల్స్ ఏమైనా ఉన్నాయా?**
లేదండీ.. అసలుసినిమా పరిశ్రమలోకి వచ్చి ఇన్ని పాత్రలు చేస్తానని అనుకోలేదు.. ఇలాంటి పాత్రలే చేయాలని ప్రత్యేకంగా ఏమీ అనుకోలేదు.. ఆశించలేదు.. ఈ ప్రయాణంలో నాకు వచ్చిన పాత్రకు ఎంత న్యాయంచేయాగలననే దానిపైనే దృష్టిపెట్టాను.. హిడింబతో స్టార్‌డమ్ వస్తుందనే నమ్మకం ఉంది.

**ప్రస్తుతం చేస్తున్న చిత్రాలు గురించి చెప్పండి?**
అజయ్ భూపతిగారి 'మంగళవారం' సినిమా చేస్తున్నా.. అలాగే తమిళ్‌లో మూడు చిత్రాలు, తెలుగు లో మరో రెండు చిత్రాలు చేస్తున్నా.

# 'ఒక్కరోజు...48 గంటలు..'



ఇందిరా ఆర్ట్ క్రియేషన్స్, వంశీ రాజు సమర్ప ణలో ప్రీతి క్రియేషన్స్ నిర్మిస్తున్న చిత్రం 'ఒక్కరోజు..48 గంటలు'.. ఈచిత్రంసెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైందని నిర్మాత కిరణ్ కుమార్‌రెడ్డి తెలిపారు.. ఆదిత్య, రేఖ నిరోషా జంటగా నటిస్తున్నారు. ఈచిత్రానికి నిరంజన్ దర్శకత ్వం వహిస్తున్నారు. ఈచిత్రం ట్రైలర్ లాంచ్ త్వరలో ప్రముఖ నిర్మాత సి.కల్యాణ్‌గారి చేతులమీదుగా జరుగుతుందని తెలిపారు. ఈనెలలోనే ఈచిత్రాన్ని ప్రేక్షకులముందుకు తీసుకురావటానిక సన్నాహాలు చేస్తునట్టు తెలిపారు. డైమండ్‌ను రక్షించటానికి హీరో టైంట్రావెలింగ్‌ను ఎలా వాడుకుని ఎలా విజయం సాధించాడు అనేది సినిమా కథాంశంగా ఉంటుందని నిర్మాత కిరణ్‌రెడ్డి, దర్శకుడు నిరంజన్ తెలిపారు.

# 'బ్రో' నుంచి గుర్తుండిపోయే యుగళగీతం... జాణవులే..

తెలుగు సినీ పరిశ్రమలో అగ్రనిర్మాణ సంస్థల్లో ఒకటైన పీపుల్ మీడియాఫ్యాక్టర్, పవన్‌కల్యాణ్, సాయిధరమ్‌తేజ్ ద్వయం మొదటిసారిగా కలిసి నటిస్తున్న చిత్రం 'బ్రో'. ఈచిత్రంకోసం జీ స్టూడియోస్‌తో చేతులు కలిపింది.. సముద్రఖని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. త్రివిక్రమ్ స్క్రీన్‌ప్లే, డైలాగులు అందిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 28న ప్రేక్షకులముందుకు రాబోతోంది.. ఇప్ప టికే విడుదలైన పోస్టర్లు, ప్రోమోలు, టీజర్, మొదటిపాట మై డియర్ మార్కండేయ..కు మంచి స్పందన వచ్చింది.తాజాగా శనివారం ఈచిత్రం నుంచి రెండో పాట జాణ వులే.. విడులైంది..థమన్ సంగీతం అందించారు.. స్వరకర్త స్వయంగా కె.ప్రణతితో కలిసి ఆలపించారు. కాసర్ల శ్యాం సాహిత్యం అందించారు. ఈ పాట విడుదల కార్యక్రమం తిరుపతిలో అభిమానుల సమ క్షంలో ఘనంగా జరిగింది. సాయిధరమ్‌తేజ్, సముద్రఖని, ప్రముఖ నిర్మాత ఎన్‌వి ప్రసాద్ తదితరులున్నారు. అభిమా నుల కేరింత మధ్య ఎంతో ఆహ్లాదక రంగా ఈవేడుక సాగింది. సాయి ధరమ్ తేజ్ మాట్లాడుతూ, మా గురు వు, మేనమామ పవన్ కల్యాణ్‌గారి ప్రేమ, ఆశీస్సులు మాపై ఎల్లప్పుడూ ఉంటా యన్నారు.. ఆయనతో కలిసి నటించే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. ఈనెల 28న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోందని తెలిపారు. కార్యక్రమంలో సముద్రఖని మాట్లా_డారు.. ఈపాటను సాయిధరమ్‌తేజ్, కేతికశర్మపై చిత్రీకరించారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ, అద్భుతమైన లొకే షన్ల మధ్య చాలా బాగా వచ్చింది.. ప్రస్తుతం నిర్మాణాంతర కార్యక్రమాలను శరవేగంగా జరుపుకుం టోంది.. కేతికశర్మ, ప్రియాప్రకాష్‌వారియర్, సముద్రఖని, రోహిణి, రాజేశ్వరి నాయర్, రాజా,తనికెళ్ల భరణి, వెన్నెల కిశోర్, సుబ్బరాజు, పృధ్వీరాజ్, నర్రా శ్రీను, యువలక్ష్మి, దేవిక, ఆలీ రెజా, సూర్య శ్రీనివాస్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు.



# అమ్మాయిలు ధైర్యంగా వచ్చి ఆడిషన్స్ ఇవ్వండి:

## -డ్యాన్సర్ల అసోసియేషన్ మెంబర్‌షిప్ కార్యక్రమంలో యానీ మాస్టర్

తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యానర్సర్ అసోసియేషన్ మీడియా సమావేశాన్ని తాజాగా నిర్వహిం చారు. డ్యాన్సర్ల కొరత ఉందని, ప్రతిభగల డ్యాన్సర్లంతా కూడ ఆడిషన్స్ ఇవ్వాలని యూనియన్ పేర్కొంది.. ఫిల్మ్‌ఛాంబర్‌లో ఈనెల 20,21,22 తేదీల్లో ఆడిషన్స్ జరుగుతాయని తెఇలపారు. 33 ఏళ్లుగా తెలుగు ఫిల్మ్ అండ్ టివి డ్యానర్సర్ అసోసియేషన్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ అసోసియేషన్ ఇపుడు డ్యాన్సర్లకు కొత్తగా మెంబర్‌షిప్ ఇవ్వాలని నిర్ణయించింది. ఈ క్రమంలో సత్య మాస్టర్ మాట్లాడుతూ, కష్టపడేవారికి ఎప్పటికైనా ఫలితం దక్కుతుందన్నారు. అలాగే నిజాయితీగా పనిచేస్తే డ్యాన్స్ మాస్టర్‌గా అద్భుతాలు సృష్టించవచ్చన్నారు. అలాంటి వాళ్లకోసమే ఈ



ఆడిషన్స్ అన్నారు. ఇంట్రెస్ట్ ఉన్నవారు అందరూ పాల్గొనాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. యానీ మాస్టర్ మాట్లాడుతూ, తాను ఇక్కడునన ఎంతోమంది వద్ద అసిస్టెంట్‌గా పనిచేశానని, ఈనెల 20 నుంచి ఇక్కడ ఆడిషన్స్ చేస్తున్నామని తెలిపారను. ఆసక్తిఉన్నవారు మెంబర్లు జాయిన్ కావాలని కోరారు..ఇపుడు మన మాస్టర్లు జాతీయస్థాయిలో రాణిస్తున్నారని, ఈ ఇండస్ట్రీఅంటే అమ్మాయిలు భయపడతారని, కానీ భయపడాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో డ్యాన్సర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హెచ్.చంద్రశేఖర్ మాట్లాడుతూ టాలెంట్ ఉన్న ప్రతి ఒక్కరూ ఆడిషన్స్ ఇవ్వండని పేర్కొన్నారు. తెలుగు ఫిల్మ్ ఫెడరేషన్ అధ్యక్షుడు వల్లభనేని అనిల్‌కుమార్ మాట్లాడుతూ, మన డ్యాన్సర్లు జాతీయస్థాయిలో రాణిస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఫౌండర్ సోమరాజు, పాల్ మాస్టర్,ప్రకాష్ మాస్టర్, శ్రీధర్‌రెడ్డి, భాను మాస్టర్,యశ్ మాస్టర్ తదితరులు ప్రసంగించారు.

# క్రిస్టోఫర్ నోలన్ దర్శకత్వంలో 'ఓపెన్ హైమర్' రెడీ

ఎపిక్ బయోగ్రాఫికల్ థ్రిల్లర్ ఓపెన్ హైమర్.. ఇది క్రిస్టోఫర్ నోలన్ రచన, నిర్మాణం, దర్శ కత్వంలో రూపొందింది.. యూనివర్సల్ పిక్చర్స్ ద్వారా ఇంగ్లీషులో మాత్రమే ఈనెల 21న విడుదల అవుతుంది.. ఇది 2005లో కైబర్డ్, మార్టిన్‌జె రచించిన అమెరికన్ ప్రోమేథియస్ జీవిత చరిత్ర ఆధారంగా మాన్‌హట్టన్ ప్రాజెక్టులో మొదటి అణ్వాయుధాలను అభివృద్ధి చేయటంలో



సహాయ పడిన సైద్ధాంతిక భౌతిక శాస్త్రవేత్త జె.రాబర్ట్ ఓపెన్‌హైమర్ గురించి ఈచిత్రంలో సిలియన్ మర్ఫ్ టైటిల్ క్యారెక్టర్‌గా నటించారు.. ఎమలీ బ్లంట్, మాట్ డామన్, రాబర్ట్ డౌనీ, జూనియర్, ఫ్లోరెన్స్ ఫగ , జోష్ హార్ట్‌నెట్, కేసీ అప్లెక్, రామి మాలెక్ , కెన్నెత్ బ్రానాగ్ వంటి సహాయక బృందం ఉంది. లుడ్విన్ గోరాన్సన్ సంగీతం అందించారు. 65 ఎంఎం లార్జ్ ఫార్మాట్ ఫిల్మ్ ఫొటోగ్రఫీతో కలిపి ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరించారు. కాలాన్ని బట్టి కొన్ని భాగాలు బ్లాక్‌అండ్ వైట్‌లో కన్పిస్తాయి.. ఫొటోగ్రఫీలో గుగుర్పాటు కల్గించే సన్నివేశాలు, యాక్షన్ సీన్స్ ఎన్నో ఉన్నాయి.

# నగలు ధరించేటప్పుడు..

నగల ఎంపిక విషయంలో జాగ్రత్త తీసుకోవాలంటున్నారు నిపుణులు. సమయం, సందర్భాలకు తగినట్లుగా ధరించాలని సూచిస్తున్నారు. లేదంటే అలర్జీలొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

సాధారణంగా పార్టీలు, శుభకార్యాలు, పర్యటనలకు ఎక్కువగా వెళ్తుంటారు. టూర్స్‌కు వీలైనంత సాధారణంగా అనిపించే మినిమల్ జ్యూవెలరీని ఎంపిక చేసుకోవాలి. పెళ్లిళ్లకు ప్రయాణంలో తేలికైనవి ఎంచుకొని, వివాహ సమయంలో గ్రాండ్‌గా ఉన్నవి కాసేపు ధరించి తీసి భద్రపరచాలి. బంగారం కాకుండా వేరే లోహాలతో చేసినవి కొనాలనుకుంటున్నారా?



అయితే వాటితో అలర్జీలొచ్చే అవకాశం ఉంటుందన్నది గుర్తు పెట్టుకోవాలి.

**అందంతోపాటు..** నగలు అందాన్ని పెంచొచ్చు. అయితే వీటిని ధరించడం ద్వారా చర్మానికి హాని కలగ కూడదు. తక్కువ ధరకు వచ్చే నకిలీ నగలు చూడటానికి ఆకర్షణీయంగా ఉండొచ్చు. అయితే వీటి వల్ల చర్మంపై దురద, మంట, మచ్చలు వంటి ఇంకేవైనా ఎలర్జీలు వచ్చే ప్రమాదం ఉంది. ప్లేటెడ్ బ్రాస్, కాపర్ వంటివి కొందరికి పడకపోవచ్చు. వీటిని ధరించాక చెమ్మలతో తడిసి చర్మంపై ప్రభావం ఊపిస్తాయి. కొన్ని సార్లు వీటి వల్ల వచ్చే మచ్చలు చాలాకాలం బాధిస్తాయి. అలాకాకుండా స్టెర్లింగ్ సిల్వర్ లేదా బంగారం, ముత్యాల నగలు చూడటానికి హుందాగా ఉంటాయి. అలాగే చర్మంపై ఎటువంటి ప్రభావాన్నీ చూపవు.

**జాగ్రత్తలు...** నగలను ధరించిన తర్వాత సరైన రీతిలో భద్ర పరచకపోతే మురికిపట్టడం, నల్లబడటం జరుగుతాయి. కళాహీనంగా కనిపిస్తాయి. బయటికి వెళ్లి వచ్చిన తర్వాత బంగారం, వజ్రాలు, వెండి, ముత్యాల నగలను కాసేపు గాలికి ఆర నివ్వాలి. ఆ తర్వాత మెత్తని వస్త్రంలో విడివిడిగా చుట్టి చెక్క లేదా గాజు బాక్సులో భద్రపరిస్తే సహజ కళను కోల్పోవు. ❑

# బోనాలు మన సంస్కృతి, సంప్రదాయం



బోనం అంటే భోజనమే. గత యేడాది తమ ఊరిని పంటపొలాలను, పిల్లాపాపలను రక్షించుకునేందుకు గ్రామస్తుందరూ సామూహికంగా గ్రామదేవతలకు భోజనాలు సమర్పించడమే బోనాల పండుగ. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో జరిపే బోనాల పండుగకు గ్రామ ప్రాంతాల్లో జరిపే బోనాల పండుగకు కొంత తేడా ఉంటుంది. ప్రాంతాలను బట్టి కూడా బోనాల పండుగ నిర్వహించే పద్ధతుల్లో చిన్న చిన్న తేడాలుంటాయి. గ్రామదేవతల ప్రీతికోసమే బోనాలు నిర్వహిస్తారు. ఈ తంతును ఊరడి అంటారు.

కొన్ని ప్రాంతాల్లో దీన్ని పెద్ద పండుగ అని కూడా అంటారు. ఈ ఊరడే పట్టణాల్లో బోనాలుగా మారింది. సాధారణంగా ఊరి మధ్యలో బొడ్రాయి ఉంటుంది. బొడ్రాయి ఉన్న ప్రాంతం ఊరికి నాభి స్థానంలో ఉంటుంది. ఊరి చివరలో పంటపొలాలకు వెళ్లేదారిలో పోచమ్మ, ఊరి చెరువు గట్టుమీద కట్టమైసమ్మ, పచ్చికబీళ్ల వద్ద ఉప్పలమ్మ ఆలయాలు ఉంటాయి. బోనాల ఊరేగింపు బొడ్రాయి దగ్గర ప్రారంభమై, పోచమ్మ ఆలయానికి చేరుకుని కట్టమైసమ్మ ఆలయం దిశగా సాగిపోతుంది. ఇలా ఆ ఊరేగింపు డప్పుశబ్దాలు, పూనకాలతో గ్రామదేవత దగ్గరికి వెళుతుంది. అక్కడ బలి కార్యక్రమం ఉంటుంది. గ్రామదేవతలు శక్తి ఆరాధనకు ముందరి ఆదిమదేవతారూపాలు. కాలక్రమేణా గ్రామదేవతకో స్పష్టమైన రూపాన్ని, భావాన్ని నిర్మించారు. ఆ భావజాలం బలపడుతూ దాని చుట్టూ అనేక క్రతువులు, నమ్మకాలు వచ్చి చేరాయి. అలా గ్రామదేవతల వ్యవస్థ బలపడింది. సాధారణంగా ప్రతి గ్రామదేవత ఆలయం ప్రాంగణంలో వేపచెట్టు తప్పక ఉంటుంది. హైదరాబాద్‌లో గోల్కొండ మొదలుకుని చాలా చుట్టుపక్కల చాలా ప్రాంతాల్లో ఒక్కో ప్రాంతానికి ఒక్కో చెరువు ఉండేది. గ్రామదేవతలు కూడా ఉండేవారు. ఈ గ్రామదేవతలైన పోచమ్మ, ఎల్లమ్మ, కట్టమైసమ్మలను కలిపి చేసే పండుగే బోనాల పండుగ. ఇప్పుడు చెరువులు లేవు. గ్రామాలు లేవు కానీ బోనాలున్నాయి. మారుతున్న నగర జీవితంతో పాటే బోనాల పండుగ నిర్వహణ రీతులు కూడా కొన్ని మార్పులు చెందాయి. కుమ్మరి ఇంటి నుంచి కొత్త కుండ తెచ్చి కుండకు సున్నం రాసి పసుపు రాసి కుంకుమతో బొట్టు పెడతారు. కొందరు జాజుతో కుండపై జానపద చిత్రాలను డిజైన్లుగా చిత్రీకరిస్తారు. కుండ చుట్టు వేపాకులు కడతారు. తెల్లని వస్త్రంలో నవధాన్యాలు పోసి చిన్న ముల్లెగా కట్టి ఆ గుడ్డ నాలుగు అంచులను పైకి ఒత్తిగా పేనుతారు. మట్టి మూతలో నూనె పోసి ఆ వత్తిని అందులో పెడతారు. బోనం ఎత్తే ముందు వత్తిని వెలిగిస్తారు. కుండలో అమ్మవారి కోసం చేసిన ప్రత్యేక భోజనం పెడతారు. కింది కుండలో నీరు, పై ముంతలో నైవేద్యం ఉంటుంది. ఆ నీటితో అమ్మవారికి అభిషేకం చేసి, నైవేద్యాన్ని అర్పించి కల్లుతో సాకపెడతారు. కొందరు నైవేద్యంగా తీపి వంటకాలనే పెడుతున్నారు. కల్లు, సారా సాకలు కూడా తగ్గాయి. బోనాలకు కూతుర్లను, అల్లుళ్లను ఇంటికి పిలుచుకుంటారు. ప్రతి ఇంటికి వేపాకు, మామిడి తోరణాలు కడతారు. ముంగిట్లో పసుపు నీళ్ల చల్లుతారు. కళ్లాపి చల్లి ముగ్గులు పెడతారు. ఎవరి తాహతును బట్టి వారు అమ్మవారికి కోడినో, పొట్టేలునో హారం ఇస్తారు. హారంగా ఇచ్చిన మాంసంతో కూర, బగారా అన్నం వండి అమ్మవారికి బోనంగా సమర్పిస్తారు. కల్లుతోగాని సారాయితోగాని సాక పెడతారు. కొత్తగా తల్లిదండ్రులైన దంపతులు అమ్మవారికి తొట్టెలను సమర్పిస్తారు. ఘల్లుఘల్లుమనే పెద్ద మువ్వలు, కాళ్లకు చిరుగజ్జెలు, నోటిలోపల, దవడలకు రెండు నిమ్మపండ్లు చేతిలో పెద్ద కొరడా, కంటికింద నల్లటి కాటుక, జులపాల జుట్టు, ఒళ్లంత బండారు



పూసుకుని పోతురాజులు ప్రత్యేకంగా నృత్యాలు చేయడం హైదరాబాద్ బోనాల్లో ప్రత్యేకంగా ఉంటుంది. ఒకప్పటి బైండ్ల పూజారి ప్రతిరూపమే ఈ పోతురాజు. గ్రామదేవతల సోదరుడు పోతురాజు. పోతురాజె నృత్యం దరువు ప్రత్యేకంగా ఆకర్షణీయంగా ఉంటాయి. ఆడపడుచులు, కొత్తకోడళ్ల నూతన వస్త్రాలు ధరించి నగలు అలంకరించుకుని బోనం ఎత్తుకుంటారు. బోనాలతో గుంపులు గుంపులుగా బయలుదేరతారు. బోనాలు ముందు డప్పులు, బ్యాండుమేళం ఉంటుంది. వీరితో పాటే పూనకంతో ఊగిపోతూ పోతురాజులు ఉంటారు. పోతురాజులతోపాటు నెత్తిమీద బోనం పెట్టుకుని రెండు చేతుల్లో వేపమండలు పట్టుకుని కొందరు మహిళలు లయబద్ధంగా పూనకంతో ఊగిపోతూ ఊరేగింపుతో



సాగిపోతుంటారు. పోతురాజులతో పాటు పాదం కలుపుతూ యువకులు తీన్‌మార్ దరువుకు అనువుగా నృత్యం చేస్తారు. మొత్తం మీద బోనాల ఊరేగింపు ఉత్సాహవంతమైన ఉత్సవంగా సాగిపోతుంది. ఏ బస్తీ వరాఉ ఆ బస్తీలో పూర్వం నుంచి ఉన్న ఎల్లమ్మ, పోచమ్మల గుడి దాకా వెళ్లి బోనం సమర్పించి అంతే ఉత్సాహంగా వెనక్కి తిరిగి వస్తారు. బోనాల పండుగకు మాంసాహారంతో పాటు మద్యం కూడా ఉం టుంది. వర్షాకాలం ఆరం భంలో వచ్చే అంటు వ్యాధుల నుండి కాపాడుతూ పాడిపంటలు బాగుండాలని గ్రామదేవతల ప్రీత్యర్థం గ్రామస్తులందరూ కలిసి చేసే పండుగ ఇది. జంటనగరాల్లో మొదటి బోనాల పండుగ ఆషాఢమాస ఆరంభంలో గోల్కొండలో జరుగుతుంది. ఆ తర్వాత ఎవరి వీలుని బట్టి ఆ మాసంలో వారు ఒక్కో వారం ఒక ప్రాంతంలో బోనాల పండుగను జరుపుకుంటారు. సంస్కృతి కరణ ప్రభావం క్రమంలో పోచమ్మ స్థానంలో పార్వతి, మైసమ్మ స్థానంలో మహేశ్వరి ఇతర గ్రామదేవతల స్థానాల్లో కాళిమాత వచ్చి చేరుతున్నాయి. జంటనగరాల్లో జరిపే బోనాల పండుగనే గ్రామాల్లో ఊరపండుగ లేదా పెద్ద పండుగగా నిర్వహిస్తారు. నెత్తిమీద ఫలహారం గంప పెట్టుకుని ఊరంతా ఫలహారం చల్లుతూ తిరుగుతారు. ఊరిలో ఊరి పొలాల్లో ఫలహారం చల్లుతూ తిరుగుతారు. సికింద్రాబాద్ మార్కెట్‌లో ఉన్న మహంకాళి ఆలయంలో పూర్వం అమ్మవారి దారు శిల్పం ఉండేది. సుమారు 1815కి క్రితం ఉజ్జయిని నుంచి ఒక సైనికోద్యోగి తెచ్చిన కాళికా దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి నిర్మించిన గుడి ఇది. నర్సయ్య అనే సైనికుడు 1813లో మధ్యప్రదేశ్ లోని ఉజ్జయినికి బదిలీపై వెళతాడు. అప్పుడు అక్కడ కలరా వ్యాపించి ఉంటుంది. ఆ కలరా బారిన పడకుండా తనను సికింద్రాబాద్‌కు క్షేమంగా చేరిస్తే అక్కడ అమ్మవారి గుడి కడతానని ఉజ్జయినిలోని కాళికాలయంలో మొక్కు కుంటాడు. ఆ మొక్కు ఫలితమే నేటి డి. కాలక్రమంలో బాగా అభివృద్ధి చెందిన మహంకాళి గుడిలో ఇప్పుడు బోనాల ఉత్సవాలు పెద్ద ఎత్తున జరుగుతున్నాయి. మహంకాళి బోనాలకు కనీసం నాలుగైదు రాష్ట్రాల నుంచి భక్తులు వస్తారు. సికింద్రాబాద్ బోనాలను ఇక్కడ స్థిరపడిన అన్ని కులాలవారు, అన్ని ప్రాంతాల వారు జరుపుకుంటారు. ఇప్పుడు జరుగుతున్న ఉత్సవాలు గ్రామదేవతల ఆరాధన పద్ధతులతో పాటు ఉత్తరాది శాక్తేయ ఆచారాలు, శిష్టదేవత ఆరాధన రీతులలో కలగలసి ఉంటుంది.

**- బూర మీనాక్షి**

# కలుపు తొలగింపు ఇలా..

చినుకులు పడుతున్నాయి. గార్డెనింగ్‌ని ఇష్టపడేవారు రకరకాల విత్తనాలు, మొక్కలతో సిద్ధమైపోతారు. సమస్యల్లా కలుపు మొక్కలతోనే ! వీటినీ ఇప్పుడే తీసేస్తే మేలు కదూ! రసాయనాలొద్దంటే సహజంగానూ ప్రయత్నించొచ్చు ఇలా..



◗ చినుకులు పడగానే పాదులు చేసుంటారుగా ! ఆ మట్టితో కలుపు మొక్కలను కప్పేయండి. ఎదగడానికి వాటికి సూర్యరశ్మి కావాలి. అది దొరక్కపోతే చనిపోతాయి. అయితే కాస్త మందంగా మట్టితో కప్పగలగాలి మరి లేదా మందమైన పేపర్లతో కపినా మంచిదే. ◗ జిడ్డు, నూనె మరకలకు వెనిగర్‌పై ఎక్కువగా ఆధారపడుతుంటాం. పిచ్చి మొక్కల విషయంలోనూ దీని సాయం తీసుకోవచ్చని తెలుసా? దీనిలిఓని ఎసిటిక్ యాసిడ్ కలపు మొక్కల్లోని తేమను తీసేసి, చనిపోయేలా చేయగలవు. బాగా ఎండగా ఉన్నప్పుడు ఈ మొక్కలపై వెనిగర్‌తో పిచికారీ చేయండి. కొన్ని రోజుల్లోనే చనిపోతాయి.

◗ సమాన పరిమాణాల్లో లిక్విడ్ డిష్‌వాష్, వెనిగర్, ఉప్పు తీసుకొని బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని కలుపు మొక్కలపై పిచికారీ చేసి కూడా వాటి బాధ వదిలించుకోవచ్చు.

◗ ఉప్పు తీసుకొని కలుపు మొక్కలపై కాస్త మందంగా చల్లి చూడండి. సమస్య దెబ్బకు దూరం. అసలే వర్షాకాలం. కరిగి వేరే మొక్కకీ ఉప్పు నీరు చేరొచ్చు. ఇది వాటిపైనా దుష్ప్రభావం చూపగలదు. కాబట్టి.. నీరు పారినా వేరే మొక్కలపై ప్రభావం పడదన్నప్పుడే దీన్ని పాటించడం మేలు. ❑

# వానల్లో వేడివేడిగా..

కాస్త వర్షం పడితే చాలు.. వేడివేడి పకోడీనో సమోసానో తినాలనిపిస్తుంటుంది ఎవరికైనా. అయితే ఎప్పుడూ ఒకేరకమైన స్నాక్స్ కాకుండా వెరైటీఆ ట్రై చేస్తేనో...

## కార్న్ ఫ్రిట్టర్స్..

**కావలసినవి :** మొక్కజొన్న గింజలు : 2 కప్పులు, ఉల్లిపాయ్ ఒకటి, వెల్లుల్లి రెబ్బలు: రెండు, పచ్చిమిర్చి: రెండు, బేకింగ్ పౌడర్ టీస్పూను, బేకింగ్ సోడా, అరటీస్పూను, సెనగపిండి: టేబుల్‌స్పూను, మైదా, టేబుల్ స్పూను, జీలకర్ర పొడి, అరటీస్పూను, కొత్తిమీర తురువు: టేబుల్‌స్పూను, పాలు: 2 టేబుల్ స్పూన్లు, కారం: టీస్పూను, నూనె వేయించడానికి సరిపడా.



**తయారు చేసే విధానం....** ●. పాన్‌లో ఉల్లిముక్కలు, వెల్లుల్లిరెబ్బలు, మొక్కజొన్న గింజలు, పచ్చిమిర్చి వేసి రెండు నిమిషాలు వేయించాలి.
● చల్లారాక వీటిని మిక్సీలో వేసి రుబ్బాలి. తరవాత అందులో సెనగపిండి, బేకింగ్ పౌడర్, బేకింగ్ సోడా, జీలకర్ర పొడి, కొత్తిమీర తురుము, ఉప్పు, కారం అన్నీ వేసి కలపాలి. ఇప్పుడు మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి కాగిన నూనెలో వేయించి తీయాలి.

## ఆలూ దాల్ టిక్కి

**కావలసినవి :** బంగాళాదుంపలు, అరకిలో, బ్రెడ్ స్లైసెస్ :మూడు, ఉప్పు, తగినంత, కారం:2 టీస్పూన్లు, జీలకర్ర పొడి, టీస్పూను, ధనియాలపొడి అరటీస్పూను, సెనగపప్పు: కప్పు, పచ్చిమిర్చి, నాలుగు, నిమ్మరసం: కొద్దిగా, కొత్తిమీర తురుము:2 టేబుల్‌స్పూన్లు, నూనె: వేయించ డానికి సరిపడా.



**తయారు చేసే విధానం : 1.** బంగాళాదుపంలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. సెనగపప్పుని మెత్తగా కాకుండా కచ్చాపచ్చాగా ఉడికించి ఉంచాలి.
◗ బ్రెడ్ స్లైసెస్‌ని చిదమాలి.
◗ చిదిమిన బంగాళాదుపంలో ఉడికించిన సెనగపప్పు, కొత్తిమీర తురుము, నిమ్మరసం, సన్నగా తరిగిన పచ్చిమిర్చి వేసి కలపాలి. తరవాత జీలకర్ర పొడి, ధనియాల పొడి, కారం, ఉప్పు, రెండు చుక్కల నూనె వేసి కలపాలి.
ఇప్పుడు మిశ్రమాన్ని గుండ్రని బిళ్లల్లా చేసికాగిన నూనెలో బంగారు రంగులోకి మారేవరకూ వేయించి తీయాలి.

## మిక్స్‌డ్ వెజిటబుల్ పకోడా...



**కావలిసినవి :** సెనగపిండి, పావుకిలో, బంగాళాదుంప: ఒకటి, క్యాబేజి తురుము: కప్పు, కొత్తిమీర తురుము:కప్పు, కాలీఫ్లవర్ ముక్కలు: కప్పు, పచ్చిమర్చి:రెండు, అల్లంవెల్లుల్లి ముద్ద: టీస్పూను, ఉప్పు: రుఇకి సరిపడా, కారం: 2 టీస్పూన్లు, బేకింగ్ పౌడర్, టీస్పూను, చాట్‌మసాలా: కొద్దిగా, నూనె: వేయించడానికి సరిపడా.

**తయారు చేసే విధానం : 1.** ఓ గిన్నెలో సన్నగా తరిగిన క్యాబేజీ తురుము: కొత్తిమీర తురుము, కాలీఫ్లవర్ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు అన్నీ వేసికలపాలి. తరవాత అల్లంవెల్లుల్లి, ఉప్పు, కారం, బేకింగ్ పౌడర్, సెనగపిండి వేసి కలపాలి. తరవాత తగినన్ని నీళ్ల పోసి పకోడీల పిండిలా కలిపి కాగిన నూనెలో వేయించి తీశాక చాట్ మసాలా చల్లి వేడివేడిగా అందించాలి.

## బ్రెడ్ కట్‌లెట్స్..

**కావలసినవి :** బ్రెడ్ స్లైసెస్ : రెండు, అల్లం తురుము: టీస్పూను, వెల్లుల్లి తురుము : 2 టీస్పూన్లు, పచ్చిమిర్చి తురుము: ఒకటిన్నర టీ స్పూన్లు, బంగాళా దుంపలు: రెండు, ఉల్లిముక్కలు: 4 టేబుల్‌స్పూన్లు, క్యారెట్ తురుము: పావుకప్పు, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, ఉప్పు: తగినంత, బ్రెడ్ పొడి: అరకప్పు, నూనె: తగినంత



**తయారు చేసే విధానం ...**
◗ బంగాళాదుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి.
◗ బ్రెడ్ స్లైసెస్‌ని నీళ్లలో ముంచి తీయాలి. నీళ్ల పిండేసి అందులో ఉడికించి మెదిపిన బంగాళాదుంపలు, ఉల్లిముక్కలు, క్యారెట్ తురుము, కొత్తిమీర తురుము, ఉప్పు వేసి బాగా కలపాలి. తరవాత మిశ్రమాన్ని చిన్న ఉండల్లా చేసి గుండ్రని పట్టీల్లా చేయాలి. వీటిని బ్రెడ్ పొడిలో దొర్లించి పెనంమీద కొంచెం కొంచెంగా నూనె వేస్తూ రెండువైపులా వేయించి తీయాలి. ❑


**చెలి చిట్కా**

ప్లాస్టిక్ వస్తువులకు అంటిన నూనె మరకలు వదలాటంటే వంటసోడాలో నీళ్ల కలిపి ఆ మిశ్రమంతో రుద్ది కడిగితే సరి. ❑

# వారి క్షేమం కోసం ప్రార్థిద్దాం

**అంతర్వాణి**

'రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య ఏడాదిన్నర నుంచి యుద్ధం జరుగుతూనే ఉంది. ఉక్రెయిన్‌లో డ్యామ్‌లు, ప్రభుత్వ భవనాలు, చర్చిలు, గృహాలు ధ్వంసం అవుతున్నాయి. కోట్లాది రూపాయల ఆస్తులు అగ్నికి ఆహుతి అవుతున్నాయి. అన్నింటికంటే మించి రెండు దేశాలకు చెందిన లక్షలాదిమంది ప్రజలు, సైన్యం మరణిస్తున్నారు. మణిపూర్‌లో గత మూడునెలల నుంచి మైతీస్, కుక్కీలకు మధ్య చిచ్చు రగులు తూనే ఉంది. రెండు జాతుల మధ్య చెలరేగిన విద్వేషాల ఫలితంగా వేలాది ఇళ్ల కాలిపోయాయి, వందలాదిమంది మరణించారు. ప్రజలు తాత్కాలిక పునరావాస కేంద్రాల్లో తల దాచుకుంటున్నారు. సరైన ఆహారం లేక, తాగేందుకు నీరు దొరకక మహిళలు, చంటిబిడ్డల రోదన అరణ్యరోదనగా మారింది. ఉత్తరాఖండ్, ఢిల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లలో తుఫాన్ల బీభత్సం అంతాఇంతా కాదు. ఎక్కడ చూసినా, అతివృష్టి, అనావృష్టి తాండవిస్తోంది. మనచుట్టూ విషాదకరమైన సంఘటనలే జరుగుతున్నాయి. అయినా దేవుడిపై మనకు భయం లేదు. భీతి అంతకన్నా లేదు. దేవుడిని విశ్వసించినవారు సైతం తమ విశ్వాసాన్ని బలపరుచుకునే విషయంలో విఫలమవు తున్నారు. 'మేమందరము అపవిత్రులవంటి వారమైతిమి మా నీతిక్రియలన్నియు మురికిగుడ్డవలెనాయెను. నీ నామమునుబట్టి మొఱ్ఱపెట్టువాడొకడును లేకపోయెను నిన్ను ఆధారము చేసికొనుటకై తన్నుతాను ప్రోత్సాహపరచుకొనువాడొకడును లేదు. నీవు మాకు ముఖము చాటు చేసికొంటివి (యెషయా 64:6,7). మన నీతిక్రియలు అన్నీ మురికిగుడ్డల వంటివే. అతిశయించేగుణం, గర్వం, కోపం, స్వార్థం ఇవన్నీ మనల్ని వెంటాడే దేవుడి వ్యతిరేక క్రియలే. మనల్ని మనం ఎంతగా తగ్గించుకుంటే దేవుడు మనల్ని అంతగా హెచ్చిస్తాడు. ఈ సత్యాన్ని గ్రహించలేకుండా అతిశయించే మనసే మనల్ని సమస్యల వలయంలో చిక్కుకునేలా చేస్తున్నాయి. ప్రభువు నామం బట్టి ప్రార్థించే విషయంలో బలహీనమైపోతున్నాం. మన ఆధ్యాత్మిక జీవితం కూడా తీవ్రమైన వాంఛతో కాకుండా ఏదో సాదాసీదాగా సాగదీస్తున్నాం. అందుకే మనచుట్టూ యుద్ధవాతావరణం, ద్వేషాలతో ఒకరినొకరు హానికలిగించుకుంటున్నాం. ఇప్పటికైనా మించిపోయింది లేదు.




మణిపూర్ గురించి, రష్యా, ఉక్రెయిల గురించి కోట్లాదిమంది ప్రజలు ప్రార్థిస్తూనే ఉన్నారు. ఈరోజు ఉక్రెయిన్, మణిపూర్ ప్రజలు అల్లాడి పోతున్నారు. ఈ పరిస్థితులు మనకూ రావచ్చు. వారి అవిధేయతను బట్టి వారికి ఈ ఉపద్రవం వచ్చిందని నా భావన కాదు. మనమంతా దారితప్పిపోయిన వారమే. మనలో మంచి అనేది ఏదీయు లేదు. ప్రార్థనలో, పరిశుద్ధతలో, విశ్వాసంలో బలహీనమైపోయిన వారమే. కాబట్టి దేవుడి కరుణాసాయం కోసం మరింత కన్నీటితో, భారంతో ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ప్రార్థన ఒక్కటే మన సమస్యలకు పరిష్కారం. ప్రార్థన ఒక్కటే మనల్ని ధైర్యంగా ఉంచుతుంది. ప్రార్థనే మనల్ని బ్రతికిస్తుంది. అదే మన ఊపిరిగా ఉండాలి.

**-పి.వాణిపుష్ప**

# విరామంతో కొత్త శక్తి..

**పరిపూర్ణ ఆరోగ్యం సాధించాలనుకునే వాళ్లకి విరామం ముఖ్యం అంటున్నారు నిపుణులు. దీంతో శారీరకంగానే కాదు మానసికంగా నూతనోత్తేజం వస్తుందంటున్నారు. అందుకేం చేయాలంటే..**

◗ పొద్దున్న లేస్తే.. ఇల్లు, పిల్లలు, ఆఫీసు.. ఇన్ని పనుల మధ్య విరామం దొరకడం కష్టమే. అయితే ఈ పనుల్ని మరింత ప్రభావవం తంగా, సృజనాత్మకంగా, సంతోషంగా చేయాలంటే విరామం అవసరం. విశ్రాంతి అంటే నిద్ర సమయమే అనుకుంటారు చాలామంది. అది మాత్రమే కాదు పని, ఆలోచనలు, వ్యాయామం, భావోద్వేగాలు.. వీటన్నింటినుంచీ విరామం ఉండాలి.



◗ దీని కోసం ప్రకృతిని ఆశ్రయించండి. ఒక పార్కులోనో లేదంటే సరస్సు, సముద్ర తీరాన నడిచి చూడండి.

◗ మీకు సరదానిచ్చే, మీరెంతో ఇష్టపడే హాబీకి కొంత సమయం కేటాయించండి. ఇందులో ఒక రకమైన ఆనందం ఉంటుంది. అది మీ సృజనాత్మకతను పెంచుతుంది. లేదంటే మ్యూజియాలకు వెళ్లి వేరొకరి సృజనాత్మకను పరిశీలించండి. అది స్ఫూర్తినీ కలిగిస్తుంది. ◗ ఏవైనా రెండు పనులు మధ్య ఒద్ది సేపు విరామం ఉండేలా చూసుకోండి. ◗ వీలున్నప్పుడల్లా మీ ఫోన్, దూరంగా ఉండండి. ◗ ఇష్టంలేని పార్టీలకు వెళ్లకండి. ఆ సమయం మీకు ఇష్టమైన పనులకి కేటాయించుకుని రీచార్జ్ అవ్వండి. ◗ ఆర్థిక ప్రయోజనంకంటే మానసికంగా సంతృప్తినిచ్చేలా ఏదైనా సామాజిక కార్యక్రమంలో వాలంటీరుగా పనిచేయండి. ❑

# ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసిన టీమిండియా



## వెస్టిండీస్‌పై 271 పరుగుల ఆధిక్యం

**రోసేరు:** వెస్టిండీస్ వేదికగా జరుగుతున్న తొలతిటెస్టుమ్యాచ్‌లో తటీమిండియా ఆధిపత్యం చూపించింది. వెస్టిండీస్ జట్టును 150 పరుగులకే ఆలౌట్‌చేసిన టీమిండియా జట్టుస్కోరు 421/5 వద్ద డిక్లేర్‌చేసింది. భారత బ్యాటర్లు రాణించడంతో తొలతి ఇన్నింగ్స్‌లో టీమిండియాకు 271 పరుగుల ఆధిక్యం లభించింది. ఓవర్‌నైట్ స్కోరు 312/2తో మూడోరోజు బ్యాటింగ్ మొదలుపెట్టిన భారత్ మరో 109 పరుగులు జోడించి ఇన్నింగ్స్ డిక్లేర్‌చేసింది. రెండోరోజు సెంచరీచేసిన యశస్విజైస్వాల్ 171 పరుగులుచేసాడు. ఈమ్యాచ్‌లో కేవలంమూడంకెల స్కోరు అందుకుని టెస్టుల్లో 29వ సెంచరీ సాధిస్తాడని అభిమానులు పెట్టుకున్న ఆశలు కోహ్లీ వమ్ముచేసాడు. 76 పరుగులుచేసి వెనుదిరిగాడు.

జట్టుస్కోరు 350వద్ద సెంచరీ హీరో యశస్విజైస్వాల్‌మూడో వికెట్‌గా క్రీజును వీడాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన రహానె సైతం అలా వచ్చి ఇలా వెళ్లిపోయాడు. ఈ దశలో అర్ధసెంచరీచేసి జోరుమీదున్న కోహ్లీకి జతకలిసి రవీంద్రజడేజా స్కోరుబోర్డు ముందుకు నడిపాడు. అయితే లంచ్ విరామం పూర్తయిన వెంటనే విరాట్ ఔట్ అయ్యాడు. జట్టుస్కోరు 405 వద్ద విరాట్ 76 పరుగులకు వెనుదిరిగాడు. విరాట్‌కోహ్లీ ఔట్ అయిన కాసేపటికే కెప్టెన్ రోహిత్‌శర్మ ఇన్నింగ్స్‌ను డిక్లేర్‌చేస్తున్నట్లుప్రకటించాడు. ఫలితంగా టీమిండియాకు తొలి ఇన్నింగ్స్‌లో 271 పరుగుల ఆధిక్యం లభించింది. వెస్టిండీస్ బైలర్లలో కీమర్‌రోచ్, అల్జారీ జోసెఫ్, కార్న్‌వాల్, ఆలిక్ అతనాజె తలో వికెట్ తీసారు.




## వింబుల్డన్ సింగిల్స్ విజేతగా వొండ్రుసోవా

**వింబుల్డన్:** మహిళల వింబుల్డన్ సింగిల్స్ విజేతగా చెక్‌రిపబ్లిక్‌క్రీడాకారిణి వొండ్రుసోవా విజయం సాధించింది. ప్రత్యర్థి టునీషియాకు చెందిన జాబెర్‌పై తొలిరెండు సెట్స్‌లోనే 6-4, 6-4 పాయింట్ల తేడాతో గెలిచి గ్రాండ్‌స్లామ్‌లో ఖాతా తెరిచింది. ఇప్పటికే రెండుసార్లు ఫైనల్‌పోరులో ఓటమి చవిచూసిన జాబెర్ తాజా మ్యాచ్‌లోకూడా విఫలం అయింది. రెండుసార్లు ఫైనల్‌కువెళ్లిన జాబెర్ భారీ అంచనాలతో రంగంలోకి దిగింద.ఇ కానీ సెంటర్ కోర్టులో జరిగినీ ఫైనల్ పోరులో తొలిసారి అడుగుపెట్టిన వొద్రుసోవాకు ఏమాత్రంపోటీ ఇవ్వలేకపోయింది. తొలిసెట్‌లో ఆరుపాయింట్లను అవలీలగా కొట్టేసిన వొండ్రుసోవా, రెండో సెట్‌లోమాత్రం కొద్దిపాటిపోటీని ఎదుర్కొన్నది. అయితే పాయింట్లు రాబట్టడంలో ఏమాత్రం వెనకంజవేయలేదురెండుసెట్లలోనూ జాబెర్ నాలుగు పాయింట్లకే పరిమితం అయింది.

## ఆసియా క్రీడలకు రెండుజట్ల ఎంపిక

### మహిళా జట్టుకు హర్మన్‌ప్రీత్‌కౌర్

### పురుషుల జట్టుకు రుతురాజ్ గైక్వాడ్

**న్యూఢిల్లీ:** చైనాలోని హాంగ్‌జౌలో జరిగే ఆసియా క్రీడల్లో భారత పురుషుల క్రికెట్‌జట్టుకుయువ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. రుతరాజ్ గైక్వాడ్ సారథ్యంలోని 15 మందితో ఉన్న జట్టును బిసిసిఐ వెల్లడించింది. గత ఐపిఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ స్టార్ ఓపెనర్ రుతురాజ్ గైక్వాడ్ ఆసియాగేమ్స్ టీమ్‌కు కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. అలాగే కెకెఆర్ ప్లేయర్ రింకూసింగ్, పంజాబ్‌కింగ్స్ సభ్యులు జితేశ్‌శర్మ, ప్రభ్‌సిమ్రాన్‌సింగ్‌లు కూడా ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా యశ్‌ఠాకూర్, సాయికిశోర్, వెంకటేశ్





అయ్యర్, దీపక్ హుడా, సాయిసుదర్శన్‌లు ఉంటారని బిసిసిఐప్రకటించింది. సెప్టెంబరు 28నుంచి టి20 ఫార్మాట్‌లో ఆసియాక్రీడల్లో ఈ క్రికెట్‌పోటీలుంటాయి. ఇక మహిళలజట్టులో కెప్టెన్‌గా హర్మన్‌ప్రీత్‌కౌర్; స్మృతి మంధాన, షెఫాలీవర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తిశర్మ, రిచా ఘోష్, అమన్‌జోత్‌కౌర్, దేవికా వైద్య, అంజలి శ్రావణి, టిటాస్ సంధు, రాజేశ్వరి గైక్వాడ్, మిన్ను మణి, కనిక అహూజా ఉమాఛెత్రీ అనూష బారెడ్డిలు ఎంపికయ్యారు. ఇక స్టాండ్‌బై ప్లేయర్లుగా హార్లీన్ డియోల్, కశ్వీగైతమ్, స్నేహ్‌రాణా, సైకా ఇషాక్, పూజావస్త్రాకర్‌లు ఎంపకియ్యారు. ఆసియా క్రీడల్లో మహిళల క్రికెట్‌పోటీలు సెప్టెంబరు 19నుంచి ప్రారంభం అవుతాయి.



## ఆసియా క్రీడల జట్టులోకి రింకూసింగ్


**హ్యాంగ్జౌ:** చైనాలోని హాంగ్జౌవేదికగా జరిగే ఏసియన్‌గేమ్స్‌కోసం భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. టీమిండియా కెప్టెన్‌గా రుతురాజ్ గైక్వాడ్ ఎంపికకాగా ఐపిఎల్‌లో చెలరేగిన రింకూసింగ్‌కు జట్టులో చోటు దక్కింది. వెస్టిండీస్‌తో టి20 సిరీస్‌కు రింకూను ఎంపికచేస్తారని భావించగా ఆతడికి నిరాశే ఎదురయింది. కాగా సెప్టెంబరు 23నుంచి అక్టోబరు 8వరకూ జరిగే ఏసియన్‌గ ఏమ్స్‌లో రింకూకు చోటు లభించింది. ఏసియన్‌గేమ్స్ ముగియకముందే వన్డే వరల్డ్ కప్ ప్రారంభం అవుతోంది. దీనితో బీటీమ్‌ను ఆసియా క్రీడలకోసం ఎంపికచేసారు. ఐపిఎల్‌లో సత్తాచూపించిన శివమ్‌దూబే, యశస్విజైస్వాల్, తిలక్‌వర్మ, ప్రభుసిమ్రాన్‌సింగ్, జితేశ్‌శర్మలకు ఏసియన్‌గేమ్స్‌లో చోటు లభించింది. ఐపిఎల్ విజేతగా సిఎస్కె నిలిచింది. ఆ జట్టు విజయంలో దూబే కీలకంగా నిలిచాడు. టి20 సిరీస్‌కు ఎంపికయైన హైదరాబాదీ క్రికెటర్ తిలక్‌వర్మ ఏసియన్ గేమ్స్‌కు కూడా ఎంపికయ్యాడు. చైనాలోజరిగే ఏసియన్‌గేమ్స్‌లో భారత జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించనున్న రుతురాజ్‌ప్రస్తుతం భారతటెస్టుజట్టులో సభ్యుడిగా వెస్టిండీస్‌పర్యటనలో ఉన్నాడు. అర్షదీప్‌సింగ్, వికెట్‌కీపర్ బ్యాటర్ జితేశ్‌శర్మను ఏసియన్‌గేమ్స్‌కు ఎంపికచేసారు. వీరితోపాటే వాషింగ్టన్‌సుందర్, షహబాజ్ అహ్మద్, రవిబిష్ణోయ్, ఆవేశ్‌ఖాన్, ముకేష్‌కుమార్, శివమ్‌మావి తదితరులు ఆసియా టీమ్‌కు ఎంపికయ్యారు.

## లక్నో జట్టు కోచ్‌గా జస్టిన్ లాంగర్



**లక్నో:** ఇండియన్‌ప్రీమియర్‌లీగ్‌లోఫ్రాంచైజీ లక్నో సూపర్‌జెయింట్స్ కొత్త హెడ్‌కోచ్‌ను నియమించు కుంది. ఈమ ఏరకు ఆస్ట్రేలియా మాజీ ప్లేయర్ మాజీ కోచ్ జస్టిన్ లాంగర్ తమ జట్టుకు కోచ్‌గా వ్యవహరిస్తారని జట్టు మేనేజ్‌మెంట్‌ప్రకటించింది. మాజీ హెడ్‌కోచ్ ఆండీ ఫ్లవర్ రెండేళ్లకాంట్రాక్టు 2023సీజన్‌తోముగిసింద.ఇ ఆతడిని కొనసాగిం చేందుకు ఇష్టపడని లక్నో సూపర్‌జెయింట్స్ టీమ్ కొత్తకోచ్‌గా జస్టిన్ లాంగర్‌ను నియమించుకుంది. ఆండీఫ్లవర్ అందించిన సేవలకు ధన్యవాదాలు తెలిపింది. ఆసీస్ హెడ్‌కోచ్‌గా లాంగర్ అద్భుత ఫలితాలు రాబట్టాడని గుర్తుచేసింది. యాషెస్ సిరీస్‌లో విజయం సాధించడంతోపాటు ఆతని హయాంలోనే ఆసీస్ టి20 ప్రపంచకప్ 2021 టైటిల్ గెలిచింది. ఆసీస్‌లోజరిగే బిగ్‌బాష్ లీగ్‌లో జస్టిన్ లాంగర్ గైడెన్స్‌లోనే పెర్త్ స్కార్చర్స్ టీమ్ మూడుసార్లు విజేతగా నిలిచింది. ఎల్ఎస్జీ కోచ్‌గా బాధ్యతలుచేపట్టడంపై సంతోషం వ్యక్తంచేసాడు. ఐపిఎల్‌లో లక్నో జట్టుకు ప్రత్యేక గుర్తింపు ఉందని,దాన్ని మరింతమెరుగుపరిచేందుకు తనవంతు కృషిచేస్తానని వెల్లడించాడు.

## ప్లేయర్ ఆఫ్‌దిమ్యాచ్ రివార్డుపై సెటైర్లు




**రోసేరు:** ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ తర్వాత నెలరోజు విశ్రాంతి అనంతరం ఆడినమ్యాచ్‌లో టీమిండియా అదరగొట్టింది. తొలి టెస్టులో గెలిచి వెస్టిండీస్‌పర్యటనను విజయంతో బోణీచేసింది. భారత స్పిన్నర్లు చెలరేగ డంతో మూడురోజుల్లోనేమ్యాచ్‌ముగించింది. అరంగేట్ర మ్యాచ్‌లోనే భారీ శత కంతో మెరిసిన యశస్విజైస్వాల్ 387 బంతుల్లో 171 పరుగులుచేసి ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా నిలిచాడు. అయితేఈ అవార్డుపై ఎప్పుడూ లేనివిధంగా సోషల్‌మీడియాలో చర్చమొదలయింది యశస్విజైస్వాల్‌కు కేవలం 500 అమెరికా డాలర్ల రివార్డుఇచ్చారు. అంటేభారతకరెన్సీలో సుమారు 41వేలుమాత్రమే. బిసిసిఐ చరిత్రలో ఇంత తక్కువమొత్తం ప్లేయర్ ఆఫ్‌ది అవార్డుప్రైజ్ మనీగా లేదు. దీనికంటే దేశవాళీ క్రికెట్‌లో మెరుగ్గా ఉందని సెటైర్లు పెరిగాయి. సాధారణంగా అంతర్జాతీయ మ్యాచ్‌ల్లో ఈ రివార్డు లక్షకుపైగానే ఉంటుంది కానీ ఆర్థిక సమస్యలతో సతమతం అవుతున్న విండీస్ బోర్డు 500 అమెరికా డాలర్లకే పరిమితంచేసింది. వెస్టిండీస్‌కు ఆర్థికంగా లబ్ధిచేకూర్చేందుకే భారత్ అక్కడమ్యాచ్‌లు ఆడేందుకు అంగీకరించింది.

## వాణిజ్యం

## 10% పెరిగిన పప్పుదినుసుల ధరలు

**న్యూఢిల్లీ, జులై 15:** దేశంలో కూరగాయల ధరలు ఇప్పటికే మండిపోతుంటే, పప్పు ధాన్యాల ధరలు కూడా అమాంతం ఆకాశాన్ని తాకేపనిలో కొనసాగుతున్నాయి. ఈ యేడాది పప్పుల ధరలు దాదాపు 10 శాతానికిపైగా పెరిగాయి. వీటి ధరలు రానున్న కాలంలో మరింతగా పెరుగుతాయని వ్యాపారులు చెబుతున్నారు. అయితే వీటి ధరలను అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా స్వల్పకాలంలో పెంపుదల ఆగడం ఆందోళన కలిగిస్తోంది. రాయితీలను కొనసాగించాలని నిపుణులు అంటున్నారు. ప్రస్తుతం ఇతర దినుసుల ధరలు కూడా పరుగు పందెంలోకి వస్తున్నాయి. వర్షాకాలంలో కూరగాయల ధరలు పెరగడం ఆనవాయితీగా మారిపోయింది. కానీ ఈ యేడాది వాటితో పాటు అనేక ఇతర ఆహారాల ధరలు పెరగడం విశేషం. గడచిన ఐదు నెలల్లో పప్పు ధాన్యాల ద్రవ్యోల్బణం రెండింతలు పెరిగిందని రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ వెల్లడించింది. మే నెలలో టోకు ధరల సూచి పప్పుల ద్రవ్యోల్బణం 5.8శాతం, సిపిఐ 6.6శాతంగా నమోదైంది. అయితే జూన్‌లో సిపిఐ పప్పుల ద్రవ్యోల్బణం 10.58 శాతానికి చేరుకుంది. ఇదే సమయంలో బియ్యం ధరలు 10 శాతం, గోధుమల ధరలు 12శాతం



పెరగడంతో సగటు భారతీయుడు మూడుపూటలా తినలేని పరిస్థితి నెలకొంది. ఆహార ద్రవ్యోల్బణం బుట్టలో పప్పుధాన్యాలకు ఆరు శాతం వెయిటేజీ ఉంటుంది. ఇక్కడ ఏవైనా ధరలు పెరిగితే అది గృహబడ్జెట్‌లను ప్రభావితం చేస్తుంది. అయితే ప్రస్తుతం పప్పుల ధరలను నియంత్రించడంలో చురుకుగా ఉన్నట్లు క్రిసిల్ చీఫ్ ఎకనామిస్ట్ అభిప్రాయపడ్డారు. పప్పు ధాన్యాల కొనుగోలు, దిగుమతులపై కేంద్రం దృష్టిసారించింది. దేశంలోని పప్పుల విషయానికి వస్తే, పంజాబ్, హర్యానా, పశ్చిమ యూపి, కోస్టల్ అండ్ తూర్పు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో పప్పు ధాన్యాలను పండిస్తారు. ఇదే సమయంలో మయ న్మార్, కెనడా వంటి దేశాల నుంచి ఇండియా భారీ మొత్తంలో దిగుమతులను కూడా చేసుకుంటుంది. ఇలాంటి తరుణంలో జాతీయఆహారభద్రతా మిషన్ పప్పు ధాన్యాల ఉత్పత్తిపై అధికంగా దృష్టి సారించింది.

## మెటాపై అమెరికాలో దావా!

**వాషింగ్టన్, జులై 15:** యుఎస్ టెక్ దిగ్గజం మెటా జాతి వివక్షకు పాల్పడుతోందని, ఆసియన్లను చిన్న చూపు చూస్తోందని ఆరోపిస్తూ వైష్ణవి జయకుమార్ అనే సింగపూర్‌కు చెందిన భారతీయ సంతతి ఉద్యోగిని కాలిఫోర్నియా పౌర హక్కుల విభాగంలో దావా వేశారు. 2020 జనవరిలో మెటా కంపెనీలో చేరిన ఆమె అంతకుముందు డిస్నీ, గూగుల్, ట్విట్టర్ సంస్థల్లో పనిచేశారు. ప్రమోషన్లలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు తనను తక్కువ అనుభవం ఉన్న ఉద్యోగుల కింద చేర్చి అవకాశాలు లేకుండా చేశారని వైష్ణవి వాపోయారు. ఆసియన్ మహిళ అయిన తనపై ఎలా జాతి వివక్ష చూపాలో వైష్ణవీ జయకుమార్ ఇటీవలి లింక్డ్ఇన్ పోస్ట్‌లో రాశారు. గత నెలలో మాస్ లేఆఫ్‌ల రూపంలో తనను ఉద్యోగం నుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. మెటా కంపెనీలో యూత్ పాలసీ హెడ్‌గా ఉన్న వైష్ణవీ జయకుమార్ మెటా యాప్‌లన్నింటిలో వయసు ఆధారిత పాలసీలు, ఉత్పత్తి లక్షణాలపై పనిచేసే బృందానికి నాయకత్వం వహించేవారు. మొదటి రెండేళ్లు అంతా డబాగానే జరిగిందని, ఆ తర్వాత ప్రమోషన్ గురించి అడిగినప్పుడు జాతి వివక్షను ఎదుర్కొన్నట్లు వైష్ణవి పేర్కొన్నారు. తన




మేనేజర్ ఉన్నట్టుండి జాతి వివక్ష చూపడం ప్రారంభించారని చెప్పుకొచ్చారు. తనకు ఇతర అభ్యర్థుల కంటే ఎక్కువ అనుభవం ఉన్నప్పటికీ, నాయకత్వ బాధ్యతలకు తాను సీనియర్‌ని కానంటూ యాజమాన్యానికి తప్పుడు నివేదిక ఇచ్చారని వాపోయారు. ఈ యేడాది మార్చిలో మరో రౌండ్ మాస్ లేఆఫ్‌లలో మరో 10 మందికి ఉద్వాసన పలికింది. సిలికాన్ వ్యాలీలో దీర్ఘకాలంగా ఉన్న జాతి వివక్షకు వ్యతిరేకంగా చర్య తీసుకోవాలని కోరుతూ టెక్ పరిశ్రమలో ఆసియా అమెరికన్లుదాఖలు చేసినఅనేక వ్యాజ్యాలలో వైష్ణవీ జయకుమార్ వేసిన దావా కూడా ఒకటి. అయితే ఈ ఆరోపణలపై మెటా కంపెనీ వర్గాల నుంచి ఇంతవరకు ఎటువంటి వివరణ రాలేదు.

## ఫండ్స్‌లోకి పెట్టుబడుల వెల్లువ..

**న్యూఢిల్లీ, జులై 15:** ఓపెన్-ఎండ్ ఈక్విటీ మ్యూచువల్ ఫండ్స్‌లోకి వచ్చే ఇన్‌ఫ్లోలు జూన్‌లో 167శాతం పెరిగి రూ.,637 కోట్లకు చేరాయని అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా (ఎఎంఎఫ్ఐ) డేటా వెల్లడించింది. స్మాల్‌క్యాప్




ఫండ్స్‌లో రికార్డుస్థాయిలో నికర పెట్టుబడులు నమోదయ్యాయని పేర్కొంది. సెన్సెక్స్ దాదాపు 7శాతం లాభపడడంతో, మార్చి నుంచి భారతీయ మార్కెట్ మంచి రికవరీని సాధించిన నేపథ్యంలో ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు వచ్చాయి. జూన్‌లో ఇండెక్స్ 0.7శాతం పెరిగింది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల (సిప్) ద్వారా పెట్టుబడులు జూన్‌లో రూ.14,734 కోట్లకు తగ్గాయి. మే నెల్లో సిప్‌ల ద్వారా ఇన్‌ఫ్లోలు సరికొత్త రికార్డు గరిష్టస్థాయి రూ.14,749 కోట్లకు చేరాయి. వార్షిక ప్రాతిపదికన రిటైల్ ఎయుఎంలో 29శాతం, నిర్వహణలో ఉన్న సగటు ఆస్తులలో (ఎఎయుఎం) 25శాతం ఆకట్టుకునే పెరుగుదల నికర రిటైల్ ఇన్‌ఫ్లోల సానుకూలధోరణిని సూచిస్తుంది. ఇది ప్రత్యేకంగా ప్రోత్సాహకరంగా ఉంది. స్మాల్-క్యాప్ ఇన్‌ఫ్లోలు ఆల్ టైమ్ గరిష్టం వద్ద ఈక్విటీ స్కీమ్‌లలోకి డబ్బు ప్రవహించడాన్ని చూడండి అని ఎఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అన్నారు. జూన్‌లో ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ రూ.1,295.83 కోట్ల నికర ఇన్‌ఫ్లోలను చూసింది.

అదనంగా జూన్ ఓపెన్-ఎండ్ మ్యూచువల్ ఫండ్స్ నిర్వహణలో ఉన్న మొత్తం ఆస్తులు మేలో రూ.42.90 లక్షల కోట్ల నుంచి రూ.44.13 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఈక్విటీ విభాగంలో, జూన్‌లో నికర ఇన్‌ఫ్లోలు నెలవారీగా 66శాతం పెరిగి రూ.5,471.75 కోట్లకు చేరుకోవడంతో స్మాల్‌క్యాప్ ఫండ్‌లకు డిమాండ్ కొనసాగింది.

## పేమెంట్ వ్యవస్థల్లో కొత్త టెక్నాలజీ

**న్యూఢిల్లీ, జులై 15:** ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ చెల్లింపుల్లో భారత్ తెచ్చిన యుపిఐ వ్యవస్థ అత్యంత ప్రభావవంతమైనది, సులభమైనదిగా గుర్తింపు పొందింది. ప్రజలు కూడా వేగంగా డిజిటల్ చెల్లింపెల వైపు మళ్లేందుకు ఇది దోహదపడింది. ప్రస్తుతం డిజిటల్ చెల్లింపులను అనేక సంస్థలు అందిస్తున్నాయి. అయితే రద్దీ వల్ల కొన్నిసార్లు ట్రాన్సాక్షన్స్ నెమ్మదిగా ప్రాసెస్ అవుతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించేందుకు గూగుల్ పే మరో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. దీనికి యుపిఐ లైట్ అని పేరు పెట్టారు. ఇది గూగుల్ పే వంటి అన్ని లక్షణాలను కలిగి ఉంది. అయితే కొన్ని పరిమితులను కలిగి ఉంది. కానీ చాలా అధునాతన సాంకేతికతలు ఉన్న దీని ద్వారా కేవలం ఒక క్లిక్‌లో చెల్లింపు చేయవచ్చు. యుపిఐ పిన్ లేకుండానే లావాదేవీలను పూర్తి చేయవచ్చని కంపెనీ తెలిపింది. ఈ యుపిఐ లైట్ వినియోగదారు బ్యాంకు ఖాతాకు లింక్ అవుతుంది. కానీ కోర్ బ్యాంకింగ్ సిస్టమ్‌కు లింక్ చేయబడదు. ఈ సాంకేతికత వల్ల సైబర్ మోసాలకు దూరంగా ఉండవచ్చని కంపెనీ వెల్లడించింది. సురక్షితమైన చెల్లింపులవ్యవస్థను సిద్ధం చేయడంలోభాగంగా గూగుల్ కొత్త సాంకేతికతను డిజిటల్ చెల్లింపుల్లోకి తీసుకొచ్చిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇతర చెల్లింపు సంస్థలు కూడా ఇదే తరహా చెల్లింపు వ్యవస్థలను అభివృద్ధిచేసే పనిలో ఉన్నాయని తెలుస్తోంది. వినియోగదారులు యుపిఐలైట్ ఖాతాలో రోజుకు రెండుసార్లు రూ.2 వేల వరకులోడ్ చేసుకోవడానికి వెసులుబాటు ఉంటుంది. మీరు ఒకే సారి రూ.2వేలవరకు చెల్లించవచ్చు. తద్వారా మీబ్యాంకుఖాతా నుంచి పొరపాటున ఎక్కువడబ్బు తగ్గే ప్రమాదంనుంచి రక్షించబడతారు.





## భారత్‌లో చైనా కంపెనీ 'బైడ్' భారీ పెట్టుబడి!

**చైనా, జులై 15:** చైనాకు చెందిన కార్ల తయారీ సంస్థ బైడ్ భారత్‌లో భారీ పెట్టుబడికి సిద్ధమవుతోంది. అమెరికా కార్ల తయారీ కంపెనీ టెస్లాకు పోటీగా ఇప్పటికే వివిధ దేశాల్లో విస్తరిస్తున్న ఆ సంస్థ, భారత్‌లో ఈవీ, బ్యాటరీల తయారీ కోసం ఏకంగా ఒక బిలియన్‌డాలర్లు పెట్టుబడి పెట్టేందుకు సన్నద్ధమవుతోంది. ఇందు కోసం హైదరాబాద్‌కు చెందిన మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాతో కలిసి భారత ప్రభుత్వానికి దరఖాస్తు చేసినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. బివైడి మేఘాసంస్థలు ఈవీ జాయింట్‌వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు భారత ప్రభుత్వం నియంత్రణ సంస్థల అనుమతి కోరినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు పేర్కొన్నట్లు ఆయా కథనాలు తెలిపాయి. దేశీయంగా హ్యాచ్ బ్యాక్‌ల మొదలు లగ్జరీ కార్ల వరకు వివిధ సెగ్మెంట్లలో విద్యుత్తు కార్లను తీసుకురావాలన్నది కంపెనీ వ్యూహమని సంబం ధిత వ్యక్తులు పేర్కొన్నారు. ఈ ప్రతిపాదనపై అటు బివైడి గానీ, ఇటు వాణిజ్య మంత్రిత్వ శాఖ గానీ స్పందించలేదు. బివైడి ప్రస్తుతం అతిపెద్ద ఈవీ. హైబ్రిడ్ వాహన ఉత్పత్తిదారుగా ఉంది. ఒకవేళ భారత ప్రభుత్వంనుంచి పెట్టుబడికి ఆమోదంలభిస్తే, అమెరికా మినహా మిగిలిన అన్ని ప్రధాన మార్కెట్లలో బివైడి అడుగు పెట్టినట్లు అవుతుంది.

## పసిడి ఉత్పత్తుల దిగుమతులపై యుఎఇ ఆంక్షలు తొలగింపు

**న్యూఢిల్లీ, జులై 15:** అత్యవసరం కాని వస్తువులదిగుమతిని కట్టడి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నూతన విధానం తీసుకువచ్చింది. ఇందులో భాగంగా కొన్ని రకాల బంగారం ఆభరణాలు, వస్తువుల దిగుమతిపై ఆంక్షలు విధించింది. ఇకపై బంగారు ఆభరణాలు, అత్యవసర వస్తువులు విదేశాల నుంచి దిగుమతి చేసుకోవాలంటే కేంద్రం అనుమతి తప్పనిసరి. అందుకోసం కేంద్రం జారీచేసే దిగుమతి లైసెన్స్‌కు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అయితే యుఎఇ నుంచి దిగుమతులపై ఈ ఆంక్షలు వర్తించవని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ (డిజిఎఫ్‌టి) వెల్లడించింది. భారత్, యుఎఇ మధ్య వాణిజ్య ఒప్పందం ఉన్నందున ఇరు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులపై ఎలాంటి ఆంక్షలు ఉండవని పేర్కొంది. తాజా దిగుమతుల విధానం తక్షణమే అమల్లోకి వస్తుందని డిజిఎఫ్‌టి స్పష్టం చేసింది. ఇటీవల కాలంలో ఇండోనేషియా నుంచి భారత్‌కు భారీగా బంగారం దిగుమతులు పెరిగినట్లు కేంద్రం గుర్తించింది. వాస్తవానికి భారత్‌కు బంగారం ఎగుమతి చేసే దేశాల్లో ఇండోనేషియా లేదు. అయితే గత కొన్ని నెలల వ్యవధిలోనే నగల వ్యాపారులు ఇండోనేషియా నుంచి ఎలాంటి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకున్నారు. విధానపరమైన ఓ లొసుగు వల్ల ఈ దిగుమతులపై పన్నులేవీ వసూలు చేయలేని పరిస్థితి నెలకొంది. సవరించిన దిగుమ



తుల విధానంలో ఇకపై పన్నుల రూపేణా కేంద్రానికి భారీ ఆదాయం లభించే అవకాశాలున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.